




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:85:- ఆదివారం 9 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు21- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్

## శీతాకాల సమావేశాలు




2

ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం

ఫలప్రదమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్టు కిరణ్ రిజిజు ట్వీట్

వారణాసిలో వందేభారత్

## రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం

ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పచ్చజెండా

బెంగళూరు, ఖజురహో, సహరాన్‌పూర్, ఢిల్లీకి కొత్త సర్వీసులు

ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం, కనెక్టివిటీయే లక్ష్యం

కీలక మార్గాల్లో గణనీయంగా తగ్గనున్న ప్రయాణ సమయం




2

అన్ని రంగాల్లో

# రాష్ట్రాభివృద్ధేలక్ష్యం

## పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి సహకారం

- కుప్పం నియోజకవర్గంలో 7 పరిశ్రమలకు సీఎం చేతుల మీదుగా వర్చువల్ గా శంకుస్థాపన
- రూ.2,203 కోట్లతో కుప్పంలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు,
- 22,330 మందికి ఉద్యోగాలు
- త్వరలో రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు రానున్నట్టు వెల్లడించిన సీఎం చంద్రబాబు



అమరావతి,నవంబర్ 8(మనసులో మాట): అన్ని రంగాల్లోనూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు , పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు వివరించారు. అలాగే చిత్తూరు జిల్లాలో వెనుకబడిన కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. అమరావతి నుంచి వర్చువల్

మిగతా 2

ఆపరేషన్ కగార్ తరహాలోనే ..

ఎర్ర చందనం

# స్మగ్లర్లపై ఉక్కుపాదం



**ప్రజా సంక్షేమం ప్రకృతి, సంపద రక్షణ కూటమి ప్రభుత్వ ధ్యేయం**

- కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని రక్త గాయం నుంచి పుట్టిన వృక్ష సంపదను కాపాడుకుందాం ఎర్ర చందనం
- స్మగ్లింగ్ లో నలుగురు కింగ్ పిన్స్ ను గుర్తించాం
- స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనం చేసుకుంటాం
- వైసీపీ హయాంలో వేల కోట్ల సంపద తరలిపోయింది
- దేశంలో ఎక్కడ ఎర్రచందనం పట్టుబడినా ఆంధ్రప్రదేశ్ కు చెందేలా కృషి చేశాం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**తిరుపతి నవంబర్08, (మనసులో మాట):** 'ఎర్రచందనం అనేది శేషాచలం అడవుల్లో తప్ప ప్రపంచంలోనే ఎక్కడా దొరకని అపురూపమైన అటవీ సంపద. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి గాయం అయినప్పుడు ఆయన రక్తంతో ఉద్భవించిన వృక్షంగా ఎర్రచందనాన్ని పురాణాలు చెబుతాయి. అందుకే ఈ అపురూప సంపద శేషాచలంలో తప్ప మరెక్కడా ఇంత నాణ్యతతో ఉండదు. ఇది హిందువుల మనోభావాలతో, వారి నమ్మకాలతో ముడిపడి ఉన్న గొప్ప వృక్ష సంపద. దీన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఎర్ర చందనం అక్రమంగా రవాణా చేసే వారంతా దీన్ని ఆపకపోతే సంవత్సరంలోగా ప్రత్యేకమైన ఆపరేషన్ ద్వారా ఎర్రచందనం అక్రమ వ్యాపారం చేసే ప్రతి ఒక్కరినీ ఏరివేస్తామని హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం, ముందున్న అవకాశాలు, అవరోధాలు చర్చించేందుకు పవన్ కళ్యాణ్ ఐదు జిల్లాల ఎస్పీలు, రెడ్ శాండర్స్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, అటవీ అధికారులతో శనివారం తిరుపతి కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన సమావేశం తర్వాత పవన్ కళ్యాణ్ విలేకరులతో మాట్లాడుతూ.. "సిద్ధాంతపరమైన భావజాలం ఉన్న

మిగతా 2




సోమవరం వద్ద

## ఘోర రోడ్డు ప్రమాదం

ప్రయాణికుల పైనుండి దూసుకుపోయిన పెళ్లికారు

ముగ్గురు మృతి మిగిలిన వారికి తీవ్రగాయాలు



**జగ్గం పేట నవంబరు 8 (మనసులోమాట)** రెక్క ఆడితేనే గాని డొక్క ఆడని పరిస్థితులు వాళ్ళ కుటుంబాలివి. రోజువారీ కూలికి పోతే గాని కుటుంబం గడవని నిరుపేదలు. ప్రొద్దుగాల పనికి పోదామని పయనమైన వ్యక్తులకు అవే ఆఖరి ఘడియలు అయ్యాయి.కారు రూపం లో మృత్యువు కబలించింది.వారి కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని నింపింది.వివరాల్లోకి వెళ్తే కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో నేషనల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అన్నవరం నుండి జగ్గంపేట వస్తున్న పెళ్లి కారు సోమవరం వచ్చేసరికి అదుపుతప్పి బస్ సెల్టర్ ను బలంగా

మిగతా 2

బీసీలకు

# పెద్దపీట



కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనకదాస జయంతి రాష్ట్ర కార్యక్రమ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

**9 అడుగుల శ్రీ భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లిన మంత్రి**


**కళ్యాణదుర్గం, నవంబర్08, (మనసులో మాట):** స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి బీసీలకు పెద్దపీట వేశారని , రాయలసీమలో అధిక శాతం ఉన్న కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి రాష్ట్ర ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్ లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేసేది టీడీపీనేనని, కురుబ పూజారులకు గౌరవ వేతనాలు అందజేస్తామని, కురుబల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని తెలిపారు. టీడీపీ వల్లే

మిగతా 2

ఢిల్లీ ఎయిర్ పోర్టుల్లో

## సాంకేతిక సమస్యలు..

- అధికారులతో రామ్మోహన్ నాయుడు సమీక్ష అధికారులతో రామ్మోహన్ నాయుడు సమీక్ష
- రామ్మోహన్ నాయుడు మాల్దీవుల పర్యటన రద్దు





# బీసీలకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

బీసీలకు రాజకీయ స్వేచ్ఛా లభించిందన్నారు. ఆర్‌డీటీ లైసెన్సు పునరుద్ధరణను కేంద్రంతో మాట్లాడి సాధించామని, అనంతపురం జిల్లాకు తాము రుణపడి ఉన్నామని చెప్పారు. కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం తనకు గౌరవంగా భావిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# సోమవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

డికోట్టడంతో బస్ కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల మీద నుంచి అలాగే కూలిపనులకు వెళ్తున్న కూలీల మీద నుండి వెళ్లిపోవడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విద్యార్థులతో సహా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్ సెల్టర్ ను డికోట్టిన కారు టైర్ పెలడంతో ఒక రిక్షాను,బైక్ ను బలంగా దూసుకుపోవడం జరిగింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదానికి కారణమైన కారులో నలుగురు వ్యక్తులు స్వల్ప గాయలతో బయట పడ్డారు. సోమవరం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, అలాగే ఏలేశ్వరం గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆయా గ్రామాలలో విషాదచాయలుఆలముకున్నాయి.బంధువులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మరణించిన వారిని జగ్గంపేట,ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ కి తరలించారు. తీవ్ర గాయలైన వారిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జి.జి.హెచ్ కు తరలించడం జరిగింది.ఈ ఘటన పై పోలీసులు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎయిర్ పోర్టుల్లో సాంకేతిక సమస్యలు..

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎయిర్ పోర్టులోసాంకేతిక సమస్యలతో తన మాల్దీవులు పర్యటనను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడురద్దు చేసుకున్నారు. పలు చోట్ల సమస్యలు తలెత్తి విమానాలు ఆలస్యంతో ఆయన పర్యటన రద్దు చేసుకున్నట్లు సమాచారం. ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్యలపై రామ్మోహన్ నాయుడు దృష్టి సారించారు. గత రాత్రి పొద్దుపోయేవరకు ఆయ విమానాశ్రయంలోనే గడిపారు. నిన్న బెంగళూరు విమానాశ్రయంలో కార్యక్రమం పూర్తి చేసుకుని సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. నిన్న రాత్రి 7 నుంచి అర్ధరాత్రి వరకు ఏటీసీలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇప్పుడు తాజాగా హైదరాబాద్ విమానాశ్రయంతో పాటు పలు చోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తాయి. సాంకేతిక సమస్యలు అధిగమించేందుకు అన్ని అంశాలపై శనివారం ఉదయం నుంచే ఎయిర్ పోర్టు అథారిటీ, డీజీసీఏ, విమానాశ్రయ అధికారులతో రామ్మోహన్ నాయుడు సమీక్ష నిర్వహిస్తున్నారుఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు మద్దతు ఇచ్చే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ ను ప్రభావితం చేసిన సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమానయాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

సంబంధిత అధికారులందరూ ఏవైనా అసౌకర్యాలను తగ్గించడానికి శ్రద్ధగా పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుండి విమానంలో సాంకేతిక లోపం కారణంగా ఆలస్యం కావడంతో ఆర్‌జీఐ విమానాశ్రయం నుండి వియత్నాంలోని హనోయ్‌కు ప్రయాణించే ప్రయాణికులు చాలా గంటలు వేచి ఉండాల్సి వచ్చింది.శుక్రవారం రాత్రి 11.55 గంటలకు ఆర్‌జీఐ విమానాశ్రయం నుండి వీఎన్- 984 విమానం బయలుదేరాల్సి ఉంది. అయితే, శనివారం ఉదయం 9 గంటల వరకు విమానం బయలుదేరలేదు. ఆలస్యంపై ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. విమానం ఎప్పుడు వెళుతుందో ఎయిర్‌లైన్ యాజమాన్యం చెప్పకపోవడంతో ప్రయాణికులు ఫైర్ అయ్యారు. సాంకేతిక లోపం కారణంగా విమానం ఆలస్యమైందని, రాత్రిపూట ప్రయాణీకులకు వసతి కల్పించామని విమానాశ్రయ వర్గాలు తెలిపాయి. విమానం ఉదయం 10 గంటలకు బయలుదేరాల్సి ఉంది. ఇదిలా ఉండగా, శుక్రవారం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో హైదరాబాద్‌లోని ఆర్‌జీఐ విమానాశ్రయం నుండి ముంబై, ఢిల్లీ వెళ్లాల్సిన అనేక విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

# వారణాసిలో వందేభారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

వారణాసి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం బనారస్ రైల్వే స్టేషన్ నుండి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు బనారస్-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకులం-బెంగళూరు మార్గాల్లో నడుస్తాయి. సెమీ-హై-స్పీడ్ రైళ్లు ప్రధాన స్టేషన్ల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ప్రాంతీయ చలనశీలతను పెంచుతాయి. పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయి. దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తాయని రైల్వే శాఖ అధికారిక ప్రకటనలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వృద్ధిలో మౌలిక సదుపాయాలు ఒక ప్రధాన కారకంగా ఉన్నాయని, భారతదేశం కూడా అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం అన్నారు.తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలోని బనారస్ రైల్వే స్టేషన నుండి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన తర్వాత ప్రధాని మాట్లాడారు. "వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు కొత్త తరం భారతీయ రైల్వేలకు పునాది వేస్తున్నాయి" అని మోడీ స్పష్టం చేశారు. కేరళ నుండి వచ్చిన తాజా వందే భారత్ రైలు, లోపల, వెలుపల పూలతో అలంకరించబడి, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి, డ్రాయింగ్ పోటీ ఆధారంగా ఎంపిక చేయబడిన వివిధ పాఠశాలల పిల్లలు, వివిధ విభాగాల అధికారులను తీసుకువెళ్లింది. బనారస్-ఖజురహో వందే భారత్ రైల్లో పాఠశాల విద్యార్థులతో ప్రధాని మాట్లాడారు. కొత్తగా ప్రారంభించబడిన ఎర్నాకుళం-బెంగళూరు వందే భారత్ రైలులో ఉన్న పిల్లలతో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ సురేష్ గోపి సంభాషించి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అధిత్య నాథ్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలుడిసెంబర్ 1 నుండి డిసెంబర్ 19 వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఆ తేదీల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. "మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు ఉపయోగపడే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం ఎదురు చూస్తున్నాను" అని ఆయన ఎక్స్ లో పోస్ట్ చేశారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగనున్న ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాలు చాలా కీలకం కానున్నాయి. ఈసారి కూడా అనేక సమస్యలతో సమావేశాలు అతలాకుతలం కావచ్చు. దేశవ్యాప్తంగా జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హర్యానా, మహారాష్ట్రలలో జరిగిన ఓట్ చోరీ అంశంపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన

# కుటుంబాలకు 25000 తక్షణ సహాయం





జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 8

జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో శనివారం ఉదయం కారు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలు పాలైన నలుగురు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘటన స్థలానికి చేరుకుని సకాలంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విషయం తెలియజేసిన వెంటనే చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలు తక్షణ సహాయంగా అందించాలని ఆదేశించడంతో జగ్గంపేట మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందినమోర్తా కొండయ్య కుటుంబానికి 25000 అందించారు.

అనంతరం ప్రత్తిపాడు మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్తా ఆనందరావు కుటుంబానికి ఏలేశ్వరం గ్రామానికి చెందిన కాకాడ రాజు కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున అందజేశారు.అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి జి జి హెచ్ సూపరెండెంట్ని కలుసుకుని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, జంపన రవి వర్మ, మంచి కంటి శ్రీను, జ్యోతుల కోటేశ్వరరావు, జంపన చిరంజీవి తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ కగార్ తరహాలోనే ..ఎర్ర చందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

వామపక్ష వాద తీవ్రవాదాన్ని దేశ శ్రేయస్సు దృష్ట్యా "ఆపరేషన్ కగార్" పేరుతో కేంద్ర ప్రభుత్వం తుడిచిపెట్టేయాలని భావిస్తోంది. మేం కూడా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాం. ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి. వారు స్వచ్ఛందంగా ఈ అక్రమ రవాణాను మానుకుంటే మంచిది. అలా కాకుంటే మేం కూడా కగార్ తరహా ప్రత్యేక ఆపరేషన్ ద్వారా వచ్చే ఏడాది కాలంలోనే ఎర్రచందనం స్మగ్లర్లు లేకుండా చేస్తాం. ఇది మా హెచ్చరిక. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై ఎంతగా దృష్టిపెడుతుందో, ప్రకృతి సంపదను రక్షించడంలో కూడా అంతే ప్రాధాన్యాన్ని తీసుకుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో మేం దానికి కట్టుబడి ఉన్నాం.

**కేంద్రం సహకారంతో మన సంపద మనకు వస్తోంది**

నేను కుంకి ఏనుగుల నిమిత్తం కర్ణాటక వెళ్ళినప్పుడు అక్కడ అటవీ అధికారులు నాకు కృతజ్ఞతలు చెప్పారు. ఎందుకు అని ఆరా తీస్తే.. ఆంధ్రప్రదేశ్ లో నరికి అక్రమంగా తరలించిన ఎర్రచందనం దుంగలను కర్ణాటక అటవీ అధికారులు పట్టుకొని అక్కడే వేలం వేసి, రూ. 140 కోట్లు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు చెప్పారు. ఇది నాకు ఆశ్చర్యం అనిపించింది. నేను అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత నేపాల్ లో ఉన్న వేలకోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను దేశ ఒప్పంద సహకారంతో వెనక్కు తీసుకురాగలిగాం. అలాంటిది రాష్ట్రాల మధ్య ఒప్పందం లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ కు చెందిన సంపదను ఇతర రాష్ట్రాల అధికారులు పట్టుకొని అక్కడే వేలం వేసుకుంటున్నారు. దీనిపై నేను కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ గారితో మాట్లాడి, శేషాచలం నుంచి అక్రమంగా రవాణా అవుతున్న ఎర్రచందనం దేశంలో ఏ రాష్ట్రంలో దొరికిన తిరిగి ఆంధ్రప్రదేశ్ కే దక్కేలా ప్రత్యేకమైన ఆదేశాలు జారీ అయ్యేలా చేశాను. దీంతో ఇటీవల గుజరాత్, ఢిల్లీ హర్యానా, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో దొరికిన సుమారు రూ. 20 నుంచి రూ. 25 కోట్ల విలువ చేసే ఎర్రచందనం తిరిగి రాష్ట్రానికి తీసుకుని వచ్చాం. కేంద్రం సహకారంతో మన రాష్ట్ర సంపద మళ్ళీ మనకు వచ్చినట్లయింది. దీనిపై కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ సిద్ధరామయ్య గారితో కూడా ప్రత్యేకంగా మాట్లాడాను. రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం అని కోరాను.

**నలుగురు కింగ్ పిన్స్ ను గుర్తించాం**

ఎర్రచందనం అక్రమ రవాణాలో ఆరితేరిన నలుగురు కింగ్ పిన్స్ ను ప్రత్యేకంగా గుర్తించాం. వారిని ప్రత్యేక వ్యూహంతో పట్టుకుంటాం. కడపలో కొన్ని ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రవాణా అధికంగా జరుగుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి కొందరు ప్రత్యేకంగా ఎర్రచందనం నరకడానికి వస్తున్నారు. వారికి ఉపాధి లేకపోతే స్థానికంగా ఉండే అధికారులను కలవాలి. దీనికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. ఉపాధి కోసం శేషాచలంలోని విలువైన ఎర్రచందనం చెట్లను నరికితే సహించేది లేదు. ఆపరేషన్ కగార్ తరహాలోనే... ఎర్రచందనం చెట్లు నరికే అక్రమ రవాణా దారులపై కూడా ప్రత్యేక ఆపరేషన్ మొదలుపెడతాం. ఎవరైనా చెట్టు నరకాలి అంటే భయపడే పరిస్థితులు తీసుకువస్తాం. ప్రత్యేక చట్టంతో ఎర్రచందనం స్మగ్లర్ల ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం. కచ్చితంగా ఉక్కుపాదం మోపుతాం. ఇది అక్రమంగా చొరబాటయ్యే రెడ్ స్మగ్లర్లందరికీ హెచ్చరిక.

**ఓ పెద్ద అడవినే కొట్టేసారు**

ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో 2014 నుంచి 2019 వరకు ఓ విధానం ఉంటే, 2019–24 మధ్య దారుణమైన విధానంతో ఎర్రచందనాన్ని ఖాళీ చేశారు. అటవీ శాఖ ప్రత్యేక గోదాములో 2 లక్షల 60 వేల దుంగలు ఉన్నట్లు అధికారులు చెప్పారు. రెండు దుంగలు కలిపి ఒక చెట్టుగా అనుకున్నా 1లక్ష 30వేల చెట్లను నరికి వేసినట్లు అర్థమవుతుంది. సుమారు రూ. 5 వేల కోట్ల విలువైన సంపద ఉంది. ఇది కేవలం పట్టుబడిన సరుకు మాత్రమే. 2019–24 మధ్యలో పట్టుబడకుండా తరలిపోయిన సంపద రూ. 10 వేల కోట్ల వరకు ఉండవచ్చు. దీని కట్టడికి ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తాము. ఒక్క దుంగ కూడా రాష్ట్రం దాటి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఈ ప్రత్యేక సమీక్షలో కూడా ఐదు జిల్లాల ఎస్పీలు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్, అటవీ అధికారులకు నేను చెప్పింది ఒక్కటే.. ఇకనుంచి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం మీద దృష్టి పెట్టాలి. ఇది హిందువుల మనోభావాలకు, సెంటిమెంట్ కు సంబంధించిన విషయం. చెట్టు నరకక ముందే వన సంపదను కాపాడుకుని నేరాలను నిరోధించాలి. ఎర్రచందనం అక్రమ రవాణా వల్ల తలెత్తే శాంతి భద్రతల సమస్యలను పరిష్కరించాలి అని కోరాను. దీన్ని పకడ్బందీగా అమలు చేస్తాం" అన్నారు.

ఈ సమావేశంలో అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ చలపతిరావు, తిరుమల అటవీ రేంజ్ చీఫ్ కన్జర్వేటర్ సెల్వం, డి.ఎఫ్.ఒ. రవిశంకర్ శర్మ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

విధానంలో కుప్పంలో 7 పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఇ-రాయస్ ఈవీ, అలీప్ పరిశ్రమలు కుప్పంలో రూ. 2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. తద్వారా 22,330 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ ఏడు సంస్థలకు 241 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. పరిశ్రమల శంకుస్థాపన సందర్భంగా స్థానిక ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులతో ఆన్ లైన్ ద్వారా ముఖ్యమంత్రి మాటాడారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని, తన అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో కుప్పం నియోజకవర్గానికి రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు రాబోతున్నాయని, వీటి రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయలసీమ జిల్లాల్లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు సీఎం చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ కల్పించేలా హిందాల్కో సంస్థ యూనిట్ ను ఏర్పాటు చేయనుందని సీఎం తెలిపారు. రూ.586 కోట్లతో శిక్షణా టెక్నికల్ శిక్షణా కేంద్రాన్ని హిందాల్కో నెలకొల్పనుంది. రూ. 290 కోట్ల వ్యయంతో సమీకృత డెయిరీ, పశుమేత ప్లాంట్ ను శ్రీజా డెయిరీ సంస్థ ఏర్పాటు చేయనుందని.. తద్వారా స్థానిక మహిళలకు, పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. డెయిరీ ప్రోటీన్ తయారీ కోసం ఏస్ ఇంటర్నేషనల్ రూ.525 కోట్ల పెట్టుబడిని పెట్టనుందని వెల్లడించారు. ఇక స్థానికంగా 2 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించేలా ఎస్వీఎఫ్ సోయా సంస్థ రూ.373 కోట్ల వ్యయంతో ప్లాంట్ ను ఏర్పాటు చేయనుంది. పండ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రయోజనం కల్పించేందుకు మదర్ డైరీ సంస్థ రూ.260 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. జ్యూస్, జామ్, పల్ప్ యూనిట్ ను మదర్ డైరీ ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ ఆటోలు, ద్విచక్ర వాహనాలు తయారీ సంస్థ ఇ-రాయస్ ఈవీ అడ్వాన్స్ ఎలక్ట్రిక్ వెహికిల్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తోందని రూ.200 కోట్లతో ప్లాంట్ ప్రారంభం కానుందని తెలిపారు. గ్రీన్ మొబిలిటికి కేంద్రంగా కుప్పం మారుతుందని అన్నారు. స్వయం సహాయ సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపకరించేలా రూ.27 కోట్ల తో పారిశ్రామిక పార్కును అలీప్ సంస్థ ఏర్పాటు చేయనుందన్నారు. 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఈ మహిళా శక్తి భవన్ లో 4 వేల మంది మహిళలకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కలుగుతాయని అన్నారు.

**మంచి పబ్లిక్ పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి**

కుప్పం నియోజకవర్గానికి చెందిన ప్రజలతో సీఎం మాట్లాడుతూ "ప్రతి మహిళ, ప్రతి యువత ఒక పారిశ్రామికవేత్త కావాలి. పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చారన్నది ముఖ్యం కాదు. ఉన్నత విద్య ద్వారానే ప్రయోజకత్వం వస్తుంది. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వన్ ఫ్యామిలి -వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణులు అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి. ప్రతి పరిశ్రమా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలి. 100 శాతం సౌర విద్యుత్ వినియోగించుకునే నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తున్నాం. తమిళనాడు, కర్ణాటకలకు అనుసంధానంగా ఉన్న కుప్పానికి అభివృద్ధి అవకాశాలు ఉన్నాయి. కుప్పం నుంచి వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. ఎయిర్ కనెక్టివిటీ పెంచుతాం. అలాగే బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్ గా కుప్పం రూపు దిద్దుకోనుంది. పబ్లిక్ పాలసీలతో చరిత్రను తిరగరాయవచ్చు. వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్, వన్ ఫ్యామ్లీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలు విస్తృత అవకాశాలు కల్పిస్తాయి. స్థానిక ఉత్పత్తులను..స్థానికంగా ఉన్న వనరులను వినియోగించుకునే అవకాశాలను పూర్తి స్థాయిలో పరిశీలిం చాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని సీఎం అన్నారు.

సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

"కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ ను అమలు చేశాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచాం. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి. హంద్రీ నీవా ద్వారా నీటిని కుప్పం వరకు తీసుకువచ్చి అందరి కలను నిజం చేసి చూపించాం. భవిష్యత్ లో కుప్పానికి తాగు, సాగు నీటి సమస్య ఉండదు. మనం తీసుకునే ఆహారం, ఆలోచన విధానంపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే టాటా సంజీవని ద్వారా 57,545 ఆరోగ్య సేవలు అందించాం. కుప్పం పరిధిలో 400 ఇ-సైకిళ్ల ను స్వయం సహాయ సంఘాలకు చెందిన సభ్యులకు ఇచ్చాం. స్వర్ణ కుప్పం సాధనలో భాగంగా చెత్త సేకరణకు 130కి పైగా ఎలక్ట్రిక్ సీఎన్జీ ఆటోలు వినియోగంలోకి తెచ్చాం.కుప్పం సెంట్రల్ పార్క్, వచ్చే ఏడాదిలో డీకే పల్లి పార్క్, మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం అవుతాయి. వచ్చే ఏడాది మార్చి కల్లా రాష్ట్రంలోనే తొలి జీరో-ల్యాండ్‌ఫిల్ నియోజకవర్గంగా కుప్పం నిలుస్తుంది. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం. నెట్-జీరోనే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని" సీఎం చంద్రబాబు తెలిపారు.

**స్థానికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి**

అంతకుముందు కుప్పం స్థానిక రైతులు, ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ గా మాట్లాడారు. పరిశ్రమలు స్థాపించడం ద్వారా తమకు ఉపాధి కల్పించినందుకు ముఖ్యమంత్రికి కుప్పం వాసులు ధన్యవాదాలు తెలిపారు. కుప్పానికి ఈ స్థాయిలో పరిశ్రమలు వస్తాయని కలలో కూడా అనుకోలేదని, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల రాకతో తమ ఉత్పత్తులను స్థానికంగా విక్రయించే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రికి రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సహా తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో మంత్రి నారా లోకేష్ 71వ రోజు ప్రజాదర్బార్

**ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి-అన్ని విధాల అండగా ఉంటామని భరోసా**




కళ్యాణదుర్గం, నవంబర్ 08: (మనసులో మాట) : అనంతపురం జిల్లా రెండు రోజు పర్యటనలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద 71వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లిన తన సోదరి షేక్ జుబేదా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సరైన తిండి లేక అనారోగ్యం పాలైన ఆమెను క్షేమంగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన షేక్ షబానా మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం అందించాలని అనంతపురానికి చెందిన మదమంచి ప్రవీణ్ కుమార్ మంత్రి నారా లోకేష్ కలసి కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఉప్పరపల్లిలో తాను ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలుచేశానని, అయితే రామకృష్ణారెడ్డి, కుమారస్వామిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్య పూరితంగా తన స్థలాన్ని ఆక్రమించారని పుట్టపర్తి మండలం గువ్వలకుంటపల్లి గ్రామానికి చెందిన ఈ.సురేంద్ర రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలం మౌక్తికాపురంలోని గత 40 ఏళ్లుగా 110 ముస్లీం మైనార్టీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తమ గ్రామానికి చెందిన 4.86 ఎకరాల స్మశాన స్థలాన్ని ముద్ది నాయనపల్లికి చెందిన ఈ.అశోక్ ఆక్రమించి తప్పుడు పత్రాలతో ఆన్ లైన్ లో నమోదు చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు లో పనిచేస్తున్న కార్మికుల సిబ్బంది మంత్రి లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# మహాత్మాగాంధీ చేసిన పోరాటమే నేడు కాంగ్రెస్, మహాగట్బంధన్‌లు చేస్తున్నాయి : ప్రియాంకగాంధీ

కతిహార్ : ఓట్లు చోరీకి గురవుతున్న తరుణంలో మహాత్మాగాంధీ పోరాటం చేసినట్లుగానే కాంగ్రెస్, మహాగట్బంధన్‌లు పౌరుల హక్కులు, ఓటు హక్కు కోసం పోరాటం చేస్తున్నాయి అని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ వాద్రా అన్నారు. బీహార్ రెండో దశ ఎన్నికల ముందు బీహార్‌లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నేడు ప్రియాంకగాంధీ బీహార్‌లో కతిహార్‌లోని కద్వాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'నేడు కాంగ్రెస్, మహాగట్బంధన్ పోరాటం కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదు. ఓటు హక్కుతో సహా పౌరుల ప్రాథమిక హక్కుల కోసం చేసే పోరాటం' అని ఆమె అన్నారు. నేడు కాంగ్రెస్, మహాగట్బంధన్ చేస్తున్న పోరాటం.. అప్పట్లో మహాత్మాగాంధీ చేసిన యుద్ధంలాంటిదే. మేము మీ హక్కుల కోసం, సత్యం కోసం ఒక సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాము. అదే నరేంద్రమోడీ సామ్రాజ్యం. మోడీ ప్రజల్ని అణచివేస్తూ దేశాన్ని నడుపుతున్నారు. ఆయన పార్టీ కూడా పుకార్లను వ్యాప్తి చేస్తుంది అని మోడీ ప్రభుత్వాన్ని ప్రియాంక విమర్శించారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య ప్రక్రియను బలహీనపరిచేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. ఈరోజు మహాత్మాగాంధీ పోరాడిన హక్కుల్లో ఒకటైన ఓటు హక్కు ప్రమాదంలో పడింది. బిజెపి రాజ్యాంగాన్ని బలహీనపరచడానికి తన శాయశక్తులా ప్రయత్నించింది. వారు ఓటును చోరీ చేయడం మొదలుపెట్టారు అని ప్రియాంక తీవ్రస్థాయిలో విమర్శించారు.

# బ్రెజిల్‌లో సుడిగాలి వల్ల ఐదుగురు మృతి

**130 మందికి గాయాలు**



బ్రసిల్లా నంవబర్ 8,(మనసులోమాట): దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్ని ప్రాంతాలను సుడిగాలి తుడి చిపెట్టింది. ఈ సుడిగాలికి ఐదు గురు మృత్యువాతపడ్డారు. 130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే ముని సిపాలిటీలో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాపడ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది. ఈ ఘటనలో 30 మందికి తీవ్రగా యాలయ్యాయని, వంద మందికి మాత్రం స్వల్పగా యాలయ్యాయని స్థానిక రెస్క్యూ ఏజెన్సీ తెలిపింది. 14 వేల జనాభా కలిగిన రియో బోనిటో డో ఇగువాకులో గంటకు 180 నుండి 250 కిలోమీటర్ల వేగం (గంటకు 110 %-% 155 మైళ్లు)తో వీచినట్లు పరానా పర్యావరణ వాతావరణ శాఖ తెలిపింది. ఈ విపరీతమైన గాలుల వల్ల చెట్లు కూలిపోయాయి. రాతి భవనాలకు కూడా నష్ట వాటిల్లందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఘటనపై పరానా గవర్నర్ రతినో జూనియర్ స్పందించారు. భద్రతా బలగాలు అప్రమత్తమై ఈ తీవ్ర తుఫానుల బారినపడిన నగరాలను పర్యవేక్షిస్తున్నాయని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో తెలిపారు. పరానాతోపాటు దక్షిణ రాష్ట్రాలైన శాంటా కాటరినా, రియో గ్రాండేడో సుల్‌లకు కూడా తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# పిల్లలకు సోషల్ మీడియా నిషేధం.. డెన్మార్క్ ప్రభుత్వం నిర్ణయం



కొపెన్‌హెగెన్ **నంవబర్ 8,(మనసులోమాట)** డెన్మార్క్ ప్రభుత్వం 15 సంవత్స రాలలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించింది. దీనికి సంబంధించిన నివేదికను ఆ దేశ డిజిటలైజేషన్ మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసింది. సోషల్ మీడియా పిల్లల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. నిద్రకు అంతరాయం కలుగుతుందని, ఏకాగ్రత కోల్పోతున్నారని తెలిపింది. ఆన్‌లైన్ మోసాలకు పిల్లలు బలైపోతున్నారని అధికారులు వెల్లడించారు.. డిజిటలైజేషన్ మంత్రి మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా పిల్లల బాల్యాన్ని, వారి సమయాన్ని, వారి ఆనం దాన్ని దోచుకుంటోందని, దానికి తాము ముగింపు పలుకు తున్నామని ప్రకటించారు. ఆన్‌లైన్ ప్రపంచంలో హానికరమైన కంటెంట్, వాణిజ్య ప్రభావాలు తీవ్రమైపోయాయని, వాటి నుండి యువతను రక్షించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త మార్గదర్శకాల్లో యుట్యూబ్, స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి దిగ్గజ సంస్థలపై నియంత్రణలు ఉన్నాయి. అయితే 13 సంవత్సరాలు దాటిన వారికి తల్లిదండ్రుల సమక్షంలో అనుమతించనున్నారు. అదీ పరిమిత కాలం వరకే. కొన్ని నెలల క్రితం ఆస్ట్రేలియా ఇటువంటి నిర్ణయాన్నే తీసుకుంది. యూరోపియన్ యూనియన్ దేశాల్లో సోషల్ మీడియాను వయోపరిమితి ఆధారంగా నియంత్రించిన మొదటి దేశంగా డెన్మార్క్ నిలిచింది. ఈ నిర్ణయంతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం, వారి అభివృద్ధికి, విచ్చలవిడాగా పెరిగిపోతున్న సోషల్ మీడియా నియంత్రణకు దోహదపడుతుందని పలువురు భావిస్తున్నారు

# పైలటే ప్రమాదానికి కారణమని ఎవరూ విశ్వసించడం లేదు

**ఎయిరిండియా విమాన దుర్ఘటనపై సుప్రీంకోరు-కేంద్రం, డీజీసీఏకు నోటీసులు**



**దిల్లీ,నంవబర్ 8,(మనసులోమాట)** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదంపై న్యాయస్థానం పర్యవేక్షణలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలన్న పిటిషన్లకు సంబంధించి కేంద్రం, పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ)కు నోటీసులు జారీ అయ్యాయి. విమాన ప్రమాదంలో మరణించిన ప్రధాన పైలట్ సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఈ పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ సందర్భంగా శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం. మీ కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు. ప్రమాదానికి పైలట్ల తప్పిదమే కారణమని దేశంలో ఎవరూ విశ్వసించడం లేదు. ప్రమాదంపై జరిగిన ప్రాథమిక దర్యాప్తులో ఇద్దరు పైలట్ల మధ్య సంభాషణ మాత్రమే బయటకు వచ్చింది' అని పేర్కొంది. పైలట్లే ప్రమాదానికి కారణమంటూ అమెరికా మీడియాలో వచ్చిన కథనాన్ని పిటిషనర్ల కోర్టులోనే సవాల్ చేయాలని ధర్మాసనం తెలిపింది. ఈ క్రమంలోనే పిటిషన్లపై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్రం, డీజీసీఏతో పాటు ఇతర అధికారులకు నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణ నవంబరు 10కి వాయిదా వేసింది.

# ఓట్ల చోరీతోనే మోదీ ప్రధాని అయ్యారు

**బంకా జిల్లాలో ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న రాహుల్‌గాంధీ**



**దిల్లీ, పట్నా,నంవబర్ 8,(మనసులోమాట)** ఓట్ల చోరీ అంశంపై భాజపా, ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో పెద్ద మొత్తం(టోకుగా)లో ఓట్లను చోరీ చేసే పనిలో భాజపా నిమగ్నమైందని, ఈ విధంగానే మోదీ ప్రధాని అయ్యారని ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. "ఓట్ల చోరీపై మా దగ్గర చాలా సమాచారం ఉంది. ఈ విషయంలో మేం విశ్లేషణలు కొనసాగిస్తున్నాం. హరియాణా ఎన్నికల్లో ఓట్ల చోరీపై ఇటీవల నేను ప్రజంటేషన్ ఇచ్చాను. అందులో నకిలీ ఓట్లు, నకిలీ ఫొటోలను బయటపెట్టాను. కానీ, ఎన్నికల సంఘం(ఈసీ) నుంచి సమాధానం లేదు. భాజపా మాత్రం ఈసీని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఓట్లను భాజపా ఎలా దొంగలిస్తుందనే విషయాన్ని యువత, జెన్-జడ్‌కి కాంగ్రెస్ స్పష్టంగా వివరిస్తుంది. ఇందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదు.

హరియాణా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో భాజపా ఇలానే ఓట్ల చోరీ చేసింది" అని రాహుల్ ఆరోపించారు. దీన్ని భాజపా ఖండించింది. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఈసీపై రాహుల్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది. దిల్లీలో ఓటేసిన భాజపా నేతలు బిహార్‌లోనూ వేశారు దిల్లీలో ఓటు హక్కు వినియోగించుకున్న భాజపా నేతలు బిహార్ తొలివిడత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓటు వేశారని రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్‌లోని బాంకా జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. హరియాణాలోని 2 కోట్ల ఓటర్లలో 29 లక్షలు నకిలీవని పునరుద్ఘాటించారు. ఇదే తరహాలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ చేశారన్నారు. ప్రస్తుతం బిహార్‌లో ఓట్ల చోరీకి యత్నిస్తున్నారని ఆరోపించారు.

# కరేబియన్ సముద్రంలో కొనసాగుతున్న అమెరికా దాడులు

**ఇప్పటివరకు 70 మంది మృతి, 18 నౌకలు ధ్వంసం -మత్స్యకారులు, సాధారణ పౌరులే బలి**

వాషింగ్టన్ **నంవబర్ 8,(మనసులోమాట):** కరేబియన్ సముద్ర జలాల్లో అమెరికా వైమానికి దాడులను కొనసా గిస్తుంది. వెనుజులా సరిహద్దు సముద్ర తీర ప్రాంతంలో బోటుపై దాడి చేశామని అమెరికన్ రక్షణ కార్యదర్శి హెగ్సేత్ ప్రకటించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 17వ సారి అమెరికా వైమానిక దళాలు మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్న బోటుపై దాడి చేశాయని, దీనిలో ముగ్గురు మృతిచెందారని తెలిపారు. ఇప్పటివరకు జరిపిన దాడుల్లో 70 మంది మరణించారని, 18 నౌకలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు..హెగెత్ ఈ దాడికి సంభందించిన వీడియోను ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. దానిలో ట్రంప్ ఆదేశాలతో దాడులు చేశామని, అమెరికన్ ప్రజలపై విషప్రయోగం ఆగే వరకూ దాడులు కొనసాగుతాయన్నారు. తాజా దాడిలో ధ్వంసమైన బోటును ఉగ్రవాద సంస్థ (డిటిఒ) నడుపుతుందని, నార్కో ఉగ్రవాదులను అంతం చేస్తామంటూ రాసుకొచ్చారు. మరోవైపు అధ్యక్షుడు ట్రంప్ దాడులను సమర్ధించారు. అంతర్జాతీయ ఉగ్రవాద ముఠాలు వీటిని నడుపుతున్నాయన్నారు. సైనిక చర్యను మాదకద్రవ్య వ్యాపారులతో సాయుధ సంఘర్షణగా అభివర్ణించారు. సెప్టెంబర్‌లో దాడులను ప్రారంభించిన అమెరికా కాంగ్రెస్ నుండి ఎటువంటి అనుమతి తీసుకోలేదు. గత నెలలో వెనుజులాలో రహస్య కార్యకలాపాలకు సిఐఎకి ట్రంప్ అనుమతించిన సంగతి తెలిసిందే. దీనిపై ఒక టీవి ఇంటర్వ్యూలో వెనుజులాలో ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారా అన్న ప్రశ్నకు పొంతన లేని సమాధానం ఇచ్చారు.

**అంతర్జాతీయ చట్టాలను అతిక్రమిస్తున్నారు : మధురో**


అక్రమ రవాణా పేరుతో దాడులు చేస్తూ అంతర్జాతీయ చట్టాలను అమెరికా అతిక్రమిస్తుందని వెనుజులా అధ్యక్షుడు మధురో విమర్శించారు. దాడుల్లో అమాయకులైన మత్స్యకారులు, సాధారణ పౌరులు మరణిస్తున్నారని తెలిపారు. అమెరికా బాంబర్లు తమ దేశ సమీపంలో బలప్రదర్శనలు చేస్తున్నాయన్నారు. ట్రంప్ వెనుజులాను సామంత రాజ్యంగా చేసుకోవాలని అనుకుంటున్నారని, అది సాధ్యం కాదని హెచ్చరించారు. వెనుజులాలో మాదకద్రవ్యాల సాగు లేదని మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటివరకూ మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా అవుతున్నాయనే దానికి, అంతర్గత ముప్పు వంటి ఆరోపణలకు అమెరికా ఎటువంటి ఆధారాలను బహిర్గతం చేయలేదు.

**రంగంలోకి దిగిన రష్యా**

అమెరికా చర్యలకు ప్రతిగా రష్యా కూడా రంగంలోకి దిగింది. వెనెజులాకు వైమానిక రక్షణ వ్యవస్థలను సరఫరా చేసింది. పంత్‌సర్-ఎస్1ఎస్, బక్-ఎం2ఇఎస్, ఎస్-300 విఎంఎస్ వంటి రష్యా వైమానిక రక్షణ వ్యవస్థలు వెనెజులా అమ్ముల పొదిలో చేరాయి. రష్యా నిర్మిత సుఖోరు ఫైటర్ జట్లకు మరమ్మతులు, రాడార్ వ్యవస్థలకు అప్‌గ్రేడ్‌లు, క్షిపణి వ్యవస్థల డెలివరీలతోసహా సైనిక సహాయం కోసం మధురో ఇప్పటికే రష్యాకు విజ్ఞప్తి చేశారు. ఉద్రిక్తతలు పెరగకుండా వెనిజులాకు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జఖరోవా శుక్రవారం చెప్పారు. రష్యాకు చెందిన రవాణా విమానాలు వెనెజులాలో చక్కర్లు కొడుతున్నాయి. రష్యా చట్టసభ సభ్యులు బహిరంగంగానే మదురోకు మద్దతు ప్రకటించారు.

**మిత్ర దేశాల బాసట**

వెనెజులాకు ప్రాంతీయ భాగస్వామ్య దేశాలు బాసటగా నిలుస్తున్నాయి. ఓడలో ప్రయాణిస్తున్న తన జాతీయులు అమెరికా వైమానిక దాడిలో మరణించడంపై కొలంబియా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తన భూభాగం సమీపంలో



అమెరికా చేపడుతున్న సైనిక చర్యలపై మెక్సికో అభ్యంతరం వ్యక్తం చేసింది. వెనెజులా చుట్టూ అమెరికా సైనిక దళాల మోహరింపును బ్రెజిల్ అధ్యక్షుడు లూలా నిరసించారు.

**ఆధారాలు చూపని అగ్రరాజ్యం**

వెనెజులా వద్ద అపారమైన చమురు నిల్వలు ఉన్నాయి. కీలక సముద్ర మార్గాలపై దాని ఆధిపత్యం కొనసాగుతోంది. దీనిని జీర్ణించుకోలేని అమెరికా ఎలాగైనా వెనెజులాను తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని యోచిస్తోంది. అందుకే మాదక ద్రవ్యాల రవాణాపై దాడుల పేరుతో కయ్యానికి కాలు దువ్వుతోంది. వాస్తవానికి ఆ ఓడల్లో మాదక ద్రవ్యాల రవాణా జరుగుతోందని చెప్పడానికి అమెరికా వద్ద ఎలాంటి ఆధారాలు లేవు..

**మెక్సికోపై కూడా**

%అంతర్జాతీయ జలాల్లో ఇలాంటి దాడులు జరపడానికి చట్టబద్ధమైన ప్రాతిపదిక ఏమైనా ఉన్నదా అని డెమొక్రాట్లే కాకుండా రిపబ్లికన్లు సైతం ట్రంప్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అమెరికా దళాలు చంపుతున్నది మాదక ద్రవ్యాల రవాణా దారులను కాదని, వారంతా మత్స్యకారులని లాటిన్ అమెరికాలోని మృతుల కుటుంబ సభ్యులు వాపోయారు. దాడులను వెంటనే ఆపాలని ఐరాస మానవ హక్కుల అధిపతి వోల్కర్ ట్రంక్ గత వారం అమెరికాను కోరారు. అది ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మాదక ద్రవ్యాలపై పోరాటం పేరుతో తాజాగా మెక్సికోకు అమెరికా దళాలను, ఇంటెలిజెన్స్ అధికారులను పంపాలని ట్రంప్ యోచిస్తున్నారు.

# అరుదైన అయస్కాంతాల నిల్వలను నిర్మించుకునే దిశగా భారత్ అడుగులు

**చైనా,నంవబర్ 8,(మనసులోమాట):**రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాలకు అనుమతులు ఇచ్చింది కేంద్రం. ఈ సందర్భంగా భారతదేశం రేర్ ఎర్త్ మీద తీసుకుంటున్న కొత్త చర్యలు, పెట్టుబడులు, విధాన మార్పులు దేశ భద్రతా, ఆర్థిక, సాంకేతిక స్వావలంబన వైపు కీలకమైన అడుగులు వేస్తున్నాయి.వేగంగా అయస్కాంతాల నిల్వలను నిర్మించుకునే యత్నం భారతదేశం ప్రస్తుతం తన అరుదైన భూమి అయస్కాంతాల నిల్వలను నిర్మించుకుని దిశగా వేగంగా కదులుతోంది. దేశీయ ఉత్పత్తిని పెంచి, దిగు మతుల మూలాలను వైవిధ్యపరచేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను రూపొందించింది. ఇందులో భాగంగా అనేక రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ తవ్వకాలకు అనుమతులు ఇచ్చిం



ది కేంద్రంకొత్త మైనింగ్ లైసెన్సులు జారీ చేయడం ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలకు ఉత్సాహం కల్పించే దిశగా అడుగులు వేసింది. అదేవిధంగా రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నాయి. దీనివల్ల భారత్ లో విలువైన భూ లోహ పరిశ్రమకు పెట్టుబడులు రావడానికి అవకాశాలు పెరుగుతున్నాయిప్రస్తుతం ప్రపంచంలోని రేర్ ఎర్త్ సర ఫరాలో సుమారు 60 నుంచి 70శాతం వాటా చైనాకే ఉంది. ఈ ఆధారాన్ని తగ్గించుకోవాలంటే భారతదేశం ద్వైపాక్షిక, బహు పాక్షిక భాగస్వామ్యాల ప్రయత్నామ్యా మార్గాలు అన్వేషిస్తోంది. జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశా లతో కలిసి ఏర్పాటు చేసి, మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లో సాంకేతిక సహకారం పెంచుతోంది. ఇక స్వల్పకాలిక దిగు మతి అంతరాయాలను ఎదుర్కోవడానికి అత్యవసర నిధులు కేటాయించింది. తద్వారా సరఫరా గొలుసు నిరంతరాయంగా కొనసాగుతోంది.

# ట్రంప్ షట్ డౌన్‌తో సంక్షోభంలో విమానాశ్రయం

**అమెరికానంవబర్ 8,(మనసులోమాట):**అమెరికాలో షట్ డౌన్ కారణంగా విమానయాల రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. వెయ్యికిపైగా విమానాల సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణికులు అంటున్నారు. ఎయిర్ ట్రాఫిక్కం ట్రటోలర్స్ పై ఒత్తిడి తగ్గించడానికి విమాన సేవల్లో కోత విధించాలని నిర్ణయం తీసుకోవడంతో ఈ ఇబ్బందులు తలెత్తాయి వెయ్యికిపైగా విమానాలు రద్దుఅమెరికాల షట్ డౌన్ కారణంగా విమానయాల రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. వెయ్యికిపైగా విమానాల సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణికులు అంటున్నారు. ఎయిర్ ట్రాఫిక్కం ట్రటోలర్స్ పై ఒత్తిడి తగ్గించడానికి విమాన సేవల్లో


**వెయ్యికిపైగా విమానాలు రద్దు**

కోత విధించాలని నిర్ణయం తీసుకోవడంతో ఈ ఇబ్బందులు తలెత్తాయిఇది ప్రజల భద్రత కోసం తీసుకున్న నిర్ణయమని తెలిపారు. షట్ డౌన్ ముగిస్తే పరిస్థితి మెరుగవుతుందని అన్నారు. శుక్రవారం ఒక్కరోజు వెయ్యికి పైగా విమానాలు రద్దు అయ్యాయని ఫ్లైట్ అవేర్ వెబ్ సైట్ వెల్లడించింది. ఇది గురువారం కంటే ఐదురెట్లు ఎక్కువ అని తెలిపింది. రేగన్ జాతీయ విమానాశ్రయంపై దీని ప్రభావం ఎక్కువగా పడింది. 18శాతం అంటే 81 విమానాలు రద్దయ్యాయి. షికాగో ఓ పేర్, అట్లాంటా, డల్లాస్, డెన్వర్ వంటి కేంద్రాల్లో కూడా 3శాతవరకు విమానాలు రద్దయ్యాయి. హ్యూస్టన్ లోని జార్జ్ బుష్ ఇంటర్ కాంటినెంటల్ ఎయిర్ పోర్ట్, అట్లాంటా, డల్లాస్, డెన్వర్, చార్లెట్ వంటి ప్రధాన కేంద్రాల్లో పెద్ద ఎత్తున సెక్యూరిటీ లైన్లు కదల్లేకపోవడంతో ప్రయాణికులు నేలపై



కూర్చోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణీకులు అంటున్నారు.

## ఆపరేషన్ పింపుల్..
# ఇద్దరు ఉగ్రవాదుల హతం



**జమ్మూకశ్మీర్,నంవబర్ 8,(మనసులోమాట):** జమ్మూకశ్మీర్‌లోని కుప్వాడా జిల్లాలో భద్రతా బలగాలు ఆపరేషన్ పింపుల్‌ను నిర్వహిస్తున్నాయి. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ విషయాన్ని శనివారం భారత సైన్యానికి చెందిన చినార్ కోర్ ఎక్స్ వేదికగా వెల్లడించింది "ఉగ్రవాదులు చొరబాటుకు యత్నిస్తున్నారన్న నిఘా సమాచారం ఆధారంగా నవంబర్ 7న కుప్వాడాలో ఆపరేషన్ పింపుల్ చేపట్టాం. ఈ క్రమంలో ఉగ్ర మూకలు విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డారు" అని వెల్లడించింది. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పేర్కొంది. ఈ వారంలో భద్రతా బలగాలు ఆపరేషన్ ఛత్రు ను చేపట్టిన సంగతి తెలిసిందే. కిష్త్వాడ్ జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ చేపట్టారు.

## పాక్ అణుకేంద్రాలపై దాడికి
# నాడు ఇందిర అంగీకరించలేదు..



**అమెరికానంవబర్ 8,(మనసులోమాట):** అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మాజీ అధికారి రిచర్డ్ బార్లో కీలక వ్యాఖ్యలు చేశారు పాకిస్థాన్‌లోని కహుతా న్యూక్లియర్ సెంటర్‌పై కోవర్ట్ ఆపరేషన్‌కు నాటి ప్రధాని ఇందిరాగాంధీ అంగీకరించి ఉంటే ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యేవని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వం దానిని తిరస్కరించడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మా ట్లాడారు. కొన్నిబహిరంగపరిచిన కథనాల ప్రకారం.. పాకిస్థాన్‌లోని కహుతా న్యూక్లియర్ ప్లాంట్‌పై వైమానిక దాడులు నిర్వహించేందుకు ఇండియా, ఇజ్రాయెల్ ప్రణాళి కలు వేసినట్లు తెలుస్తోంది ఆ దేశం అణ్వాయు ధాలను అభివృద్ధి చేయకుండా, వాటిని ఇతర దేశాలకు అందిం చకుండా చూసేందుకు ఈ దాడి చేయాలని ప్రతి పాదనలు చేసుకున్నాయి. పాకిస్థాన్ నుంచి తన బద్ధశత్రువైన ఇరాన్‌కు అవి అందకుండా చేయాలన్నది ఇజ్రాయెల్ లక్ష్యం. అయితే తెలపలేదని అవి పేర్కొన్నాయి. 1982 నుంచి 1985 మధ్యలో ప్రభుత్వ సేవలకు దూరంగా ఉన్న రిచర్డ్ బార్లో ఈ ప్రణాళిక గురించి కేవలం విన్నానని చెప్పారు. అప్పటి ప్రభు త్వం దానిని అంగీకరించి ఉంటే ఎన్నో సమస్యలకు పరి ష్కారం లభించేదని చెప్పారుఅలాగే అప్పుడు అమెరికా లో అధికారంలో ఉన్న రోనాల్డ్ రీగన్ కూడా దీనిని బలంగా తిరస్కరించేవారేమోనని ఆ సమయంలో అఫ్గానిస్థాన్‌లో సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా అమెరికా కోవర్ట్ ఆపరేషన్ ప్రయత్నాల్లో ఉంది. వాటికి అంతరాయం కలగొచ్చనే ఉద్దేశంతో ఇజ్రాయెల్ ప్రయత్నాలను అమెరికా తిరస్కరించి ఉండేదని చెప్పారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## చట్టం ఎప్పుడూ వారికి చుట్టమే..!

అమెరికాలో భారతీయ మూలాలున్న నాయకులు కీలక రాజకీ య పదవులు అధిరోహిస్తున్న సందర్భమిది. ఆ దేశంలో ఇటీవలి ఎన్నికల్లో పలువురు భారతీయ-అమెరికన్లు పలువురు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో భారత సంతతి నాయకుల ఎదుగుల అమెరికా రాజకీయాలను శాసించే స్థితికి చేరుకున్నట్లుగా అనిపిస్తున్నది. ప్రధానంగా న్యూయార్క్‌లో జరిగిన మేయర్ ఎన్నికల్లో జొహ్రాన్ మమ్దానీ అసామాన్య విజయం సాధించి ప్రథమ పౌరునిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.34 ఏళ్ల మమ్దానీ న్యూ యార్క్ నగర మేయర్ అయిన అతిపిన్న వయస్కుడిగా, తొలి భారతీయ అమెరికన్ ముస్లింగా, తొలి దక్షిణాసియా సంతతి వ్యక్తిగా రికార్డులు సృష్టించారు. జనవరి 1న మేయర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉగాండా, భారతీయ మూలాలున్న తల్లిదండ్రులకు జన్మించిన మమ్దానీ.. న్యూ యార్క్ నగరంలో పేద, మధ్య తరగతి వర్గాల సంక్షేమమే తన లక్ష్యమని వెల్లడించారు. న్యూయార్క్ నగరంలో ఉచిత బ స్సు ప్రయాణం అమలు చేస్తానని ప్రకటించారు.నెలల పిల్లల నుంచి ఐదేళ్ల వయ స్సు ఉన్న పిల్లల ఆలనాపాలనా చూసుకునేందుకు ఉచిత చైల్డ్ డే కేర్ సెంటర్లు ప్రా రంభిస్తానని మరో హామీ ఇచ్చారు. సంపన్నులపై, కార్పొరేట్ సంస్థలపై పన్నులు పెంచుతానని.. ఇళ్ల అద్దెలపై నియంత్రణ విధిస్తానని హామీనిచ్చి పేదలను ఆకట్టుకున్నారు.అదే సమయంలో ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలను జొహ్రాన్ విపరీతంగా ఎండగట్టారు. జొహ్రాన్ చిన్న వయస్సులోనే సమకాలీన అంశాలను సమగ్రంగా విశ్లేషించిన వ్యక్తిగా పేరు గాంచారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరిపిన దాడులను జొహ్రాన్ మొదటి నుం చి వ్యతిరేకిస్తూ వస్తున్నారు.వివక్షలో పుట్టి పెరిజొహ్రాన్ మమ్దానీ 1991లో ఉగాండాలోని కంపాలలో జన్మించారు. తల్లి మీరా నాయర్, తండ్రి మహ్మద్ మమ్దానీ. ఇద్ద రూ భారతీయులే. బాలీవుడ్ చిత్రరంగం లో అవార్డులు కొల్లగొట్టిన ప్రముఖ చిత్రా లు 'సలాం బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి సినిమాలను తెరకెక్కించింది మీరా నాయరే. జొహ్రాన్‌కి ఐదేళ్లప్పుడు అతని కుటుంబం దక్షిణాఫ్రికాకి వెళ్లి, ఆ తరువాత న్యూయార్క్ నగరంలో స్థిరపడింది. బా ల్యం నుంచి న్యూయార్క్ వీధుల్లో పెరిగిన జొహ్రాన్ ఎన్నోసార్లు వివక్షను ఎదుర్కొన్నారు'నా స్నేహితుడు ఒకసారి నన్ను.. 'మీరు సనాతన వాదులు కారు' అని తన ను వివక్షకు గురి చేసిన మాటలను జొహ్రా న్ గుర్తుచేసుకున్నారు. 'మేము బుద్ధిమంతులం, తెలివైనవాళ్లం. మా కుటుంబంలో ప్రార్థన ఉంది. కవిత్వమూ ఉంది. మా ఇం ట్లో ఉర్దూ గజల్స్ ఉంటాయి. ఆఫ్రికన్ జానపద కథలు వినిపిస్తాయి' అని తన మిత్రునికి వివరించినట్లు చెప్పారు. 'తనని ఇంతటి శక్తిమంతుడిగా తీర్చిదిద్దింది అమ్మానాన్నే' అని జొహ్రాన్ గర్వంగా చెబుతారు'వలస వెతలు, బాల కార్మికులు, గుర్తింపు, సంస్కృతి వంటి ఇతివృత్తాలను అద్భుతంగా తెరపై తెరకెక్కించిన తల్లి పెంపకంలో తాను ఉన్నతంగా ఎదిగానని జొహ్రాన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చా రు. మరో సందర్భంలో తన తల్లి గురించి జొహ్రాన్ ప్రస్తావిస్తూ.. 'హ్యారీ పోర్టర్ లాంటి సినిమాలని ఏ మంచి దర్శకుడైనా రూపొందిస్తారు. కానీ అమ్మ తీసిన చిత్రా లు కేవలం ఆ వ్యక్తులు, వాళ్ల బాధలను పట్టించుకునే వ్యక్తులకు మాత్రమే సాధ్యం.సమాజంలో వివక్షకు గురవుతున్న వర్గాల పట్ల నా తల్లిదండ్రులు నిలబడడం నిజం గా నాకు గర్వకారణం. వాళ్లు చెప్పిన కథ లు గ్లామర్‌గా ఉండవు. అవి సృజనాత్మకతని, విలువైన విషయాలు, ప్రపంచం చూ డని కథలని ఎత్తి చూపుతాయి. వాటి శక్తిని అర్థం చేసుకోవడం అంటే ప్రజా విధానాన్ని అర్థం చేసుకోవడమే అని నా అభి ప్రాయం' అని జొహ్రాన్ వెల్లడించారు. అప్పటినుంచే ప్రపంచంలో నెలకొన్న అసమానతలన్నింటిని అవగతం చేసుకోవడం మొదలుపెట్టినట్లు తెలిపారు. భారత్, ఇ జ్రాయెల్, పాలస్తీనా వంటి ప్రపంచ రాజకీయ అంశాలపై ఆయన పేర్కొన్న అభి ప్రాయాలు వివాదాస్పదంగా మారాయి. బలమైన అభ్యర్థిని ఓడింఅమెరికాలో వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా డెమోక్రటిక్ పార్టీ నేత గజాలా హష్మీ ఎన్నికై సంచలనం సృష్టించారు. ప్రస్తుతం ఆమె 15వ సెనెటోరియల్ డిస్ట్రిక్ట్ ప్రతినిధిగా ఉన్నారు. వర్జీనియా సెనేట్‌కు ఎన్నికైన తొలి దక్షిణాసియా సంతతి నేతగా, తొలి ముస్లింగా ఆమె అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్నారు. తా జా రేసులో ఆమె రిపబ్లికన్ నేత జాన్ రీడ్ పై పైచేయి సాధించారు. లెఫ్టినెంట్ గవర్నర్‌గా హష్మీ ఎన్నిక కావడంతో సెనెటోరి యల్ డిస్ట్రిక్ట్‌కు మళ్లీ ఎన్నిక నిర్వహించాల్సి ఉం2019లో తొలిసారిగా హష్మీ రాజకీయాల్లోకి ప్రవేశించారు. అప్పటికే అక్కడ పాతుకుపోయిన ఓ రిపబ్లికన్ నేతపై విజ యం సాధించి వర్జీనియా జనరల్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తరువాత ఐదేళ్ల కు సెనేట్‌లో కీలకమైన ఎడ్యుకేషన్, హెల్త్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. పార్టీ కి కీలకమైన విద్య, వైద్యం రంగాల బాధ్యతలు దక్కించుకుని కీలక నేతగా గుర్తింపు పొందారు. గజాలా హష్మీ తల్లిదండ్రులు జియా హష్మీ, తన్వీర్ హష్మీల స్వస్థలం హైదరాబాద్1964లో జన్మించిన ఆమె తన చిన్నతనంలో మలక్‌పేట్‌లోని తన అమ్మమ్మ తాతయ్యల ఇంట్లో గడిపారు. నాలుగేళ్ల వయసులో తన తల్లి, సోదరుడి తో కలిసి అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో ఉంటున్న తన తండ్రి వద్దకు వెళ్లారు. గజాలా తండ్రి జియా.. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీలో ఎమ్‌ఏ ఎల్‌ఎల్‌బీ చేశారు. ఆ తరువాత దక్షిణ కెరొలీనా యూనివర్సిటీ నుంచి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెడీ చేశారు. అనంతరం అధ్యాపక వృత్తిలో ప్రవేశించారు. ఆమె లెజిస్లేచర్‌గా పనిచేసిన కాలంలో ప్రజా విద్య, ఓటు హ క్కులు, ఆరోగ్య సేవలు, పర్యావరణ సంరక్షణ అంశాలపై చురుకుగా పని చేశారు.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# బోధనపై కలెక్టర్ మార్క్ !



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాలనలో మార్క్ చూపిస్తూనే మరో వైపు ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విధి నిర్వహణలో నిత్యం తలమునకలై ఉంటూనే తాను ఎంచుకున్న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడంతో పాటు మెరుగైన విద్యను అందించే దిశగా 'బుధవారం బోధన'.. ఆరోగ్య మహిళ కార్యక్రమంతో మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా శుక్రవారం సభలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కలెక్టర్ సత్పతి బుధవారం బోధన కార్యక్రమంలో పాల్గొంటూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం, బోధకురాలిగా మారి పాఠాలు చెప్పడం, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా లేదా చూడడం, వంటశాలను సందర్శించి నిత్యం తనిఖీలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. మరో కార్యక్రమం శుక్రవారం సభలు నిర్వహిస్తూ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముందుకెళ్తూ, వారికి ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల ఈవీ ఆటో వాహనాల డ్రైవింగ్లో శిక్షణ ఇప్పించి వాహనాలు సైతం అందించారు. ఈ రెండు కార్యక్రమాలతోపాటు అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతూ శభాష్ అనిపించుకుంటున్నా రు. 2022లో భువనగిరి కలెక్టర్ గా పనిచేసినప్పుడు తన రెండున్నరేళ్ల కుమారున్ని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. 2023లో కరీంనగర్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి తాను ఎంచుకున్న ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్నారుప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలగించేలా.సహజంగా ఉన్నతాధికారులు, ఉన్నతవర్గాలు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల వైపు చూస్తుంటారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేరి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిత్యం తనిఖీ చేస్తూ వైద్య, ఆరోగ్యశాఖ నిర్వహించే వైద్య శిబిరాలను సందర్శిస్తూ స్వయంగా వైద్య పరీక్షలు చేయించు కుంటూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించేలా ముందుకెళున్నారుశుక్రవారం సభ ద్వారా ఆరోగ్య సూత్రాలు బోధిస్తూ, పిల్లలు, తల్లుల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపే కలెక్టర్ గ్రామైక్య సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య మహిళా కార్యక్రమాలను రెండు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కలెక్టర్ అందిస్తున్న సేవలను యూనిసెఫ్ గుర్తించడం చెప్పుకోదగ్గ అంశంఅంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి భ్రూణ హత్యలు, బాలికల విద్య, సాధికారతలపై అవగాహన పెంచే ఉద్దేశంతో ఒక ప్రత్యేక పాట ఆలపించారు. 'ఓ చిన్ని పిచ్చుక, చిన్నారి పిచ్చుక', దీన్ని హిందీ రచయిత స్వానంద్ కిర్కిరే రాయగా తెలుగులో నంది శ్రీనివాస్ అనువదించగా కలెక్టర్ సత్పతి స్వయంగా ఆలపించారు. అభివృద్ధిపై చెరగని ముద్రకలెక్టర్ పమేలా సత్పతి వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారు. 2019 డిసెంబర్‌లో వరంగల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్పతి నగరాభివృద్ధిపై చెరగని ముద్ర వేశారు. 2015లో ఐఏఎస్ పూర్తి చేసుకున్న పమేలా భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా నియమితులయ్యారు. అక్కడ ఆమె 19 నెలలు పనిచేసి 3నెలలపాటు భద్రాచలం ఈఓగా కూడా కొనసాగడం గమనార్హం. ఆ తర్వాత 11 నెలలు భూసేకరణ శాఖలో పనిచేశా రు. అనంతరం యాదాద్రి కలెక్టర్‌గా నియమితులై 2023లో కరీంనగర్ కలెక్టర్‌గా చేరారుకుటుంబ నేపథ్యపమేలా సత్పతి ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లాలోని సునాబెడాలో పుట్టి పెరిగారు. ఆమె డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆఫీసర్ ఆర్కే సత్పతి కూతురు. తన తల్లి నుంచి స్ఫూర్తిని పొంది ఉన్నత చదువులు చదవాలని నిర్ణయించుకున్నారు. వృత్తిరీత్యా డాక్టర్‌గా ఉంటూ ఉమ్మడి కుటుంబంలో జీవిస్తున్న దీపాంకర్‌ను ఆమె పెళ్లి చేసుకున్నారు. కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పూర్తి చేసిన తర్వాత ఆమె ఇన్ఫోసిస్ లో మొదటి క్యాంపస్ ప్లేస్మెంట్ సాధించింది. బల్మూరి విజయ సింహారావు, కరీంనగర్, విజయక్రాంకఠినమైన పాఠ్యాంశం నేర్పించేందుకే ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమాన్ని ప్రారంభించాం. జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన నిర్వహిస్తున్నాం. విద్యార్థులచేత పాఠాలు చదివించడం, స్పష్టంగా, అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పడం, ప్రతి విద్యార్థి నోట్ బుక్‌లో రాతను మెరుగుపర్చడం, బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠిన పాఠాన్ని ఎంచుకుని చదివిస్తున్నాం. పాఠశాల సందర్శనలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించే అంశంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం.

# అమ్మలకు సలాం!



రంగం ఏదైనా పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. మగాళ్లకే పరిమితం అనుకున్న అనేక రంగాల్లో సత్తా చాటుతున్నారు. నిర్మాణరంగంలో మన తల్లుల కృషి అనిర్వచనీయం. ఈరోజు మదర్స్‌డే సందర్భంగా నిర్మాణరంగంలో విజయాలు అందుకున్న మన అమ్మలకు సలాం.. భారతదేశ నిర్మాణ రంగం వ్యవసాయం తర్వాత ఉపాధి కల్పనలో రెండో స్థానంలో ఉన్నది. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఇదీ ఒకటి. ఈ రంగం భారతదేశ జీడీపీ పెరుగుదలకు కూడా గణనీయంగా దోహదపడుతుంది. అయితే, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, నిర్మాణ పరిశ్రమలు పురుషాధిపత్యంలో ఉన్నాయని మనకు తెలిసిందే. అయితే కాలక్రమేణా మహిళా ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, సివిల్ ఇంజినీర్ల సంఖ్య కూడా బాగా పెరుగుతున్నది.

**చిత్ర విశ్వనాథ్**

చిత్ర విశ్వనాథ్ నైజీరియా నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా, అహ్మదాబాద్‌లోని సీఈపీటీ విశ్వ విద్యాలయం నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డిగ్రీని పొందారు. పర్యావరణ అనుకూల నిర్మాణాలు, డిజైన్‌లు చేయడంలో ఈమె దిట్ట.

**బృందా సోమయ**

బృందా సోమయ ముంబై విశ్వవిద్యాలయంలోని సర్‌జేజే కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డిగ్రీని అందుకున్నారు. ఈమె 40 సంవత్సరాల వ్యవధిలో 200కి పైగా ప్రాజెక్టులను నిర్మించారు. ప్రస్తుతం విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2004లో ముంబైలోని సెయింట్ థామస్ కెథడ్రల్ పునరుద్ధరణకుగానూ ఆమెకు యునెస్కో ఆసియా హెరిటేజ్ అవార్డు లభించింది. 2007లో వీనర్‌బెర్గర్ గోల్డెన్ ఆర్కిటెక్ట్ అవార్డు అందుకున్నారు.

**శిముల్ జావేరి కద్రి**

శిముల్ జావేరి కద్రి ముంబైలోని అకాడమీ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి ఆర్కిటెక్చర్ డిగ్రీ పట్టాను పొందారు. మిచిగావ్ విశ్వవిద్యాలయం నుంచి అర్బన్ ప్లానింగ్ పట్టా పొందారు. ఈమె డిజైన్లలో ప్రకృతికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అలాగే భారతీయ సంస్కృతిని ప్రతిబింబిచేలా కూడా ఉంటాయి. శిముల్ జావేరి కద్రి వరల్డ్ ఆర్కిటెక్చర్ ఫెస్టివల్ ప్రైజ్ 2012, ఫ్యూచరార్క్ గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2012, ప్రిక్స్ వెర్సైల్లెస్ అవార్డు 2016, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ నుంచి పలు అవార్డులు పొందారు.

**అభా నారాయణ్ లంబా**

అభా నారాయణ్ లంబా భారతీయ పురాతన కట్టడాల పరిరక్షణకు పనిచేస్తున్నారు. ఆమె న్యూ ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి ఆర్కిటెక్చరల్ కన్జర్వేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. ఆర్కిటెక్చరల్ కన్జర్వేషన్, బిల్డింగ్ రిస్టోరేషన్, మ్యూజియం డిజైన్‌లో ఈమెకు ప్రావీణ్యం ఉన్నది. అజంతా గుహలు, గోల్కొండ కోట, మహాబోధి దేవాలయం వంటి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల పరిరక్షణకు కృషి చేస్తుంది.

**సోనాలి రస్తోగి**

సోనాలి లండన్‌లోని ఆర్కిటెక్చరల్ అసోసియేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఈమె తన భర్తతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీసు సముదాయమైన సూరత్ డైమండ్ బోర్స్‌ను నిర్మించారు. 67 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాలను నిర్మించారు. అత్యాధునిక హంగులతో ఈ భవనాలను తీర్చిదిద్దారు.

**అనుపమ కుండూ**

అనుపమ కుండూ 1967లో పూణెలో జన్మించారు. ఆమె 1989లో ముంబై విశ్వవిద్యాలయంలోని సర్ జేజే కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి డిగ్రీ అందుకున్నారు. పునర్వినియోగం, సస్టైనబుల్ పద్ధతుల్లో ఈమె అనేక నిర్మాణాలు చేపట్టారు. 2021లో చార్లెస్ జెంక్స్ అవార్డు, ఆర్కిటెక్చర్‌లో టెక్నాలజీ కోసం అగస్టే పెరెట్ అవార్డులు అందుకున్నారు.

**ఐశ్వర్య టిప్నిస్**

2003లో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి ఆర్కిటెక్చర్ డిగ్రీ పూర్తి చేసిన ఐశ్వర్య, వారసత్వ నిర్మాణాల పరిరక్షణ చేస్తుంటారు. కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్‌గా చందర్‌నాగోర్ పట్టణంలో తాను చేపట్టిన పునరుద్ధరణ ప్రాజెక్ట్ ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది. చందర్‌నాగోర్‌లో ఫ్రెంచ్ వారసత్వ నిర్మాణాల పరిరక్షణకు ఆమె చేసిన కృషికిగాను.. ఫ్రెంచ్ ప్రభుత్వం ఆమెకు చెవాలియర్ డి ఎల్‌ఆర్డ్రెడెస్ ఆర్ట్స్ ఎట్‌డెస్ లెట్రెస్‌ను ప్రధానం చేసింది.

# ఈ బుడతలు.. కోటీశ్వరులు!

ప్రపంచవ్యాప్తంగా చిన్నారులకు యూట్యూబ్ పెద్ద కాలక్షేపం. అందులో కొత్తకొత్త టాయ్ రివ్యూల దగ్గర నుంచి అనేక సరదా కార్యక్రమాల వరకూ.. అన్నీ వచ్చేస్తుంటాయి. అయితే ఇదే ట్రెండ్ మరికొందరు పిల్లలకు భారీ ఆదాయం తెచ్చిపెడుతున్నది. వయసుకు మించి సంపాదనకు అద్భుత మార్గంగా నిలిచింది. సాంకేతికత, సృజనాత్మకతను అందిపుచ్చుకున్న పెద్దలు.. వారి పిల్లలు ఇప్పుడీ యూట్యూబ్ వీడియోలు సృష్టించే పనిలో తెగ బిజీ అయ్యారు. ఇప్పటికే అనేక ఛానెళ్లతో పాపులారిటీ సంపాదించి.. కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు.యూట్యూబ్‌తో బుడతలకు ఎక్కడలేని స్టార్‌డమ్ వచ్చేసింది. సెలబ్రిటీ అనే పదానికి అర్థం తెలియని చిన్న వయసులోనే యూట్యూబ్ స్టార్లుగా మారిపోయారు. వారిలో కొందరి సంపాదన చూస్తే కళ్లు బైర్లు కమ్మడం ఖాయం. కేవలం యూట్యూబ్ ద్వారా కోట్లలో వార్షికాదాయాన్ని పొందుతూ బుల్లి బిలియనీర్లుగా మారిన చిన్నారులు ఎంతోమంది ఉన్నారు. చురుకైన వారి హావభావాలు.. కెమెరా ముందు ధైర్యంగా మాట్లాడే తత్వం.. సందర్భోచిత హాస్యం.. ఈ లక్షణాలే వారి విజయానికి పునాదులుగా మారాయి. వాటిపై తమ యూట్యూబ్ ప్రపంచాన్ని సృష్టించుకున్న బుడతలు వీరంతా..మై మిస్ ఆనందపదకొండేళ్ల అనంత్యాకు నాలుగేళ్లకే యూట్యూబ్ పరిచయం అయింది. తన బంధువు శ్రుతి ఖాళీ సమయంలో చిన్న చిన్న వీడియోలు తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసేది. ఒకసారి అనంత్యాపై కూడా సరదాగా వీడియో తీసి పోస్టు చేసింది. అలా కొన్ని వీడియోలలో శ్రుతితో కలిసి కనిపించింది అనంత్యా. ఈ చిన్నారిలో నటించే ప్రతిభ ఉందని.. అది యూట్యూబ్‌కు పనికొస్తుందనిపించింది శ్రుతికిఆమె కోసం 'మై మిస్ ఆనంద్' పేరుతో యూట్యూబ్ ఛానెల్ మొదలుపెట్టింది. అది కేవలం అనంత్యా కోసమే. ఈ ఛానెల్‌ను అనంత్యా తన స్వశక్తితో ముందుకు తీసుకెళ్తున్నది. అందరి పిల్లల్లాగే స్కూలుకి వెళుతుంది. శనివారం షూటింగ్‌కు హాజరవుతుంది. ఆదివారం ఆడుకోవడం తప్ప ఏ పని పెట్టుకోదు. వారానికి ఒక వీడియోను అప్‌లోడ్ చేస్తుంది. స్క్రిప్ట్ వర్క్, ఎడిటింగ్ అన్నీ తల్లే చూసుకుంటుంది.ఒక వీడియోకు సంబంధించిన షూటింగ్ ఎనిమిది గంటల్లో పూర్తి చేస్తుంది. ఇప్పుడు ఆమె ఛానెల్‌కు కోటి పది లక్షల మందికి పైగానే సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇప్పటికే సిల్వర్, గోల్డెన్, డైమండ్ బటన్లను కూడా యూట్యూబ్ నుంచి అందుకుంది. యూట్యూబ్ ఛానెల్ ద్వారా నెలకు లక్షల రూపాయలను సంపాదిస్తుంది.లైక్ నాస్త్యాఈ పాప అసలు పేరు అనస్తీషియా. చాలా వెరైటీ పేరు కదా. కానీ యూట్యూబ్ ప్రపంచానికి మాత్రం నాస్త్యాగానే పరిచయం. కొన్ని దేశాల్లో ముద్దుగా స్టేసీ అని పిలుస్తారు. పుట్టినప్పుడు వైద్యులు అనస్తీషియాకు సెరెబ్రల్ పాల్సీ ఉందని చెప్పారు. తల్లిదండ్రులు చిన్నప్పట్నించి ఆ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. ఆ వైద్యం తాలూకు వివరాలను, ఆమె రోజువారీ జీవితాన్ని వీడియోలుగా చిత్రీకరించేవారుఅలా ఆ చిన్నారికి కెమెరా అలవాటైంది. ఆ వీడియోలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసేవారు. అవి చాలా మందికి నచ్చాయి. దాంతో 'లైక్ నాస్త్యా' పేరుతో కొత్త ఛానెల్ ప్రారంభించారు. ఈ ఛానెల్‌కు ఇప్పుడు ఏడు కోట్ల మంది సబ్ స్క్రైబర్లున్నారు. అనస్తీషియా తల్లిదండ్రులు ఉద్యోగాలను వదులుకుని పూర్తి స్థాయిలో యూట్యూబ్ వీడియోలే చేస్తున్నారు. అనస్తీషియా పేరుతో దాదాపు ఆరేడు ఛానెళ్లు ఉన్నాయి.అమ్మాయి వీడియోలను చూస్తే ఆమె 'సెరెబ్రల్ పాల్సీ'తో బాధపడుతున్న చిన్నారిలా అనిపించదు. యూట్యూబ్ క్రియేటర్లలో అతి వేగంగా ఎదుగుతున్న యూట్యూబర్‌గా అనస్తీషియాను గుర్తించింది 'ఫోర్బ్స్' పత్రిక. యూట్యూబ్ ద్వారా ఈ చిన్నారి ఏడాదికి దాదాపు 18 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్టు అంచనా. అంటే మన రూపాయల్లో రూ.131 కోట్లన్న మాట. అనస్తీసియాది రష్యా. యూట్యూబ్‌లో విజయం వరించాక వారు అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడ్డారు. సమ్రీన్ అలీ..సమ్రీన్ పెట్టి పెరిగిందంతా ఢిల్లీయే. యూట్యూబ్ మీద ఆసక్తితో తన పేరు మీదే ఖాతా తెరిచింది. మొదటి వీడియో అప్‌లోడ్ చేసినా పెద్దగా ఎవరూ చూడలేదు. రెండో వీడియో మాత్రం కొన్ని వేలమంది తిలకించడంతో గుర్తింపు వచ్చింది. అప్పటి నుంచి అదో అలవాటుగా మార్చుకుంది. తరచూ వీడియోలు చేయకపోయినా వారానికో, నెలకో ఒక వీడియో అప్‌లోడ్ చేసేది. ఆమె చేసిన వీడియోలన్నీ కామెడీ స్కిట్లేకాసేపు నవ్వుకునేట్లు ఉంటాయి. నటన మీద ఆసక్తి ఉండటంతో యూట్యూబ్ ఛానెల్ ద్వారా తన ప్రతిభను ప్రపంచానికి చూపించడం మొదలుపెట్టింది. కొన్ని నెలలకు సబ్‌స్క్రైబర్లు లక్ష దాటడంతో ఆమెకు మరింత ఆసక్తి పెరిగింది. తరచూ వీడియోలు అప్‌లోడ్ చేయడం మొదలుపెట్టింది. ప్రస్తుతం సమ్రీన్ అలీ యూట్యూబ్ ఛానెల్‌కు 33 లక్షల మందికి పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారుఆమె అప్‌లోడ్ చేసిన ఒక వీడియో 'ద ఇండియన్ సాంతా' అనే వీడియోను రెండు కోట్లమందికి పైగా వీక్షించారు. యూట్యూబ్ ద్వారా సమ్రీన్ నెలకు ఎనిమిది లక్షల రూపాయల నుంచి ముప్పు లక్షల రూపాయల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తున్నది. ఇంత చిన్న వయసులో కోటీశ్వరురాలు అయింది. పేరెంట్స్‌కు సూచనలు యూట్యూబ్ ఛానెల్‌లో కనిపించేది, నడిపేది పిల్లలే అయినా పర్యవేక్షణ మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉండాలి. యూట్యూబ్ నియమం ప్రకారం పదమూడేళ్ల కన్నా తక్కువ వయసున్న పిల్లలు ఛానెల్ క్రియేట్ చేయడానికి అర్హులు కారు. కనుక తక్కువ వయసున్న పిల్లల కోసం తల్లిదండ్రులు తమ మెయిల్ ఐడీతోనే ఛానెల్ ప్రారంభించాలి. ఛానెల్ హిట్ అయినా, అవ్వకపోయినా పూర్తి బాధ్యతను పిల్లల మీద వదిలి పెట్టవద్దు. మీ నియంత్రణలోనే పిల్లలు వీడియోలు అప్‌లోడ్ చేయడం వంటివి చేసేలా చూసుకోవాలి కామెంట్ సెక్షన్‌పై పర్యవేక్షణ చాలా అవసరం. ట్రోలింగ్, బుల్లీయింగ్ వంటివి పిల్లలపై చాలా ప్రభావం చూపిస్తాయి. అవసరం లేదనుకుంటే ఎవరూ ఎలాంటి కామెంట్లు చేయకుండా ఆ సెక్షన్‌ను క్లోజ్ చేయాలి. యూట్యూబ్ నుంచి వచ్చే డబ్బుల గురించి వారి దగ్గర ఎక్కువగా ప్రస్తావించవద్దు. అది కేవలం సరదా వ్యాపకంగానే పరిగణించేట్టు చూసుకోవాలి. యూట్యూబ్ ఛానెల్ పెట్టాక మీ పిల్లాడిలో వస్తున్న మార్పులు మాత్రం ఎప్పటికప్పుడు గుర్తిస్తూ ఉండాలి. అవి కచ్చితంగా సానుకూలమైనవి అయితేనే ఛానెల్‌ను కొనసాగించాలి.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 9 నవంబర్ 2025 పేజీ :5


### జన్ మన్ హౌసింగ్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన

# లక్ష రూపాయలు తక్షణమే చెల్లించాలి

**(చింతపల్లి) నవంబర్ 08(మనసులోమాట):** 11రకాల అభివృద్ధి పనులు పి వి టి జి గ్రామాల్లో పూర్తిస్థాయిలో అమలు చేయాలి.ఈనెల 10న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా జయప్రదం చేయండి– ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో పీఎం జన్మన్ హౌసింగ్ బకాయి బిల్లులు పివిటీజి హౌసింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు బిల్లులు వెంటనే చెల్లించాలని టీవీ టీజీ గ్రామాల్లో 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.చింతపల్లి గిరిజన ఉద్యోగుల భవనంలో ఆదివాసి గిరిజన సంఘం చింతపల్లి , జికె వీధి మండలాల విస్తృత సమావేశం కొర్రా బాలయ్య అధ్యక్షతన జరిగింది ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ ఆదివాసీప్రాంతంలో వెనక బడిన పి వి టీ జి గ్రామాలకు అన్ని రకాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొనివచ్చిన



పీఎం జన్ మన్ పథకంలో భాగంగా ఇల్లు లేని పివిటీజి కుటుంబలకు ఒక్కో ఇల్లు నిర్మాణానికి 2.39 లక్షల యూనిట్ ధరతో ఇల్లు మంజూరు చేశారని ఆదివాసీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూనిట్ ధర ఇల్లు నిర్మాణానికి పెరిగిన సిమ్మెంటు, రాడ్లు, ఇసుక ధరలకు ఏ మాత్రం సరిపోడం లేదదని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇల్లు నిర్మాణానికి లక్ష రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించి జీవో విడుదల చేసింది,జీవో విడుదల చేసి నెలలు కావస్తున్న ఇల్లు నిర్మాణాం చేసిన లబ్ధిదారులకు ఏ ఒక్కరికి పెంచిన డబ్బులు జమ చేయ లేదని, ప్రధాన మంత్రి జన్ మన్ యోజన లో గిరిజన పీవీటీజి గ్రామాలకు 11రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఈ పథకం తెచ్చాము అని ప్రకటిస్తూ, గ్రామ స్థాయిలో ఇల్లులు తప్ప మిగిలిన 11 రకాల అభివృద్ధి కార్యక్రమాల ఊసే లేదు, పీవీటీజి గ్రామాల్లో అనుసంధాన రోడ్డు ,సీసీ రోడ్డు డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, సామాజిక భవనాలు, చెక్ డ్యామ్, అంగన్వాడీ భవనాలు, పోడు భూమి పట్టాలు పంపిణీ మొదలైన అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉంది.కాని ఏ ఒక్క గ్రామానికి మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన దాఖలాలు లేవని పీఎం జన్మన్ పథకంలో ప్రకటించిన విదంగా పీవీటీజి గ్రామాలకు మిగిలిన 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు ఇల్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళ ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ చింతపల్లి మండల కార్యదర్శి సాగిన చిరంజీవి జీకే వీధి మండల కార్యదర్శి ముర్ల చంటిబాబు మండల నాయకులు సింహాచలం రాంబాబు దావిదు లక్ష్మయ రామచంద్ర మహేష్ కృష్ణ రమేష్ జగన్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి లైబ్రేరియన్ ను నియమించాలి



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 8:** కోటవురట్ల గ్రంథాలయానికి లైబ్రేరియన్ ను నియమించాలని పాఠకులు కోరుతున్నారు. మూడేళ్ల కిందట స్థానిక గ్రంథాలయ అధికారికి బదిలీ కావడంతో అప్పటినుంచి పోస్ట్ ఖాళీగా ఉంది. మండలంలో పాములవాక గ్రామీణ గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు ప్రస్తుతం కోటవురట్ల గ్రంథాలయ అధికారి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఈయన వారంలో రెండు రోజులు మాత్రమే కోటవురట్ల గ్రంథాలయంలో అందుబాటులో ఉంటారు.ఆయన ఉన్నప్పుడే గ్రంథాలయంలో పుస్తకాల విభాగం అందుబాటులో ఉంటుంది. మిగిలిన రోజులు మూసి ఉంటుంది దీంతో వివిధ పోటీ పరీక్షలకు వెళ్లే అభ్యర్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. కోటవురట్ల గ్రంథాలయానికి పూర్తిస్థాయి అధికారులు నియమించాలని పాఠకులు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.


## న్యాయ సేవలపై విద్యార్థులకు పోటీలు

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 8:** విజయనగరంలో బాబామెట్టలోని గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు మరియు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ని నిర్వహించడం జరిగింది. ఉచిత న్యాయ సహాయము మరియు లోక్అదాలతో సంబంధించి వ్యాస రచన పోటీలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాయ సేవల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు న్యాయ సేవలు పట్ల లోక్ అదాలత్ పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతుల్ని అందజేశారు చిన్న దశలోనే భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు జాతీయ న్యాయ సేవల దినోత్సవం లో భాగంగా విజయనగరం నగరంలో ఉన్న అన్ని స్కూళ్లలో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ని నిర్వహించడం




జరుగుతుందని మొదటి ద్వితీయ తృతీయ స్థానాల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి పి సత్యవతి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి రమణమ్మ ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అత్తను కుర్చీకి కట్టి పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘరానా కోడలు



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 08:** అత్తను కుర్చీకి తాళ్లతో కట్టి ఒంటిపై పెట్రోల్ పోసి ఓ కోడలు అత్యంత దారుణంగా హత్యకు పాల్పడింది. ఈ సంఘటన విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, అప్పన్నపాలెం గ్రామంలో జరిగింది. స్థానిక వర్షిని అపార్ట్మెంట్లో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఇతను పురోహిత్యం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. సుబ్రహ్మణ్యం తల్లి జయంతి కనకమహాలక్ష్మీ, భార్య లలితాదేవి, కుమార్తె జయంతి, కుమారుడు శ్రీనారాయణతో కలిసి ఉంటున్నారు. తనపై భర్తకు లేనిపోని మాటలు చెబుతోందని అత్త జయంతి కనకమహాలక్ష్మీపై చాలాకాలంగా కోడలు లలితాదేవి కోపం పెంచుకుంది. దీంతో ఇంట్లో భర్త లేని సమయం చూసి తన కూతుర్ని నాన్నమ్మ తో దొంగాట ఆడుకోమని చెప్పి, అత్త చేతులను కుర్చీకి తాళ్లతో కట్టి ముఖంపై గుడ్డ వేసింది. అత్త తన మనవరాలతో ఆట్లాడుకుంటున్నట్లు చిత్రీకరించింది. కొంత సమయం పోయిన తర్వాత కోడలు లలితా దేవి అత్తపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఇంట్లో దేవుడు వద్ద ఉన్న దీపం అత్తపై పడి కాలిపోయిందని చుట్టుపక్కల వాళ్ళకి చెప్పింది. విషయం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ఈ కేసును మొదట ప్రమాదంగానే భావించారు. ఆ తర్వాత కుర్చీని పరిశీలించగా, కుర్చీకి రెండువైపులా తాళ్ళతో కట్టి ఉన్న దృశ్యం కంటపడింది. దీంతో పోలీసులు తమదైన శైలిలో కోడలు లలితా దేవిని విచారించగా జరిగిన విషయాన్ని ఆమె పోలీసుల వద్ద ఒప్పుకుంది. పెందుర్తి పోలీసులు ఈ కేసును హత్యగా నమోదు చేసి లలితకుమారిని అదుపులోకి తీసుకున్నారు.

## తిమ్మాపురం బిసి కాలనీ రోడ్డుకు శంఖుస్థాపన



**ఎస్. రాయవరం, నవంబర్ 8,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం బిసి కాలనీలో సుమారు రూ. 10 లక్షల తో నిర్మించనున్న రోడ్డు పనులుకు శనివారం స్థానిక ఎంపిపి వెంకటలక్ష్మి శంఖుస్థాపన చేసారు. 10 లక్షల రూపాయలు మండల పరిషత్ నిధులు తో విశ్వబ్రహ్మణ కాలనీలో ఈ రోడ్డు నిర్మాణం చేపట్ట నున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జెడ్పీటిసి సభ్యురాలు కాకరదేవి,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బోలిశెట్టి గోవిందరావు, మండల టిడిపిఐధ్యక్షుడు అబద్దం, కోరుప్రోలు పిఎసి ఎస్ చైర్మన్ గురైరరామకృష్ణ, జనసేన అధ్యక్షుడు శివ, టిడిపినేతలు నర్సింహామూర్తి, అప్పలకొండ, గోవిందు, అప్పలరాజు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల10న పైడితల్లిఅమ్మవారి బాలాలయంలో కళాప్రకర్షణ

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 8:** ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్యద్కెవం శ్రీపైడితల్లిఅమ్మవారి (చదురుగుడి)ఆలయం విస్తరణపనులలోభాగంగా ప్రక్కనగల స్థలంలో దేవస్థానం బాలాలయం నిర్మించినట్లు దేవస్థానం సహాయకమీషనరు మరియు కార్య నిర్వాహణాధికారి ఒకప్రటనద్వారా తెలిపారు. ఈనెల10న ఉదయం 11–53నిమిషాలకు దేవాలయ వైదిక సిబ్బందిచే కళాప్రకర్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా అమ్మవారిచదురుగుడినందు ఉదయం ఎనిమిది గంటల నుండిఒంటిగంటవరకు భక్తులకుఅమ్మవారిదర్శనం నిలిపివేస్తున్నట్లుతెలిపారు.బాలాలయంలోకళాప్రకర్షణ అనంతరం భక్తులకు పైడితల్లి అమ్మవారి దర్శనం కల్పించేఏర్పాట్లుచేస్తున్నారు.ప్రధాన ఆలయం పనులు పూర్తిఅయేవరకు ప్రధాన ఆలయంలో దర్శనములు ఉండవు.శ్రీపైడితల్లిఅమ్మవారి ఆలయం వనంగుడిలో యధావిధిగా కార్యక్రమాలుజరుగుతాయని ఇఓ.తెలిపారు.

## వందేమాతరం మన గర్వగీతం





**గూడెం/ సీలేరు నవంబర్ 08:** ఈ రోజు జీ కే వీధి మండలం వంచుల పంచాయితీ మురగడపల్లి గ్రామంలో వందేమాతం మన గర్వగీతం, మన ఆత్మగీతం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వాతంత్రియ ఉద్యమానికి ప్రేరణగా నిలిసిన వందేమాతరం గీతం 150వ వసంతాలు పూర్తి చేసున్న శుభ సందర్భంగా స్కూల్ పిల్లలు మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు కూటమి జనసేన నాయకులు గుండ్ల రఘువంశీ పాంగి శ్రీను కూడా మధు బూడిద విజయకుమారి పిసా అధ్యక్షులు గబ్రియేలు సెక్రెటరీ శివ సచివాలయం సిబ్బంది వైసీపీ నాయకులు పాల్గొని ఆలపించిడం వందేమాతరం గేయం నీ ఆలపించడం జరిగినద

## స్టూడెంట్ ఎమ్మెల్యేగా స్నేహ ఎంపిక




**నాతవరం, నవంబర్8( మనసులో మాట):** నర్సీపట్నం నియోజకవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా నాతవరం మండలం చమ్మ చింత హైస్కూల్లో పదో తరగతి విద్యార్థిని స్నేహ ఎంపికయ్యింది. ఈనెల 26న అమరావతిలో జరగబోయే స్టూడెంట్స్ అసెంబ్లీ సమావేశంలో స్నేహ నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించబోతుంది. ఈ సందర్భంగా హెచ్ఎం కెఎస్ఆర్.ప్రసాద్, గైడ్ ఉపాధ్యాయులు అప్పన్న, రాంబాబు, స్కూల్ ఛైర్మన్ అప్పారావు విద్యార్థినిని అభినందించారు. నియోజవర్గ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపిక అవడం మాకు ఎంత ఆనందంగా ఉందని స్కూల్ కి సంబంధించిన టీచర్స్ విద్యార్థులు చెప్పారు నర్సీపట్నం నియోజకవర్గం లో మారుమూల గ్రామం నుండి ఎంపిక అవడం మాకు చాలా ఆనందంగా ఉందని నియోజకవర్గ ఎమ్మెల్యే అయినట్టు ఉందని తెలియజేశారు

## విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 8:** జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపర కష్టాలు...ఆర్థిక ఇబ్బందులు, వారి అనారోగ్య సమస్యలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వారి సంక్షేమానికి కృషిచేయాలని భావించి విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని నూతన అధ్యక్షుడిగా లింగాల నరసింగరావు, ప్రధాన కార్యదర్శిగా వేదుల సత్యనారాయణ తెలిపారు. గత నలభై ఏళ్ళుగా వివిధ పత్రికల్లో పనిచేసి అపారమైన అనుభవాన్ని సంపాదించిన ఇరువురు జర్నలిస్టుల ద్కెనందిన జీవితాల పట్ల ఒక అవగాహన కల్గివున్నారు. ఈ దశలో ఏపియూడబ్ల్యూజే కు అనుబంధంగా విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఎవరికి ఏవిధమైన ఇబ్బందులు వచ్చినా వెంటనే సంఘాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా బట్టు దేవిడ్ రాజు, సంయుక్త కార్యదర్శి ఎం.



రవికుమార్, కోశాధికారిగా ప్రత్తిపాటి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా సునీతా రెడ్డి, విజయలక్ష్మి ఎన్నికయ్యారు.

## సిఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల



**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 08**బీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 3,55,013 లక్షల రూపాయల చెక్కులను ఏడుగురు లబ్దిదారుల కుటుంబ సభ్యులకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పంపిణీ చేసారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం చేయించుకుని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వర్తించని బాధిత కుటుంబాలకు సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో శనివారం చెక్కులను ఎమ్మెల్యే అందచేసారు. కొలచిన మాణిక్యాంబ 60 వేలు, సాలాపు రాజు 40 వేలు, గోకాడ రాజబాబు 60 వేలు, నెక్కిలా పైడికొండ 39 వేల 786 బంధం శివలక్ష్మి 20 వేలు, ఇచ్ఛిపురపు పెంటం నాయుడు 20 వేల 227 రూపాయలు, రాయవరపు సూరిబాబు1.15 లక్షల చెక్కులను పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, బొడ్డపు శ్రీనివాసరావు, కరక దేవుడు,సబ్బవరం మండలం టీడీపీ సీనియర్ నాయకులు మిడతాన మహాలక్ష్మి నాయుడు, సీనియర్ నాయకులు ఇందల రమణ, మాజీ జడ్పిటిసి సభ్యులు రంగలి దేవుడు బాబు ,వార్డు అధ్యక్షులు సేనాపతి శేఖర్, పిన్నింటి పార్వతి, కంచిపాటి మధు, పెందుర్తి ఏ ఎమ్ సి డైరెక్టర్ ఆర్ఎస్ నాయుడు, లక్కీ గోవింద్ , ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, సుందరపు శ్రీనివాసరావు, అప్పల రాజు,తనకాల శ్రీనివాసరావు, మోటూరు చైతన్య, రాపర్తి కిషోర్, పల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు నరసింహ మూర్తి, కర్రీ శివ తదితరులు పాల్గొన్నారు

## వేంకటాద్రిపై శ్రీనివాసునికి సహస్రనామార్చన

**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 08:** ఉత్తరాంధ్ర తిరుపతిగా భాషిల్లుతున్న పెందుర్తి వేంకటాద్రిపై శ్రీనివాసునికి శనివారం సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ, దీపోస్తవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రదానార్చకులు మహర్తి రామానాజాచార్యులు ఆద్వర్యంలో అర్చకులు ముందుగా స్వామివారికి మేల్కొలిపి, సుప్రభాత సేవ, తోమాల సేవ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, అందరికి ఉచిత ప్రసాద వితరణ చేసారు. కొండ దిగువ నుండి స్వామి సన్నిధి వరకు ఉచిత వాహన సదుపాయం కల్పించారు. జీవీఎంసీ మేయర్ పీలా



శ్రీనివాసరావు తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.

## సబ్బవరం సాయి నగర్ కాలనీ లో వివాహిత అనుమానాస్పద మృతి



**సబ్బవరం , నవంబర్ 8, ( మనసులో మాట ) :** సబ్బవరం మండల కేంద్రంలో గల సాయి నగర్ కాలనీలో శనివారం తెల్లవారుజామున ఓ వివాహిత అనుమానాస్పదస్థితిలో మృతి చెందిందు.ఈ సంఘటనకు సంబంధించి సబ్బవరం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామచంద్రరావు మీడియాకు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. సబ్బవరం సాయి నగర్ కళాకారుల కాలనీలో నివాసం ఉంటున్న పితాన స్వాతి (29), భర్త చిరంజీవితో కలిసి నివాసం ఉంటున్నారు. వీరిద్దరికీ కార్తీక్, మోక్షత్, అనే ఇద్దరు మా పిల్లలు ఉన్నారు. మృతురాలు స్వాతి, వివాహాది శుభకార్యాలకు బ్యూటీషియన్ మేకప్ లు చేసి సంపాదిస్తుండగా, భర్త చిరంజీవి విశాఖ మధురవాడలో గ్యాస్ డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు. ఇటీవల స్వాతి ప్రవర్తనపై అనుమానం వచ్చిన భర్త, అక్రమ సంబంధాలపై నిలదీయడంతో, ఇద్దరి మధ్య వేదాలు తలెత్తేయని, ఈ విషయం మృతురాలు తల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ లోగానే కలత చెందిన స్వాతి, శుక్రవారం రాత్రి పడకగదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త తెల్లవారి స్వాతి రూమ్ లోకి చూసేసరికి మెడకురి బిగించుకుని మృతి చెందినట్లు గుర్తించారని, వెంటనే తమ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడంతో, హుటాహుటిన వెంకటనా స్థలానికి చేరుకుని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, శవ పంచనామా నిర్వహించి అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని, అనుమానాస్పద మృతి ఐ.పి.సి 174 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామచంద్రరావు వివరించారు.

## ఈనెల 12వ తేదీ నుంచి నియోజక వర్గ ర్యాలీలు



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 8:** మెడికల్ కళాశాలల ప్రేవేటీకరణకు వ్యతిరేకంగా గత నెల 28వ తేదీన జరగవలసిన నియోజకవర్గాల, మండలాల, గ్రామాల ననిరరసన కార్యక్రమంలో వర్షాల కారణంగా వాయిదా పడగా ఆ కార్యక్రమాన్ని ఈనెల 12వ తేదీ నుంచి నిర్వహిస్తామని జిల్లా పరిషత్ చెయిర్‌మెన్ మరియు వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) తెలిపారు. శనివారం చిన్నశ్రీను రయిజింగ్ పేలస్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలను సీమకరించుకుని ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో 15 మెడికల్ కాలేజీలను ప్రేవేటీకరించవలన సామాన్యులకు వైద్య సేవలు దూరమవుతాయని... ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విద్య వైద్యం ప్రజల హక్కు" అను నినాదంతో ర్యాలీలు నిర్వహిస్తున్నామని అలాగే కోటి సంతకాల సేవకరణకు అనూహ్య స్పందన వస్తున్నాదని ఒక్కో నియోజకవర్గంలో లక్షల సంతకాలు పెడుతున్నారని చివరకి ప్రేవేటీకరణపై వారి పార్టీ వర్గాలే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. సూపర్ ఆసుపత్రులు వస్తే వైద్యం ఖరీదు అవుతుందనిఇ తతద్వారా పేదలకు వైద్యం దూరమౌతుందని అన్నారు. ఐదుకోట్ల మందికి వైద్యం అందాలన్నదే మా లక్ష్యమని తెలిపారు. గతంలోనే 17 వైద్య కళాశాలలకు అనుమతులు తీసుకున్నామని వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా ప్రేవేటీకరణ తగదని అన్నారు. ఇప్పటికే కెజిహెచ్, విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సదుపాయాలులేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, డయాలిసిస్‌లేక ఆక్సిజన్ మీద ప్రజల ప్రాణాలు ఫణంగా పెట్టవలసిన రావడం దారుణమన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులపై సరైన స్పందన లేదని...సమీక్షలు చేస్తే ఆయా ఆసుపత్రులలో ప్రభుత్వ నిర్లక్ష్యం తెలుస్తుందన్నారు. రోజులకు 10వేల రూపాయలతో డెయాలిసిస్ 45 రోజులు చేయించుకోవాలంటే ఎంత భారమో ఆలోచించాలని కోరారు. ఇదిలావుండగా కేంద్ర మంత్రి రామ్మోనహనరావు పదేపదే భోగాపురం పర్యటిస్తూ విమానాశ్రయ పనులు పై 80 శాతం...90శాతం పూర్తిచేశామని ప్రకటనలు ఇస్తున్నారని... అసలు దానికి 2వేల 350 ఎకరాల భూమిని సేకరించి ఇచ్చింది వైఎస్ఆర్ పాలనలోనేనని గుర్తుచేశారు. గ్రామస్థులకు రీహేబిటేషన్ ఇంకా కల్పించాల్సి ఉందని తెలిపారు. ఆ ప్రాజక్ట్ తప్ప రెండో ప్రాజక్ట్ తీసుకొచ్చారా?కనీసం అన్నదాతకు గన్నీ బేగ్ అందరికీ పంపిణీ చేయాలని కోరాం. దానికి కూడా ఇంకా దిక్కులేదు. సమావేశంలో ర్యాలీ పోస్టర్లు విడుదల చేశారు. పెక్యూర్‌మెంట్ బాగుతేదు. ఇలా పలు అంశాలపై ప్రస్తావించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## డిజిటల్ లైబ్రరీని పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు



**మాడుగుల నవంబర్ 8 (మనసులో మాట)**:మాడుగుల మండలంలోని జమాదేవిపేట గ్రామంలో శనివారం మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు. గ్రామంలోని కోసమాంబ రైతు డిపో సహకారంతో ఏర్పాటు చేసినఈ డిజిటల్ లైబ్రరీని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ అలాగే మాడుగులు బస్టాండ్లో ఆవరణలో ఎన్టీఆర్ రామారావు విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే స్థానికులు ఎన్నికలు అందరం కలిసి గట్టిగా మనోబ్యాధాలు లేకుండా కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాలని సూచించారుకార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దిపిల్లి జగ్గారావు. కింతలి పిఎసిఎస్ అధ్యక్షులు ఉండూరు దేవుడు. టిడిపి మండల అధ్యక్షులు నంధరపు సన్యాసిరావు. మండల కార్యదర్శి పుప్పాల రమేష్. మరియు ఎన్డీఏ నాయకులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మా ఊరి వెంకన్న సినిమా ఘన విజయం సాధించాలి

**మునగపాక, నవంబర్ 8, మనసులో మాట:**మాజి ఊరి వెంకన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పాల్గొన్నారు. యజ్ఞశ్రీ పిక్చర్స్ నిర్మాణ సారథ్యంలో, మునగపాక వాసులు వెలవలపల్లి కోటేశ్వర శర్మ నిర్మాతగా, డా. కోరుకొండ గోపీకృష్ణ దర్శకత్వంలో రూపొందిన "మా ఊరి వెంకన్న" చిత్రం ఈ నెల 14వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా మునగపాకలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, సినిమా యూనిట్ సభ్యులు పాల్గొనగా, పోస్టర్ ఆవిష్కరణ మరియు ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సాయికృష్ణ చిత్ర యూనిట్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ చిత్రం ద్వారా గ్రామానికి, దర్శకుడికి, నిర్మాతకు మంచి పేరు రావాలని కోరారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు ఉండాలి. ఆ భావనతోనే ఈ నెల 16వ తేదీ ఉదయం అనకాపల్లిలో మోర్నింగ్ షోకు సొంత నిధులతో 100 మందికి 'మా ఊరి వెంకన్న' సినిమాను చూపించనున్నాను" అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంవైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రాము, టిడిపి నేత దాడి ముసిలి నాయుడు, కాంగ్రేగులు జగ్గారావు, గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు, సినిమా నిర్మాత వెలవలపల్లి కోటేశ్వర శర్మ, దర్శకుడు కోరుకొండ గోపి చిత్ర యూనిట్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సినిమా యూనిట్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## డౌనూరు కేంద్రం గా కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చెయ్యాలి



**గూడెం/ సీలేరు నవంబర్ 08:( మనసు లో మాట):**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ లో 1 కాఫీ రైతుల కోసం ఎప్పటి నుండో ప్రపోజల్ వున్న కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ ను గత ప్రభుత్వం హయాంలో 5 కోట్ల రూపాయలు మంజూరు చేసి అప్పటి ఎంపీ మాధవి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మా చేతుల మీదుగా డౌనూరు లో కొంత భూమి కేటాయించి శంకు స్థాపన చెయ్యడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం మారిన తరువాత 2025 ఆగస్టు 9 న నర్సీపట్నంలో ప్రాంతంలో చెట్టి పాలెంలో ఇంటర్నల్ గా కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ ప్రకటించడం చాలా బాధకరం. గిరిజన రైతుల కు ప్రధాన ఆదాయం గా ఉన్న కాఫీ ఉత్పత్తి కోసం ఏర్పాటు చేసిన ప్రోసెసింగ్ యూనిట్ గిరిజన ప్రాంతము లోనే ఏర్పాటు చెయ్యాలి. ఇప్పుడు దాక మా గిరిజన ప్రాంతములో పండించిన పంటలకు సరైన మార్కెట్ సౌకర్యాము లేక మా గిరిజనులు అంతా దళారులు బారిన పడి మోస పోతున్నాము . దీనిని దృష్టిలో పెట్టి మా గిరిజనులు కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గిరిజన ప్రాంతములో ఈ యూనిట్ ను ఏర్పాటు చెయ్యాలి . కేవలం ఈ ప్రాంతంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల మైదాన ప్రాంతానికి తరలించి మీ కోసమే జీసిసి ద్వార కట్టిస్తున్నాం అని అధికారులు చెప్పడం గిరిజనులకు మోసం చెయ్యడమే జీసిసి కొనుగోలు చేస్తున్నది మా రైతులు వద్ద 5.5శాతం తేమ శాతం కాఫీ మాత్రమే కొనుగోలు చేస్తుంది అది అంత రైతు ఇంటి వద్ద కాఫీలు ఆరబెట్టిన కాఫీ అమ్ము తున్నారు దానికి జీసిసి ప్రత్యేకించి అరబెట్టవలసిన పనిలేదు . ఇంకా మా రైతులు మీద ప్రభుత్వానికి అంత ప్రేమ ఉంటే 2022లో ప్రారంభించి పనులు సగం అయ్యి వున్న 1000మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన చింత పల్లి పూర్వం డైలీ పారము పక్కన వున్న గోడౌన్ మరియు జి కె వీధి, మరియు జి.మడుగులో గల ఎకో పల్పింగ్ యూనిట్ లు సగం వరకు పని ముందు పనులు పూర్తి చేసి రైతులు అందరికీఅందుబాటులో తెచ్చి మంచిగిట్టుబాటు ధర కల్పించాలి. గత ఏడాది జీసిసి ఆర్గానిక్ కాఫీ కి 1 330రూపాయలు చెప్పి కేవలం చింత పల్లి మండలం గొందిపాకలు, పెదబరడ జి కె వీధి మండలం పెదవలస, గూడెం, లక్క వరపుపేట రైతులు వద్ద మాత్రమే కొనుగోలు చేసింది . మిగత రైతులు వద్ద కేవలం 250కి మాత్రమే కొనుగోలు చేసింది మిగత రైతులు కూడ అదే కాఫీ పండించారు అందరికీ కూడ 330ఇవ్వాలి. గిరిజన రైతులు పండించిన పంటలకు సంబంధించిన సంస్థలు ఏవైనా గిరిజన ప్రాంతములో ఏర్పాటు చెయ్యడము వల్ల ఈ ప్రాంత వాసులకు,నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుంది, మా గిరిజనులు ఉత్పత్తులు కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి సంస్థ గిరిజన ప్రాంతములో ఏర్పాటు చెయ్యాలి. ఇప్పుడు కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ నర్సీపట్నంలో రేపు పసుపు ప్రోసెసింగ్ యూనిట్ వడ్డాదిమా దుగులలో ఏర్పాటు చేస్తె మా గిరిజనులుకు ఉపాధి అవకాశాలు వుండవు కావున కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ డౌనూరు లో ఏర్పాటు చెయ్యాలి అంటు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక లేఖ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాయనున్నట్టగా ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## షఫీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెందుర్తి (మనసులో మాట) నవంబర్ 08:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఏపీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫివుల్లా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకుల సమక్షంలో షఫి కేకు కట్ చేసి అందరికీ ఆప్యాయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దొరల పాలనను అంతమొందించి ప్రజా పాలన ప్రారంభించిన రేవంత్ రెడ్డి ప్రజల కోసం విప్లవాత్మకమైన కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు బహుళ ప్రజాదరణ పొందాయని వెల్లడించారు. అలాగే హైడ్రా వ్యవస్థను నెలకొల్పి ఆక్రమణల తొలగింపు చర్యలు



సంచలనం సృష్టించాయని వెల్లడించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన రేవంత్ రెడ్డి ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణకు పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తోందన్నారు. అలాంటి సమర్థుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మరింత జన రంజకంగా పాలన సాగించాలని షఫీ ఆకాంక్షించారు.

## బండిమాంబ జాతర నేడు

ఎస్. రాయవరం/యలమంచిలి, నవంబర్ 8,మనసులో మాట:జిల్లా లో ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక శ్రీ బండిమాంబ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు స్థానిక ఉత్సవ కమిటీ చైర్మన్ రాజు తెలిపారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో వచ్చే మూడవ ఆదివారం రోజున అమ్మవారి జాతర నిర్వహించడం జరుగుతుందని, మొదటిఆదివారం నుండి అమ్మవారి ఉత్సవం ప్రారంభం అవుతుందన్నారు. అమ్మవారిని తెల్లవారుజామునుండి వివిధ ప్రాంతాలునుండి వచ్చే భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసారు. గ్రామం అంతా విద్యుత్ దీపాలుతో అలకరించారు. జాతరలో భాగంగా అమ్మవారి సారె ఊరేగింపు తోపాటు ప్రతిరోజూ ఘటాలుఊరేగింపు నిర్వహిస్తారు. జాతరలోభాగంగాఅమ్మవారి ఊరేగింపు నేలవేషాలుతో నిర్వహించటంతోపాటు సాయంత్రం ఆలయం వద్ద భారీ ఎత్తున బాణా సంచా వెలిగిస్తారు. గ్రామంలో పలుకూడలలు వద్ద సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అమ్మవారికి మొక్కులు సమర్పించేందుకుగాను గతంలో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులు తోపాటు గ్రామాంతరం వెళ్ళినవారంతా అమ్మ వారిని దర్శించుకునేందుకు రావటంవిశేషం. జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణతోపాటు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యలమంచిలి పోలీసులు బందో బస్తు ఏర్పాట్లు చేసారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

**హుకుంపేట నవంబర్ 8 (మనుసులో మాట):**అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శనివారం అల్లూరి జిల్లాలోని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు టి. మహేష్, కార్యదర్శి కె. కృష్ణారావు, సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు రూబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి సభ్యులతో కలిసి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రక్తదానం అనేది ప్రాణదానం. రక్త నిల్వలు లేక బాధపడుతున్న గర్భిణీలు, రోగులను రక్షించడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవి. ఆదివాసి విలేకరుల సంఘం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశిస్తున్నాను" అన్నారు. ఈ రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 20 మంది



సేవాభావంతో రక్తదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రక్తదాతలు, రెడ్ క్రాస్ సిబ్బంది, వివిధ పత్రికల సీనియర్ విలేకరులకు సన్మానం చేసి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం, అల్లూరి విలేకరుల సంక్షేమ సేవా సంఘం, జై భీమ్ సంఘం నాయకులు, మరియు స్థానిక ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించాలి



చీడికాడ, నవంబర్ 8, (మనసులో మాట) :గోవాడ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ను యాజమాన్యం వెంటనే ప్రారంభించాలని మండల కాపు కార్పొరేషన్ చైర్మన్ మాజీ మండల సర్పంచుల పోరం అధ్యక్షులు అడవి అగ్రహారం మాజీ సర్పంచ్ మై చర్ల చిలుకు (నానాజీ) డిమాండ్ చేశారు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పెండింగ్ చెరకు పేమెంట్లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే షుగర్ ఫ్యాక్టరీ కి మరమ్మతులు చేపట్టి క్రసింగ్ ను ప్రారంభించాలని కోరారు ఈ షుగర్ ఫ్యాక్టరీ పై మాడుగుల చోడవరం నియోజక వర్గాల్లో 8 మండలాలు సబ్బవరం అనకాపల్లి మండలాల్లో కొన్ని గ్రామాల్లో రైతులు ఆధారపడి చెరకను పండిస్తున్నారన్నారు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మూత పెడితే రైతులకు ఇబ్బందులు తప్పవు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి షుగర్ ఫ్యాక్టరీ రైతులు బకాయిలు చెల్లించి చెరకు క్రసింగ్ ప్రారంభించాలని నానాజీ కోరారు

### నాగులపల్లి శ్రీ పార్వతి సాంబమూర్తిల సూలాల
## మహోత్సవం జయప్రదం చేయండి

**మునగపాక, నవంబర్ 8, మనసులో మాట:**ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో జరగనున్న శ్రీ పార్వతి సాంబ మూర్తుల శూలముల మహోత్సవం పోస్టర్లను ఆవిష్కరణ చేసిన శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ శ్రీ సుందరపు వెంకట సతీష్ . పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. నాగులపల్లి లో కార్తీకమాసం మూడవ సోమవారం జరిగే శ్రీ పార్వతి సాంబమూర్తిల సోలాలమహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ కోరారు. యొక్క కార్యక్రమంలో. ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలమరశెట్టి నాగు, నాగులపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గోసాల గోవింద్ రాజులు, మాజీ ఉపసర్పంచ్



మొల్లేటి ఆదినారాయణ, ఆలయ కమిటీ వారు ఆంద్రా మల్లేష్. జువ్వాల హరిప్రసాద్, కొణతాల రమేష్ ,ఆడారి గణేష్ తదితరులు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాజమాన్య ఇచ్చిన చర్చల నోటీసు చూపుతున్న చిన్నయ పడాల్



**గూడెం/ సీలేరు నవంబర్ 08 ( మనసు లో మాట):**ఈనెల 10న కాఫీ కార్మికులకు యాజమాన్యానికి మధ్య చర్చలు చింతపల్లి డివిజనల్ ఆఫీసులో, చర్చలు జయప్రదం కావాలని తాము కోరుతున్నామని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ విజ్ఞప్తి చేశారు, కొమ్మంగి ఎస్టేట్ గందల వీధి గ్రామంలో కాఫీ కార్మికులతో మాట్లాడుతూ చర్చలకు యాజమాన్యం ఇచ్చిన నోటీసు చూపిస్తూ చర్చలు సానుకూల దృక్పథంతో జరగాలని సంస్థ రక్షణ కోసం కార్మికుల ప్రయోజనం కోసం కాఫీ కార్మిక సంఘం సిఐటియు కట్టుబడి ఉందని అన్నారు, చింతపల్లి, పాడేరు, ఆర్వి నగర్, నర్సీపట్నం డివిజనల్ మేనేజర్ల సంతకాలతో కూడిన నోటీసు చర్చలు జరుపుటకు కాఫీ కార్మిక సంఘం ముందుకొస్తుందని , అదే సందర్భంలో సిఐటియు కాఫీ కార్మిక సంఘం మాత్రమే సంస్థ రక్షణ కోసం కార్మికుల ప్రయోజనం కోసం కోరుకుంటుందని కాఫీ కార్మిక సంఘం సిఐటి యు తోనే చర్చలు జరపాలని మరో ఏ ఇతర సంఘంతో కలిపి చర్చలు జరిపిన తాము సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు, డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు నేత మోరి వెంకటగిరి, కాఫీ కార్మికులు, సిదరి రంభ, కంఠ కుమారి, సిదరి సన్యాసిరావు, వంతల రామారావు, సిదరి సాయి, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఆచూకీ కోసం భార్య ఫిర్యాదు

**పెందుర్తి (మనసులో మాట) నవంబర్ 08** : పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని, పెందుర్తి మండలం బంటా కాలనీకి చెందిన శిష్టి దేవి తన భర్త షష్టి రమణ ఆచూకీ కోసం పెందుర్తి పోలీసులకు పిర్యాదు చేసారు. దీనికి సంబంధించి సిఐ కెవి సతీష్ కుమార్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శిష్టి రమణ (37) అక్టోబర్ 31న ఉదయం సుమారు 8 గంటలకు కూలి పనికోసం ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, ఆయన ఆచూకీ కనుగొనవలసిందిగా శిష్టి దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఇంటి నుండి వెళ్లిన



సమయంలో రమణ పసుపు రంగు టీ–షర్ట్, నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. శిష్టి రమణ గురించి ఎవరికైనా ఆచూకీ, వివరాలు తెలిసినట్లయితే వెంటనే కింది ఫోన్ నంబర్లకు సమాచారం అందించవలసిందిగా సిఐ సతీష్ కుమార్ కోరారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ 96767 97314, ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ 94407 96039 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

## స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలి



**నర్సీపట్నం నవంబర్ 8 (మనసులో మాట):**త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని గల జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల త్వరలో జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులంతా క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక ఎన్నికలను కైవసం చేసేందుకు అంతా సిద్ధం కావాలని చెప్పారు. జనసేనకు కేటాయించే స్థానాల్లో విజయం సాధించాలనే పట్టుదలతో పని చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. పార్టీకి నష్టం కలిగించే పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతి కోసం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, పార్టీ జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నర్సీపట్నం సీనియర్ నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, మోపాడ సత్యప్రసాద్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరం మండలంలో 10 వ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి



**సబ్బవరం , నవంబర్ 8, (మనసులో మాట):** సబ్బవరం మండలంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమిషనర్ ఎ శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ రామరాజు ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో డెస్కులు, విద్యుత్, నీటి సౌకర్యం, ఫ్యాన్లు, తాగునీటి వసతి తదితర అంశాలపై ఆరా తీసారు . సబ్బవరం మండలంలోని సబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాల, సబ్బవరం ఏపీ గురుకుల పాఠశాల, పతిభా విద్యాలయం, మదర్ పబ్లిక్ స్కూల్, సన్ గ్రిడ్ స్కూల్,రావలమ్మపాలెం జిల్లా పరిషత్ పాఠశాల లో మరియుఎంఈఓ 1 ఎం లక్ష్మణ రావు , ఎంఈఓ 2 రవీంద్ర బాబు, ఆయా పాఠశాల ప్రధానో పాధ్యాయులతో , మాట్లాడి విద్యార్థులకి అన్ని విధాల వసతులు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నర్సీపట్నం, నవంబర్ 8 (మనసులో మాట):**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్(ఎంఎస్పీ) అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ పోసుపల్లి వెంకట్రావు, నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ మారుడిపూడి సతీష్ పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని చెప్పారు. ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. జరిగిన దాడి మీద చీఫ్ జస్టిస్ గవాయి స్పందన అత్యంత హుందాతనంతో ఉందని చెప్పారు. దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గిట్టడం లేదని, అందుకే ఈ దాడికి తెగ పడుతున్నారని, ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నింటికన్నా ప్రధానంగా రాజ్యాంగ మీద జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కంటే ముందు దళితులను పశువుల కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డామని తెలిపారు. ఈ దాడిని సీరియస్ గా తీసుకొని నిందితుల మీద కఠినమైన శిక్షలు విధించాలన్నారు. నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలికగా తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారనాయుధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశ ప్రజలందరూ ఖండిస్తున్న చీఫ్ జస్టిస్పై దాడి ఘటనలో కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లిజిల్లా నుండి ఢిల్లీకి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

## రేపు నాగులపల్లి శ్రీ పార్వతి శాంభమూర్తుల సూలాల మహోత్సవం

**మునగపాక, నవంబర్ 8, మనసులో మాట:**మండలంలో గల నాగులపల్లి గ్రామంలో ఈ నెల 10న కార్తీక మూడవసోమవారం శ్రీ పార్వతి సాంబమూర్తిల సోలాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మోరా రమేష్ కుమార్ తెలిపారు. వేకు జాబు నుండి జిల్లా నలుమూల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ పార్వతీ సాంబమూర్తిలను దర్శించుకుంటారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. సాయంత్రం 6 గంటలు ఉండే సాంబశివుని మాలలు ధరించిన భక్తులు తోపాటు మొక్కుబడి భక్తులు కూడా శరీరంకు, బుగ్గలకు నాలుకకు, ఇనుప సువ్వలతో సూలాలు ధరించి శ్రీ సాంబశివునికి రక్త తర్పణంచేస్తారు. శ్రీ పార్వతి సాంబమూర్తి లను ప్రత్యేకంగా తయారుచేసిన పల్లకిపై నెలకొల్పి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. స్వామివారి ఊరే ముందుగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వహకులుతెలిపారు. శ్రీ పార్వతి సాంబమూర్తిల లను దర్శించుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి ఎమ్మెల్యే కొంతాల రామకృష్ణ, విశాఖపట్నం ఎమ్మెల్యే పి గణబాబులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రధాన కోడలలో డాన్స్ బేబీ డాన్స్, భరతనాట్యం, డాన్స్ హంగామా, డాన్స్ మస్తీ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఉత్సవంలో ఎలాంటి సంఘటన సంభవించకుండా పెద్ద ఎత్తున భారీ స్థాయి లో పోలీస్ బందోబస్తుఏర్పాటు చేయడం జరిగిందని సానిక్ ఎస్ఐ ప్రసాద్ రావు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 9 నవంబర్ 2025 పేజీ : 7

# కలెక్టరేట్ లో మహర్షి కనకదాస జయంతి వేడుక

### - చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జేసీ మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** కర్ణాటకకు చెందిన మహర్షి కనకదాసు (1509-1609) భక్తి, సమానత్వం, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని, గొప్ప కృష్ణ భక్తుడని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ తెలిపారు. కనకదాసు కీర్తనల ద్వారా భక్తి సాహిత్యాన్ని ప్రజలకు సులభంగా చేరవేశారని అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడుల తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కనకదాస జయంతిని జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం మహర్షి కనకదాస చిత్రపటానికి పుష్పమాలలు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ సామాజిక భేదాలను అధిగమించి భగవంతుని భక్తితో చేరుకునే మార్గాన్ని కనకదాసు చూపించారని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కీర్తనల ద్వారా భక్తి సాహిత్యానికి కొత్త దిశను చూపిన కనకదాసు, భక్తి రూపంలో సమానత్వ సందేశాన్ని విస్తరించారని మేఘా స్వరూప్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా





రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, జిల్లా వెనుకబడుల సంక్షేమ అధికారి బీ శశాంక, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమవరం వద్ద కారు బీభత్సం







- ►► ముగ్గురు మృతి
- ►► తీవ్ర గాయాలు అయినవారిని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ►► బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థులపై దూసుకెళ్లిన పెళ్లి కారు

**ప్రత్తిపాడు(మనసులో మాట) నవంబర్ 8 :** ప్రతిదినం లాగానే బస్సు కోసం వేచి ఉన్న వారు... క్షణాల్లో ప్రాణాలు కోల్పోయారు. కిర్లంపూడి మండలం సోమవరం గ్రామం వద్ద జాతీయ రహదారి పై శనివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. పెళ్లి నుంచి వస్తున్న కారు టైర్ పేలిపోవడంతో అదుపు తప్పి బస్టాప్ వద్ద ఉన్న వారిపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పోలీసులు తెలిపారు.

**రక్తమోడిన రహదారి...**

**క్షణాల్లో ఆరుగురి జీవితం ఛిద్రమైంది**

స్థానికుల కథనం ప్రకారం అన్నవరం వైపు నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న పెళ్లి కారు అకస్మాత్తుగా అదుపు తప్పింది. ఆ క్షణాల్లోనే రోడ్డు పక్కన ఉన్న బస్టాప్ వైపు దూసుకెళ్లి అక్కడ నిలబడి ఉన్న విద్యార్థులు, ప్రయాణికులపై విరుచు కుపడింది. ఆ కారు ఆగకుండా పక్కన నిలిపిన బైక్, మూడు చక్రాల వాహనాన్ని కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు (60), మోర్త కొండయ్య (30), ఏలేశ్వరం గ్రామానికి చెందిన కాకాడ రాజు (60) అనే ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కాకాడ రాజు స్థానికంగా బొప్పాయి కాయలు అమ్ముకునే వ్యక్తి అని గ్రామస్థులు తెలిపారు.



**విద్యార్థులు, ప్రయాణికులకు తీవ్ర గాయాలు**

ఈ ఘటనలో బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు కొండ్రపు చైతన్య, చీపురుపల్లి స్రవంతి, గ్రామస్థుడు బత్తిన భద్రరావు తీవ్రంగా గాయపడ్డారు. మరో నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు, పోలీసులు అప్రమత్తంగా స్పందించి వారిని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.

**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

వార్త తెలిసిన వెంటనే జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, గాయపడిన వారిని ఆసుపత్రిలో చూసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. తర్వాత కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను కలుసుకొని ధైర్యం చెప్పారు. "ఈ ఘటన చాలా బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చూస్తాం" అని నెహ్రూ తెలిపారు. ఈ ఘటనలో ఏలేశ్వరం కు చెందిన కాకాడ రాజు మృతి చెందాడు అన్న వార్త తెలుసుకున్న వెంటనే ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ప్రత్తిపాడు ప్రభుత్వం క్షతగాత్రులు పరామర్శించారు మృతి చెందిన కాకాడరాజు కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కుటుంబానికి ఒక ఎకరం భూమి వెంటనే ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రతిపాడు ఆసుపత్రిలో క్షతగాత్రులను స్థానిక శాసన సభ్యురాలు వరిపుల సత్య ప్రభ పరామర్శించారు ఆయా బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందే సౌకర్యాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే సత్య ప్రభ బాధ్యత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

**పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది**

సోమవరం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పూర్తి వివరాలు వెలికితీయనున్నట్లు అధికారులు తెలిపారు.



## సోమవరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 8..** కిర్లంపూడి మండలం, సోమవారం గ్రామం నేషనల్ హైవే పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న వారిని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి, చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య పరిస్థితిని దగ్గరుండి పరిశీలించారు. హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్న వైద్యులతో,మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి,వారికి ఏ విధమైన లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. గాయపడిన వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది.అలాగే ప్రాణాలు కోల్పోయిన యువకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మత్స తిరుపతి రాయుడు, ఏనుగుపల్లి శ్రీను, అంకం ఓంకృష్ణ, స్వామి,బీజేపీ రాంబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం మాఫియా కట్టడికి చర్యలు

- పౌరసరఫరాల శాఖకు ప్రతేక కిట్లు అందజేత
- పట్టుబడిన బియ్యాన్ని ద్రావణం తో పరిక్ష
- ఎరుపు రంగు లోకి మారితే ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం గా నిర్ధారణ

**కాకినాడ (మనసులో మాట) నవంబరు 8:** రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న ముఠా పనిపట్టడానికి ప్రభుత్వం సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నది. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు 'రెడ్' సిగ్నల్ వేసింది. అధికారుల తనిఖీల్లో ఎక్కడైనా బియ్యం పట్టుబడితే అవి రేషన్ బియ్యమా? అన్నది నిగ్గు తేల్చేందుకు ప్రత్యేకంగా ర్యాపిడ్ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. అక్రమార్కులపై అక్కడి కక్కడే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకువాలని పౌరసరఫరాల శాఖ అధికారులనుఆదేశించింది.

చౌక ధరల దుకాణాల ద్వారా పేద వర్గాలకు ఉచితంగా అందించే బియ్యం చాలా వరకు పక్కదారి పడుతున్నది. బియ్యం లావుగా వుండడంతో కార్డుదారుల్లో పలువురు రేషన్ బియ్యాన్ని వినియోగించడానికి ఆసక్తి చూపడంలేదు. ఇదే అదనుగా భావించి కొంతమున దళారుల అవతారం ఎత్తారు. గ్రామాలు పట్టణాల్లో ఇంటింటికి వెళ్లి కారు వారుల నుంచి రేషన్ బియ్యం కిలో రూ.15 కానుగోలు చేస్తున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు కూడా కార్డుదారులకు డబ్బులు ఇచ్చి, బియ్యం తనువచనే ఉంచేసుకుంటున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని రైస్ మిల్లర్లకు కిలో రూ.18-36 చొప్పున అమ్ముతున్నారు. మిల్లులో వాటిని మరోసారి పాలిషిపట్టింది. కిలో రూ.40-45 చొప్పున వ్యాపారులకు సరఫరా చేస్తున్నారు. కిరాణా దుకాణాల్లో ఇవే బియ్యం రూ.80-85 విక్రయిస్తున్నారు. ఇదో పెద్ద మాఫియాలా సాగుతోంది. గత కొన్నేళ్ల నుంచి, ముఖ్యంగా వైసీపీ హయాం లో రేషన్ బియ్యం అక్రమం వ్యాపారం భారీఎత్తున సాగింది. సాయిసరఫరాల శాఖ అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం ఆగడంలేదు. ఒక వేల పట్టుబడితే 6ఏ కేసు నమోదు చేస్తున్నారు. ఇది సాధారణ కేసు కావడంతో అక్రమార్కులు వెనకడుగువేయడంలేదు. కూటమి అతికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆదేశాలతో పౌరసరఫరాలు విజులెన్స్ ఆదికారులు పలుచోట్ల రైసు మిల్లులు, గోదాములపై దాడులు నిర్వహించి లక్షలాది బస్సులు రేషన్ బియ్యాని స్వాధీనం చేసుకున్నారు.. మరోవైపు గతంలో లావు బియ్యం కాకుండా. పోషక విలువలతో కూడిన పార్టిఫైడ్ రైసు ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. అయినప్పటికీ రేషన్ బియ్యం పక్కదారిపడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.

**అక్రమాలకు చెక్**

రేషన్ బియ్యం పక్కవారి పట్టకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చెప్పట్టింది. అందుకోసం జిల్లాలో కొంత మంది పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్లకు మొబైల్ ర్యాపిడ్ కిట్లను అందజేసింధి. ఒక్కో కిట్ లో పోటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ వుంటాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్నట్లు సమాచారం వచ్చినా, లేకపోతే అవమానం వచ్చినా వెంటనే రంగంలోకి దిగుతారు. బస్తాల్లో నుంచి బియ్యం శాంపిల్స్ తీసి, తమ వద్ద ఉన్న కిట్లలోని ద్రావణాన్ని చల్లుతారు. ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం అయితే. ద్రావణం చల్లిన కొద్దిసేపటికే ప్రతి వంద గ్రాముల్లో 5-6 గ్రాముల బియ్యం ఎరుపు రంగులోకి మారతాయి. అదే మార్కెట్లో విక్ర యించే బియ్యం అయితే రంగు మారదు. ఎరుపు రంగులోకి మారితే వెంటనే అక్రమార్కులపై కేసు నమోదు చేసి, బియ్యంతోపాటు వాహనాలను సీజ్ చేస్తారు. అయితే ర్యాపిడ్ కిట్లను ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో రేషన్ మాఫియా కొత్త దారులను వెతుకుతున్నట్టు తెలిసింది. రాబోయే రోజుల్లో అక్రమ రేషన్ బియ్యన్ని అరికట్టడమే ముఖ్యమని జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు.

### ప్రభుత్వమే పోలవరం నిర్వాసితులను

# మోసం చేయడం దారుణం..

### ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు సూర్యనారాయణ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను రాష్ట్ర ప్రభుత్వమే మోసగించడం దారుణమని, సగం ప్యాకేజీ మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కునేలా చేస్తున్న వ్యవహారంపై రాష్ట్రపతికి, గవర్నర్ కు లేఖలు సమర్పిస్తామని ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు అయినాపురపు సూర్యనారాయణ వెల్లడించారు. సగం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించారనే ఆందోలనతో ఉన్న నిర్వాసితుల ఫిర్యాదులు స్వీకరించేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని డిమాండు చేశారు. 'ది రాజమండ్రి ప్రెస్ క్లబ్' లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2014 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిన కొత్త భూసేకరణ చట్ట ప్రకారం రూ.6 లక్షల 86 వేలు, ఎస్సీ, ఎస్టీలకు, ఇతర కులస్థులకు రూ.6 లక్షల 36, వేలు చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్యాకేజీ పెంచితే ఒక్కొక్క నిర్వాసితుడికి 11 లక్షల 80 వేలు, ఎస్టీలు అటవీ ఉత్పత్తుల కోల్పోతున్నందున పీసా చట్టం ప్రకారం ఒక్కొక్కరికి 2 లక్షలు అదనంగా కలిపి 13 లక్షల 80 వేలు చెల్లించాల్సి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ కులస్థులకు ఆర్థికంగా నష్టం కలిగేలా వ్యవహరించడం కూడా ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం నేరమేనని 2016 సవరణ చట్టంలో ఉందన్నారు. 2018 సవరణ చట్టం ద్వారా సెక్షన్ 18ఏ చేర్చారన్నారు. ఈ సెక్షన్ ప్రకారం ప్రభుత్వ అధికారులపై బాధితులు ఫిర్యాదు చేస్తే విచారణ జరుపకుండానే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని, అధికారులు ఎస్సీ, ఎస్టీలకు చెల్లించే ఆర్థిక విషయాలలో చట్ట ప్రకారం వ్యవహరించాలని, లేకుంటే నేరస్థులవుతారని ఆదివాసీ మహాసభ తరపున హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఎంఓయు కుదుర్చుకుని పనులు చేపట్టాల్సి వున్నా ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులు, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై ఆదివాసీ మహాసభ తరపున పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో మహాసభ నాయకులు మిడియం వెంకటస్వామి, అరగంటి వీరభద్రారెడ్డి, మిడియం వెంకటేష్, గిన్నెపల్లి వెంకటరెడ్డి, సరియం విజయ రత్నకుమార్, జక్కలు పాండవులు, అరగంటి నాగిరెడ్డి, తాళ్లూరి రామిరెడ్డి, న్యాయవాది చిలకమర్తి వెంకటరత్నం పాల్గొన్నారు.

## రేపు యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

### - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం ఈ నెల10న సోమవారం యథాతథంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వ్యయప్రయాసలకు లోను కాకుండా తమ డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ-వార్డు సచివాలయాల్లోనే అర్జీలు సమర్పించి పరిష్కారం పొందవచ్చునని ఆమె సూచించారు. గతంలో సమర్పించిన అర్జీల పరిష్కార స్థితి తెలుసుకోవడానికి 1100 నెంబరు ద్వారా సమాచారం పొందవచ్చని వివరించారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల సమయానుకూల పరిష్కారం కోసం ప్రభుత్వం 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ సేవను కూడా అందుబాటులో ఉంచిందని కలెక్టర్ తెలిపారు.



## భక్త కనకదాసు జయంతి

**కాకినాడ (మనసులో మాట), నవంబరు :** తత్వవేత్తగా, కవిగా, సంగీతకారుడుగా, సంఘసంస్కర్తగా, కర్ణాటక సంగీత విద్వాంసుడిగా భక్త కనకదాసు విశేషమైన సేవలు అందించారని అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం సాధు కనకదాసు జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన క్యాంపు కార్యాలయం ఆయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి భక్త కనకదాసు చిత్రపటాన్ని పూలమానాలతో అలంకరించి, అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కనకదాసు కర్ణాటకలోని హవేరి జిల్లా, బాదా గ్రామంలో ఒక కురుబ గౌడు కుటుంబంలో తిమ్మప్ప నాయకుడిగా జన్మించారన్నారు. సామాజిక సంఘసంస్కర్తగా కనకదాసు తన సాహిత్యం ద్వారా సామాజిక సమానత్వాన్ని ప్రబోధిస్తూ అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన ప్రసిద్ధ హరిదాస సాధువుగా, తత్వవేత్తగా, కవిగా, సంగీతకారుడుగా, సంఘసంస్కర్తగా, కర్ణాటక సంగీత విద్వాంసుడిగా విశేషమైన సేవలు అందించారని, భక్త కనకదాసు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి పి. రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### 10న నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంప్ ను

## సద్వినియోగం చేసుకోవాలి

### అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 8:** అనపర్తి మండలం రామవరం లో అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, 10వ తేదీన అనగా సోమవారం కుతుకులూరు గ్రామానికి చెందిన, తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల తిరుపతి వెంకటేశ్వరరెడ్డి తండ్రి జ్ఞాపకార్థం వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతోంది. దానిలో భాగంగా 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఎల్. వి. ప్రసాద్ కంటి వైద్య శిబిరం, అదే విధంగా జనరల్ సర్జన్, గైనకాలజీ, డెంటల్ కి సంబంధించిన వైద్యులు ఆ శిబిరంలో పాల్గొని వైద్య సహాయం అందిస్తారు. అదే విధంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వరరెడ్డి చే రోగులందరికీ, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతోంది. అదేవిధంగా కంటి వైద్యానికి సంబంధించి పరీక్షలు చేసిన తర్వాత అవసరం అయినట్లయితే, తప్పనిసరిగా వారందరికీ ఉచితంగా ఆపరేషన్ చేసే కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుంది, కనుక ఈ ప్రాంత ప్రజానీకం అంత మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా, ఈ సేవలు వినియోగించమని సవినయంగా కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.



## వీసీ మునిరత్నం నాయుడుకి బ్రౌన్ సాహిత్య పురస్కారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** ఆంధ్రప్రదేశ్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం తొలి వైస్ చాన్సలర్ ఆచార్య డీ మునిరత్నం నాయుడుకి రాజమహేంద్రవరం సీపీ బ్రౌన్ మందిరం 'బ్రౌన్ స్మారక సాహిత్య పురస్కారం' ప్రకటించింది. సీపీ బ్రౌన్ మందిరం తరపున ఇచ్చే తొలి పురస్కారాన్ని, బ్రౌన్ జయంతి రోజైన ఈ నెల10న బ్రౌను కావ్యోదాహరణ కావ్యకర్త సన్నిధానం నరసింహ శర్మ ఆచార్య మునిరత్నం నాయుడుకి అందజేస్తారు. అనేక మంది పరిశోధకులకు మార్గదర్శిగా, 'అరవింద సావిత్రి' ని అనువదించిన మునిరత్నం నాయుడుకు సీపీ బ్రౌను 227 వ జయంతి సందర్భంగా ఈ పురస్కారం అందజేస్తున్నట్లు బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి ప్రకటించారు. ఆ నాటి సాయంత్రం ఐదు గంటలకు బ్రౌను మందిరంలో సన్నిధానం నరసింహ శర్మ అధ్యక్షతన జరిగే సభలో సరస్వతి పుత్రులు డాక్టర్ కర్రి రామారెడ్డి, హరితదళం ప్రతినిధి యార్లగడ్డ చిట్టిబాబు అభినందన ప్రసంగం చేస్తారని, అరోధృతి వ్యవస్థాపకురాలు కోసూరి చండీప్రియ, గాయకుడు మల్లాది శ్రీరామ్, న్యాయవాది కేఎల్ భవాని తదితరులు పాల్గొంటారని సన్నిధానం శాస్త్రి తెలిపారు.

## నేడు ఉద్యోగ మేళా

**- సుబ్రహ్మణ్యం మైదానంలో..**
**- మెప్మా పీడీ టీ కనకరాజు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** మెప్మా, నిపుణ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు మెప్మా పీడీ టీ కనక రాజు తెలిపారు. స్థానిక సుబ్రహ్మణ్యం మైదానం లో నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు. రిటైల్, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఫైనాన్స్, హాస్పిటాలిటీ, మాన్యుఫాక్చరింగ్, ఎడ్యుకేషన్ వంటి విభిన్న రంగాలకు చెందిన 15 కంటే ఎక్కువ ప్రఖ్యాత కంపెనీలు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొననున్నాయి. ఈ మేళా నిరుద్యోగ యువతకు, ఉద్యోగార్థులకు అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు. అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మా, నర్సింగ్ మొదలైన విద్యార్హతలు కలిగిన వారు పాల్గొనవచ్చు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మెప్మా పీడీ విజ్ఞప్తి చేశారు.

## వైద్యజోతిష్య పరిశోధన గ్రంథం ఆవిష్కరణ




**కాకినాడ (మనసులో మాట), నవంబరు 8:** సరిపెల్ల వైద్యజోతిష్య పరిశోధన గ్రంథం మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా నగరంలో కృష్ణంరాజ్ కపూర్ ఆడిటోరియంలో శనివారం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సదస్సు లో ఆవిష్కరించారు. కాకినాడ కు చెందిన ప్రముఖ జోతిర్వైద్య పరిశోధకులు మహామహోపాధ్యాయ డాక్టర్ సరిపెల్ల శ్రీరామ చంద్ర మూర్తి వైద్య జ్యోతిష్య నిపుణతతో రూపొందించిన హిందీ అనువాద గ్రంథం వైద్యం మాణిక్యం గ్రంథం శనివారం మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా నగరంలో అఖిల భారతీయ సాహిత్య పరిషత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్ధా మరాఠీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కుముద శర్మ ఆచార్య అజేయ్ కుమార్ ప్రొఫెసర్ అశోక్ గుప్తా తదితరులు ఆవిష్కరించారు. చిరపురాతన శాస్త్ర విషయాలను నిత్య జీవితంలో ఉపయోగించే రీతి లో రచనలు చేసిన డా సరిపెల్ల శ్రీరామ చంద్ర మూర్తి ని ప్రోగ్రెసివ్ రైటర్ గా వక్తలు అభివర్ణించారు. అంతకుముందు ఈ సదస్సు ను మాజీ రాష్ట్రపతి రామ్ నాద్ కోవిద్ మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి రాజేంద్ర శుక్లా సంయుక్తంగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారతీయ సాహిత్య పరిషత్ జాతీయ అధ్యక్షుడు సుశీల్ చంద్ర త్రివేది ప్రధాన కార్యదర్శి ఋషీకుమార్ నీలాం రాఠీ తదితరులు పాల్గొన్నారు.

# ఏమి చిన్నా.. కాస్త ఓర్చుకో..

**- నేనున్నాగా.. ఆందోళన వద్దు**
**- ప్రమాదవశాత్తు గాయపడిన చిన్నారికి పెద్దన్నగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు భరోసా**
**- వైద్యానికయ్యే ఖర్చంతా తాను భరిస్తానని హామీ**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** నాయకుడు అంటే పెత్తనం చెలాయించడం కాదు..ఆపదలో ఉన్నప్పుడు అన్నీ తానై ఆదుకునే వాడు. కష్టాల్లో కన్నీళ్ళు తుడిచేవాడు. అడగకపోయినా పరిస్థితులను చూసి సహాయం చేసేవాడు. అతనే అసలైన ప్రజాప్రతినిధి. ప్రమాదవశాత్తూ జరిగిన ఓ ఘటనలో నాలుగేళ్ళ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కలవరపడ్డారు. వెంటనే ఆ చిన్నారిని చూసేందుకు బయల్దేరారు. స్థానిక దానవాయిపేటలోని శ్రీ హాస్పటల్ కు వెళ్ళారు. ఎమ్మెల్యే ను చూసి ఆసుపత్రి సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఆసుపత్రి నిర్వాహకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అయితే.. ఎమ్మెల్యే వాసుకు మాత్రం ఈ ఆహ్వానాలు, కరచలనాలు తీసుకునే పరిస్థితిలో లేరు. ఆసుపత్రి సిబ్బందిని గాయపడిన బాబు ఎక్కడ అని అడిగారు. బాలుడు చికిత్స పొందుతున్న రూమ్ కు తీసుకు వెళ్లారు. ఆడుకుంటూ చలాకీగా గెంతులు వేస్తూ తిరిగే వయసులో అలా ఉండటాన్ని చూసి ఎమ్మెల్యే వాసు హృదయం చలించింది. కళ్ళు చెమర్చాయి. నేరుగా ఆ బాలుడి వద్దకు వెళ్ళి.. ఆత్మబంధువుగా..అంతకు మించి పెద్దన్నలా ఆప్యాయంగా పలకరిం చారు.ఏం నాన్నా.. ఎలా ఉంది?, తగ్గిపోతుందిలే..కాస్త ఓర్చుకో. నేనున్నా..అన్నీ నేను చూసుకుంటా..అని ఆ బాబును పలకరించే తీరును చూసిన ప్రతీ ఒక్కరూ 'ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలి' అనుకోని వారు లేరు. స్థానిక 3 డివిజన్ రాజేంద్ర నగర్ కు చెందిన నాలుగేళ్ల బీ యశ్వంత్ ఆడుకుంటూ పొరపాటున వేడివేడి నీళ్ళల్లో పడ్డాడు. దీంతో శరీరం బిబ్బలెక్కిపోయింది. వెంటనే ఆ చిన్నారి తల్లిదండ్రులు హాస్పిటల్ లో చేర్చారు. ఈ విషయం ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వాసు ఆ బాలుడిని పరామర్శించారు. తల్లిదండ్రులకు మనో ధైర్యం కల్పించారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని విని చలించారు. మీ ఇంటి పెద్దగా నేనున్నా. ఆందోళన వద్దు అంటూ చిన్నారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. మీ అబ్బాయి వైద్యానికయ్యే ఖర్చంతా నేను భరిస్తా అని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు ఆ బాలుడి వైద్యానికి అయిన రూ.30 వేలను ఎమ్మెల్యే వాసు తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున తిలక్ రోడ్డులోని టీడీపీ నగర కార్యాలయంలో అందజేశారు. ఆ నగదును స్వీకరించిన బాలుడి తల్లిదండ్రుల కళ్ళలో కన్నీరు ఉబికి వస్తుండగా కృతజ్ఞతా భావంతో రెండు చేతులూ జోడించి నమస్కరిస్తూ.. ఆ భగవంతుడు పంపిన మా పాలిట దైవమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి బంధువో, కులమో అక్కర్లేదన్నారు. స్పందించే గుణం ఉండాలన్నారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే వేలాదిమంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించామని, పేదల వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ ట్రస్టు తరపున సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు వచ్చిన ఆనందం కన్నా..ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడు వారి ముఖాలలో కనిపించే సంతోషమే తనకు ఎక్కువ ఆనందం, సంతృప్తి కలిగిస్తుందన్నారు.ఎంత డబ్బిచ్చినా ఇంతటి సంతోషం కొనలేమన్నారు. ఆసుపత్రిలో ఆ చిన్నారి బేల మోహం చూడగానే హృదయం చలించిపోయిందన్నారు. కష్టాలలో ఉన్నవారిని చూసి మానవత్వంతో స్పందించడమే అసలైన మనిషి గుణమని ఎమ్మెల్యే వాసు అన్నారు.

# కుటుంబ కలహాలతో భార్యపై హత్యాయత్నం

**ఆపై భర్త ఆత్మహత్య - అనాధలుగా మిగిలిన ఇద్దరు పిల్లలు**



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 8 :** భార్యపై అనుమానంతో కాకినాడ రూరల్ మండలం దారుణానికి ఒడిగట్టారు. కర్ణాటకలో నివాసముంటూ స్వగ్రామం వచ్చిన రాజేశ్ శుక్రవారం భార్య దేవి (34) గొంతు కోశాడు. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. రాజేశ్ పటవల పొలంలో పురుగుల మందు తాగి, ఆపై గొంతు కోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.దంపతుల మధ్య తలెత్తిన కుటుంబ కలహాల కారణంగా ఏర్పడ్డ వివాదం చివరకు అనదులుగా మిగిలిపోయారు.

ఈ ఘటనలో భార్య చీపురుపల్లి దేవి తీవ్ర గాయాల పాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఆమె భర్త చీపురుపల్లి రాజేష్ (38) ఆ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బార్బర్ వృత్తి చేసుకుంటున్న రాజేష్ భార్యాపిల్లలతో కర్ణాటకలో ఉంటున్నాడు. అయితే ఇటీవల దీపావళి సందర్భంగా.. రాజేష్ స్వగ్రామమైన కాజులూరు మండలం శీల గ్రామానికి వచ్చారు. రాజేష్ భార్య దేవి కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీకి వాళ్ల పుట్టింటికి వెళ్ళగా శుక్రవారం సాయంత్రం వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు ఎక్కువ అవ్వడంతో న్యాయవాది ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించి అనంతరం చాకుతో భార్య దేవిని భర్త రాజేష్ తీవ్రంగా గాయపరిచారని, అనంతరం వారి ఇద్దరి పిల్లలను తీసుకుని రాజేష్ స్వగ్రామమైన శీల వెళుతూ.. పటవల గ్రామపంచాయతీ పరిధిలోని మంజేరు రోడ్డు సమీపంలో తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తీసుకుని, భార్యపై దాడి చేసిన కత్తితో అతను పీక కోసుకుని పిల్లలను అక్కడే వదిలేసి అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు.దీనిపై కోరింగ ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద హత్యాయత్నానికి గురైన దేవి తీవ్ర గాయాల పాలవడంతో ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. దీనిపై ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగాని ఉందని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు తెలిపారు.

# చేయూత సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకం




**కాకినాడ(మనసులో మాట), నవంబర్ 8:** చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు సమాజానికి దిక్సూచి గా మారిన చేయూత సంస్థ 8 వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక అంబేద్కర్ భవన్ లో శనివారం వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. తొలుత చేయూత సంస్థ కార్యదర్శి ఎమ్ ఏ అలీమ్ స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా ఎంపీ ఉదయ్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరా భక్తుల రాజశేఖర్ శ్రీమతి కర్రీ పద్మశ్రీ ప్రభృతులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరాని కి లక్ష రూపాయలు చొప్పున మరియు చేయూత సంస్థకు ఆర్థిక సహకారాన్ని అందజేయనున్నట్లు ప్రకటించారు తన ఎంపీ ల్యాండ్స్ నుండి మరో 5 లక్షల రూపాయలు అందజేస్తానని అన్నారు. చేయూత చేస్తున్న సేవా కార్యక్రమాలు సంతృప్తిగా ఉన్నాయని ప్రభుత్వానికి సమాంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురిని ఆదుకొనడం అభినందనీయమని ఎంపీ అన్నారు. యువత జీవితాలలో మార్పు రావాలన్నా ఆకాంక్షను చేయూత వేదిక ద్వారా నెరవేరుస్తున్న సంస్థ కార్యవర్గాన్ని మన: పూర్వకంగా అభినందిస్తున్నానని ఎంపీ అన్నారు. దాతల నుండి వస్తున్న విరాళాలు పూర్తిగా సద్వినియోగం చేయడం గొప్ప విషయమని టీం లీడర్ డాక్టర్ రవికుమార్ స్వీయ పర్యవేక్షణ ఇందుకు నిదర్శనం అన్నారు.

శాసనసభ్యులు కొండబాబు మాట్లాడుతూ సంస్థ అనతి కాలంలోనే ఎన్నో జీవితాలలో వెలుగులు నింపిందని కొనియాడారు .చేయూత సంస్థకు తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని కొండబాబు ప్రకటించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ 15 వేల రూపాయల విరాళం తాలూకు చెక్కును ఎంపీ ఎమ్మెల్యే చేతుల మీదుగా డాక్టర్ రవికుమార్ కు అందజేశారు.

అనంతరం డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల కాలంలో సుమారు 14 కోట్ల రూపాయలు విలువచేసే సేవా కార్యక్రమాలను నిర్వహించామని దాని ద్వారా అనేకమంది లబ్ధి పొందారని చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్ని నియోజకవర్గాలు మండలాలలో చేయూత కమిటీ సభ్యులు విశేష కార్యక్రమం నిర్వహిస్తూ సమాజానికి తమ వంతు బాధ్యత నిర్వహిస్తున్నారని చెప్పారు. వైద్యానికి చేయూత విభాగం ద్వారా 26 లక్షల రూపాయలు, విద్య చేయుత ద్వారా 14 లక్షల రూపాయలు ప్రముఖుల చేతుల మీదుగా పంపిణీ చేశామని చెప్పారు. సామాజిక సేవా దృక్పదం తో ఎంతోమందికి స్ఫూర్తి కలిగించేలా జరిగాయన్నారు.యువత అందరూ సమాజ సేవలో భాగస్తులైతే మెరుగైన సమాజాన్ని నిర్మించడం సులభమవుతుంది అని డాక్టర్ రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులకు చదువు ఆగిపోకుండా కొనసాగించడానికి ఆర్థిక సహాయాన్ని చెక్ ల రూపంలో అతిథుల ద్వారా అంద జేశారు అదేవిధంగా కొంతమందికి వైద్యం కోసం ఆర్థిక సహాయం చేశారు ఒక వికలాంగుడికి ట్రై సైకిల్ ను అందజేశారు. ఇద్దరు మహిళలకు కుట్టు మెషీన్ లను అందజేశారు. రెండు వందల మందికి పైగా ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఆత్మీయ స్పర్శ అందించేందుకు ఒక్కొక్కరికీ 1250 రూపాయల విలువైన పోషకాహార కిట్లను దాతల చేతుల మీదుగా అందజేశారు.

అందరికీ అన్నం పెట్టే 30 మంది ఆదర్శ రైతులకు గౌరవ పురస్కారాలు అందజేశారు.

విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్ది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే 130 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు గౌరవ పురస్కారాలు అందజేశారు కార్యక్రమంలో శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి శ్యామ్ తో పాటు చేయూత సంస్థ చింత నారాయణ మూర్తి షేక్ వలి భాష మలబార్ గోల్డ్ కాకినాడ షో రూమ్ ప్రతినిధి వి శ్రీకాంత్ ఎన్ టి పి సి విశ్రాంతి ఉద్యోగుల సంఘ ప్రతినిధి ఆచార్ తో పాటు పలువురు పాల్గొన్నారు తొలుత సూర్య నృత్య నికేతన్ విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.




## ప్రతి విద్యార్థి చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

**జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వంశీ కృష్ణ**

**అనపర్తి, (మనసులో మాట) నవంబరు 8:** స్థానిక శ్రీచైతన్య స్కూల్ నందు ఏర్పాటు చేసిన న్యాయ సదస్సులో సివిల్ జడ్జి వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థి స్థాయి నుండే చట్టం పట్ల, న్యాయ వ్యవస్థ పట్ల అవగాహన ఏర్పడితే, ఉత్తమ పౌరులుగా భారతదేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. విద్యార్థి స్థాయికి తగినట్టుగా న్యాయ మరియు చట్ట విషయాలను, చక్కగా వివరించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు బాబు భాస్కర్, రమణమూర్తి, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

**ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా**

## బాధ్యతలు స్వీకరించిన తేజమూర్తుల

**- పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తా**
**- బ్రాహ్మణ విద్యార్థులు, యువత, మహిళలకు ఆర్థిక సహకారం అందిస్తాం: తేజోమూర్తుల**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా రాజమహేంద్రవరం నగరానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు తేజోమూర్తుల నరసింహమూర్తి విజయవాడలోని బ్రాహ్మణ కార్పొరేషన్ సంస్థ భవనంలో శనివారం ఉదయం కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తేజోమూర్తుల మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు, రాజమండ్రి నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు, తనను రాజకీయంగా మొదటి నుంచి నడిపిస్తూ, బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అక్కున చేర్చుకుని తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన జనసేన మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో, కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ సారథ్యంలో, రాష్ట్రంలో బ్రాహ్మణ,అర్చక, పురోహిత సంఘాలను కలుపుకొని బ్రాహ్మణుల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, నైపుణ్యానికి కృషి చేస్తానని, కార్పొరేషన్ క్రెడిట్ సొసైటీ ద్వారా బ్రాహ్మణ విద్యార్థులకు విద్యా పథకాల ద్వారా, మహిళలకు గ్రూప్ లోన్స్ స్వయం ఉపాధి పథకాలు, యువతకు అనేక సంక్షేమ, స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని చెప్పారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తామంటూ తేజోమూర్తుల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్, కార్పొరేషన్ లో ఇతర డైరెక్టర్స్, సంస్థ ఎండీ దొరబాబు, మేనేజర్ శ్రీనివాస్, కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ అధికారులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 8:** రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ ఉన్నంతలోనే మన ఖర్చులు తగ్గించుకుని ఆపదలో ఉన్న వారి అవసరాలు తీర్చగలిగితే అంతకు మించిన ధర్మం మరొకటి ఉండదన్నారు.ఆ దిశగానే తమ మహిళా సంఘం ప్రతినెల ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తుందన్నారు. సంఘ సభ్యురాలు కవిత మాట్లాడుతూ ప్రతిఫలాపాక్ష లేకుండా పరులకు సహాయం చేయడమే దానగుణమన్నారు. సమాజానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో తమ సంఘ సభ్యులు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యురాలు లక్ష్మీ సృజన, విజయలక్ష్మి, ప్రవీణ, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజవరం వైఎస్ఆర్సిపి నాయకులును పరామర్శించిన ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 08..** మండలంలోని రాజవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురి అయిన రాజవరం వైఎస్ఆర్సిపి నాయకులు పదిలం వరహాలు బాబును ప్రతిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ పదిలం వరహాలు బాబు అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ క్రీడల కోసం ఎంపికలు

- ఈ నెల 12, 13 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా జిల్లా స్థాయి పోటీలు
- జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల కోసం తూర్పు గోదావరి జిల్లా జట్ల ఎంపికలు ఈ నెల 12, 13 తేదీల్లో రాజమహేంద్రవరంలోని పలు వేదికల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి తెలిపారు.

**వేదికలు, క్రీడాంశాలు..**

ఈ నెల 12న రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ క్రీడల ఎంపికలు జరుగుతాయి. అదే రోజు ప్రభుత్వ ఎస్‌కేవీటీ కళాశాలలో బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, ఫుట్‌బాల్, యోగా, అలాగే జిమ్మ్. ఫ్యాట్ ప్రాంగణంలో వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయి. నవంబరు 13న బొప్పన అకాడెమీ (హుకుంపేట) లో బాడ్మింటన్, చరణ్‌కార్తీక్ టేబుల్ టెన్నిస్ అకాడెమీ (ఏవీ అప్పారావు రోడ్) లో టేబుల్ టెన్నిస్, అలాగే ఎస్.కె.వి.టి. కళాశాలలో స్విమ్మింగ్, హాకీ, లాన్ టెన్నిస్, రెజ్లింగ్ ఎంపికలు జరగనున్నాయి. అదనంగా డాన్స్, మ్యూజిక్, షార్ట్ ప్లే విభాగాలలో కూడా పురుషులు, మహిళలకు (ఓపెన్ కేటగిరీ – నాన్ యూనిఫాం ప్రభుత్వ ఉద్యోగులు) పాల్గొనే అవకాశం కల్పించారు. పాల్గొనదలచిన వారు ప్రభుత్వ ఉద్యోగి ఐడీ కార్డు, ఆధార్ కార్డు జెరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో ఉదయం 9 గంటలకు సంబంధిత వేదికల వద్ద హాజరు కావాలని సూచించారు. క్రీడాకారులు తమ తమ క్రీడా సామగ్రితో రావాలని చెప్పారు. ఎంపికలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షణలో, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రమాణాలు, మార్గదర్శకాలకు లోబడి జరుగుతాయని తెలిపారు.

ఈ క్రీడా పోటీల్లో పాల్గొన దలచి హాజరయ్యే వారికి ఎటువంటి టీఏ, డీఏ ఇవ్వబడదని, నిర్దేశించిన తేదీలకు ఆలస్యంగా వచ్చిన వారిని తుది ఎంపిక జాబితాలో చేర్చడం జరగదని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్: 9032934038ను సంప్రదించాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎం ఎం శేషగిరి తెలిపారు.

### 50వ కార్తీక దీప మహోత్సవం

## విజయవంతం చేయాలి

### ఆలయ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 8..** 50వ కార్తీక దీపం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రీ మదన గోపాలస్వామి ఆలయ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు కోరారు. శనివారం కుయ్యేరు గ్రామంలో పోలీశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్న కుయ్యేరు గ్రామంలో ప్రతి సంవత్సరం కార్తీక దీప మహోత్సవం ఘనంగా నిర్వహించడం ఒక చారిత్రాత్మక సంప్రదాయంగా ఉందని ఈ సంవత్సరం ఆ మహోత్సవం స్వర్ణోత్సవ సంవత్సరాన్ని – 50వ కార్తీక దీప మహోత్సవాన్ని – చేరుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ యాభై సంవత్సరాల కాలంలో ఈ ఉత్సవం గ్రామ ప్రజల భక్తి, ఐక్యత, సాంస్కృతిక విలువల ప్రతీకగా నిలిచిందనీ కార్తీక మాసం పవిత్రతను సాక్షిగా చేసుకొని, వేలాది భక్తులు దీపాలను వెలిగించి పరమేశ్వరు ని దర్శించుకోవడం ఒక విశేష దృశ్యంగా భావించడం జరుగుతుందన్నారు. భక్తుల ఉత్సాహం, గ్రామ యువత సేవా తపన, మహిళల భాగస్వామ్యం కలిసి ఈ మహోత్సవాన్ని ఒక ఆధ్యాత్మిక ఉత్సవంగా అందరీ సహకారంతో చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం , సోమవారం జరిగే ఈ స్వర్ణోత్సవ దీపారాధన మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం అయ్యేలా చేయాలన్నారు. ఈ 50వ మహోత్సవాన్ని మరింత ప్రతిష్ఠాత్మకంగా జరపాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఆలయ అభివృద్ధి పనులు, విద్యుత్ దీపాల అలంకరణ, సాంస్కృతిక ప్రదర్శనలు, హారతి ఉత్సవం మొదలైన కార్యక్రమాలన్నీ ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయనీ తెలిపారు. ఈ స్వర్ణోత్సవ మహోత్సవం ప్రతి భక్తుడి పాల్గొనకుండానే పూర్తి కాదనీ. మనమందరం కలసి ఈ వేడుకను విజయవంతం చేద్దాం" అని అన్నారు. ఈ వేడుక కేవలం ధార్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, కుయ్యేరు ప్రజల ఐక్యతకు, భక్తి స్ఫూర్తికి ప్రతీక. ఈ 50వ కార్తీక దీప మహోత్సవం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టాలని అందరూ ఆకాంక్షిస్తున్నారనీ తెలిపారు.

# మ్యూజిక్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాసు

- సంగీత ప్రియులకు ఆహ్లాదం కలిగించేలా వాతావరణం కల్పించాం
- చెంతనే ఉన్న పార్కుని కూడా దీనికి అనుసంధానించే యోచన
- 10వ వార్డులో పార్క్‌ను ప్రారంభిస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** గతంలో అభివృద్ధికి నోచుకుని 30 పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించి తొలి దశలో ఐదు పార్కులను రూ. కోటి 95 లక్షలతో అభివృద్ధి చేశామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. నగరంలోని ఆయా ప్రాంతాలలో ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ఒకే ప్రణాళిక బద్ధంగా ఐదు దశల్లో పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్థానిక 10వ వార్డు, ఆల్ బ్యాంక్ కాలనీలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన మ్యూజిక్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి దశలో అభివృద్ధి చేసిన ఐదు పార్కుల్లో ఇప్పటికే నాలుగు ప్రారంభించామని, ఇది ఆఖరిదని వివరించారు. మ్యూజిక్ థీమ్ తో అభివృద్ధి చేసిన ఈ పార్కులో సంగీత ప్రియులను అలరించే రీతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. వీణ, గిటార్, హార్మోనియం, తబలా వంటి సంగీత వాయిద్యాల విగ్రహాలుగా తీర్చిదిద్దడమే కాకుండా వాకింగ్ చేస్తూ మంచి పాటలను వినడానికి మొబైల్ ఫోన్ కి బ్లూ టూత్ తో కనెక్ట్ చేసుకునే సదుపాయం కూడా ఇక్కడ కల్పించారని ఆయన తెలిపారు. సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని సంతోషంగా గడిపేందుకు ఒక చక్కని వేదిక తీర్చిదిద్దారని, రెండు హైమాస్ట్ లైట్లతో వెలుగులు నింపారని ఎమ్మెల్యే వాసు అన్నారు. గత పాలకులు అయితే వాళ్ళ పాటలు విన్పించి ఆడించేవారని, ఇప్పుడు ఎవరికి ఇష్టం వచ్చిన పాట వాళ్ళు వినే స్వేచ్ఛ వచ్చిందని చమత్కరించారు. ఒక మంచి లాన్, ఇంటిగ్రేటెడ్ డ్రిప్ ఇరిగేషన్ సిస్టం వంటి అన్ని రకాల సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ పార్కుని ప్రజలు సరైన రీతిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. పక్కనే ఉన్న పార్కుని కూడా దీనికి అనుసంధానించేలా ప్రయత్నం చేస్తామని ఆయన ప్రకటించారు. గత పాలకుల విధానానికి, ప్రస్తుతం కూటమి పాలనకు తేడా గమనించాలని ఆయన అన్నారు. ప్రజలకు ఏది ఎక్కడ అవసరమో ప్రజలనుంచి తెలుసుకుని అందుకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటూ వెళు_న్నామని, దీన్ని గమనించి తెలియని వాళ్లకు కూడా తెలియజెప్పాలని ఆయన సూచించారు. ఆరోగ్యకర రాజమండ్రి, ఆరోగ్య వాతావరణం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దాయిల అరెస్ట్-ఆటోలు మోటారు సైకిళ్ళు స్వాధీనం



**కాకినాడ (మనసులో మాట) నవంబరు 8:** కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, అనకాపల్లి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో జరిగిన 40 వాహన దొంగతనాలు కేసుల్లో నిందితులను అరెస్టు చేసి రూ.48 లక్షల విలువైన 18 ఆటోలు, రూ.12 లక్షల విలువైన 22 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోవడమైనదని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు. నిందితులు పెమ్మాడి ఆశీర్వాదం(36) తురంగి పెందుర్తి లోవరాజు(31) తూరంగి,కొల్లి దుర్గాప్రసాద్ ఏ కిమ్స్(34) గోలీలపేట, కాకినాడ., కాల కృష్ణ అర్జున్(42)భావారం, కరప గ్రామం, కనుమూరి గణేష్(44) ముత్తానగర్, జగన్నాధపురం, కాకినాడ.నిందితులు ఇంటి వద్ద పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేసేవారు. హ్యాండిల్ లాక్ వేయని ఆటోలు త్రాడు సహాయంతో ఇంజిన్ వెనుక భాగం నుండి స్టార్ట్ చేసి తీసుకెళ్లేవారు.మోటార్ సైకిళ్లు మారు తాళాలతో తెరచి దొంగిలించేవారు. ప్రధాన నిందితుడు పెమ్మాడి ఆశీర్వాదం పాత నేరస్తుడు. ఇతనిపై గతంలో 3 ఇంటి దొంగతనాల కేసులు ఉన్నాయి. ఇతడు, పెందుర్తి లోవరాజు, కొల్లి దుర్గాప్రసాద్ ఏ కిమ్స్ మరియు ఇతరులు కలిసి వివిధ జిల్లాలలో వాహనాలను దొంగలించి, ఇంజిన్ నంబర్, చాసిస్ నంబర్‌లు మార్చి, తక్కువ ధరలకు కాల కృష్ణ, అర్జున్ మరియు కనుమూరి గణేష్ లకు అమ్మేవారు.ఆటో మరియు ద్విచక్ర వాహనదారులు తమ తమ వాహనాలను ఇళ్ళ వద్దకానీ, పార్కింగ్ స్థలాల్లో గాని పార్క్ చేసే సమయములలో విధిగా హ్యాండిల్ లాక్ మరియు చైన్ లాక్స్ వేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కేసులు చేధించడం లో కీలక పాత్ర వహించిన సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవరాజ్ మనీష్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్,క్రైమ్ ఎస్సై బీ.వినయ్ ప్రతాప్, టౌన్ ఎస్సై వి.మణి కుమార్, మరియు సిబ్బంది ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు అందరినీ కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తో పాటుగా కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె వి సత్యనారాయణ పాల్గొన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



**కాకినాడ(మనసులో మాట), నవంబర్ 8:** కాకినాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. క్లబ్ అధ్యక్షులు కె సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ బాలల భవిష్యత్తు గురించి, వారి చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా క్లబ్ తరపున పేద విద్యార్థులకు కంప్యూటర్లు, 2 బెంచీలు, ఫ్యాన్‌తో పాటు 4 సంవత్సరాల పాటు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందిస్తామని ప్రకటించారు. దీని ద్వారా 6వ తరగతి చదివే ఆరుగురు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు డి ఉమాశంకర్, జి భాస్కరరావు, కె మహేశ్ కుమార్, డి సుమంతి, హెచ్విఆర్ వేణుకుమారి, డి రామసుబ్బారావు, జివిఎల్ జగన్నాథరావు, బి కృష్ణారావు దంపతులు పలువురు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ

# తక్షణమే ఉపసంహరించుకోవాలి



**పిఠాపురం మనసులో మాట నవంబరు 8..** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని పిఠాపురం మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు అడపా రఘు తెలియజేశారు.

పిఠాపురం మండలం పి తిమ్మాపురం, వెల్దుర్తి గ్రామాల్లో శనివారం ఆ పార్టీ శ్రేణులు పర్యటించారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలలో గల ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి ప్రైవేటు మెడికల్ కళాశాలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అడపా రఘు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెంటనే వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలల ఏర్పాటుకు కృషి చేశారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ఉలవలభూషణం, సర్పంచ్ పైలానాయుడు, ఎంపీటీసీ ముద్దా నాని బాబు, జవ్వాది బాబ్జి, జవ్వాది వాడపల్లి తదితరులు పాల్గొన్నారు.

**పిఠాపురం పట్టణంలోనూ సంతకాల సేకరణ కార్యక్రమం**

పిఠాపురం పట్టణంలోని ఏడవ వార్డు మరియు తొమ్మిదో వార్డుల నందు ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం పట్టణ వైసీపీ శ్రేణులు నిర్వహించారు. ఇందిరా నగర్ సచివాలయం వద్ద రచ్చబండ నిర్వహించారు, అనంతరం ఇందిరానగర్ లోని ప్రతి గృహముకు వెళ్లి ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మండలి సభ్యుడు గండేపల్లి బాబి, పట్టణ అధ్యక్షుడు మాధవరావు, కౌన్సిలర్లు బోను దేవా, పెదపాటి నాగేశ్వరరావు, పెదపాటి రాజేష్ కుమార్, చెల్లూరి లోవరాజు, చింతాడ నేలవేణి, నాయకులు వజ్రపు వీరేష్, మొహిద్దిన్, వజ్రపు బాబి, వరధా శేషు, చోడిశెట్టి వాసు , రాజాల చక్రం, పందిరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చున్నిలాల్ జాజు స్కూలులో.. విద్యార్థులచే మాక్ పోలింగ్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** స్థానిక కంబాలపేటలోని చున్నీలాల్ జాజు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో శనివారం విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. తొలుత పోలింగ్ విధానంపై స్కూల్ అసిస్టెంట్ రత్తయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల బాల బాలికలు స్వయంగా ఓటు వేసి పాఠశాల విద్యార్థి నాయకుడిని ఎంపిక చేసుకున్నా రు. ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రధానోపాధ్యా యుడు చందా కన్నస్వామి పరివేక్షించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్, రవి కిషోర్ తమ సహాయ సహకారాలను అందించారు. ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, సమాజం పట్ల గౌరవాన్ని, సామాజిక బాధ్యతలను అలవాటు చేయవచ్చునని పాఠశాల సోషల్ అసిస్టెంట్ రత్తయ్య అన్నారు.



# ఉద్యోగమేళాలో 12 మంది ఎంపిక

**రామచంద్రపురం (మనసులో మాట) నవంబర్ 8:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 12 మంది ఎంపికయ్యారు. పట్టణంలోని ఉపాధి భవన్లో జరిగిన ఈ జాబ్ మేళాలో రేడియంట్ అప్లైయన్స్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్-2, ప్రీమియర్ ఎనర్జీస్ -1, రినేవ్ సిస్ ఇండియన్ -4, మైక్రోమ్యాక్స్-2, ఫోక్స్‌సేన్-3 తదితర కంపెనీలో మొత్తం 12 మంది ఎంపికైనట్టు ఉద్యోగ భవన్ కార్యాలయ డైరెక్టర్ రామ్ కుమార్ ఒక తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాదులో పనిచేస్తారన్నారు. ఇంటర్వ్యూలో ఎన్నికైన వారిని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. జాబ్ మేళా ఏర్పాటు చేసి తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మంత్రి సుభాష్, ఫౌండేషన్ చైర్మన్ సత్యం , ఉపాధి డైరెక్టర్ రామ్ కుమార్ కు ఉద్యోగం పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు.

### షాట్ పుట్ లో రాష్ట్రస్థాయి ఫైనల్ పోటీలో తృతీయ స్థానం సాధించి

# సత్తా చాటిన జి.బి. ఆర్ విద్యార్థిని హాసిని




**అనపర్తి, (మనసులో మాట) నవంబరు 8:** ఇటీవల జరిగిన 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్. జి. ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా పలాస దగ్గర గోవిందపురం క్రీడా ప్రాంగణంలో జరిగిన అండర్ -14 షాట్ పుట్ బాలికల విభాగం లో, రాష్ట్రస్థాయి ఫైనల్ పోటీల్లో అనపర్తి జి.బి.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూలు లో 9 వ తరగతి చదువుతున్న హై స్కూల్ విద్యార్థిని, ఎ. హాసిని శ్రీ సాయి కౌశిత తృతీయ స్థానం సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా జి.బి.ఆర్ విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంటు శ్రీ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), జి.బి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ జి. హరిప్రసాద్, హెచ్.ఎం. రామారావు, ప్రైమరీ హెచ్.ఎం. భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్.ఎం. కామాక్షి, మేనేజ్మెంట్ ఇంచార్జు శ్రీ వెంకట రెడ్డి మరియు వెంకట రెడ్డి, అకాడమిక్ కో- ఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి, గేమ్స్ డైరెక్టర్ మహేంద్ర రెడ్డి, ఏవో ఆచారి ఆ విద్యార్థినిని మరియు ఆమెకు అత్యుత్తమ శిక్షణనిచ్చిన కోచ్ లు సురేష్ కుమార్, నగేష్ లను అభినందించారు.

# పాత కోరంగిలో అగ్నిప్రమాదం


### అగ్నికి ఆహుతైన తాటాకిల్లు - నిరాశ్రయులైన వృద్ధ దంపతులు





**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 8:** మండల పరిధిలోని కోరంగి పంచాయతీ పాత కోరంగి గ్రామంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించి తాటాకిల్లు అగ్నికి ఆహుతయింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు చేకూరి అమ్మన్న, కళావతిలు ఆ ఇంట్లో గత 40 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. అయితే తెల్లవారుజామున ఆరు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఇంటి పై కప్పు నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. అది గమనించిన స్థానికులు హటాహుటిన అక్కడికి వెళ్లి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఇంట్లో ఉన్న కళావతిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న మంచాలు, బీరువా, టేబుల్ ఫ్యాన్ తదితర వస్తువులన్నీ ఖాళీ బూడిదయ్యాయి. ఇటీవలే తీసుకున్న రూ. 4 వేల పింఛన్ కళ్ళముందే తగలబడి పోవడంతో అమ్మన్న బోరున విలపించాడు. ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోవడంతో ఆ వృద్ధ దంపతులు కట్టుబట్టలతో మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాళ్లరేవు విద్యుత్ శాఖ ఏఈ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్, ఎంపీటీసీ సభ్యురాలు పోతుల రత్నకుమారి, కూటమి నాయకులు టేకుమూడి లక్ష్మణ రావు, కొప్పిశెట్టి బాబి,పొన్నమండ రామలక్ష్మి, అత్తిలి బాబురావు తదితరులు పరామర్శించారు.

# ఘనంగా మాజీ ఎంపీటీసీ ముంతాజ్ జన్మదిన వేడుకలు



**పల్నాడు, నవంబర్ 8, (మనసులో మాట):** పెదకూరపాడు టిడిపి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు షేక్ ముంతాజ్ పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముంతాజ్ కు తినిపించారు. లేడీ డైనమిక్ లీడర్ ముంతాజ్ అని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా రాత్రి అయినా పగలైనా తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసే నాయకురాలు ముంతాజ్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకొని పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తుందని పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



## కోనసీమ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి

# సమిష్టిగా కృషి చేద్దాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి అచ్చెన్న నాయుడు

**అమలాపురం (మనసులో మాట) నవంబరు 8:** కోనసీమ జిల్లాను అన్ని రం గాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని వ్యవసాయ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి కె అచెన్న నాయు డు అన్నారు. శనివారం జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. ఇటీవల సంభవించిన మొ%శీ%థా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలు, వ్యవ సాయ ఉద్యాన పౌరసరఫ రాలు మార్కెటింగ్, విద్యుత్ వివిధ రెవెన్యూ సమస్యలు వైద్యవసతుల కల్పన పశు సంవర్ధన పాడి పరిశ్రమల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సంద ర్భంగా మంత్రి అచ్చెన్న నాయుడు మాట్లటడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతిని ధులు అధికారులు సమన్వయంతో సమర్థవంత మైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు . మొ%శీ% థా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర నుండి క్షేత్రస్థాయి జిల్లా యంత్రాంగం ప్రజాప్ర తినిధులు భాగస్వామ్యంతో చేపట్టిన ముందస్తు హెచ్చ రికలు తీసుకున్న చర్యలు సఫలీకృతం కావడంతో నష్టాలను నివారించ గలిగామన్నారు. అయిన ప్పటికీ దురదృష్టవశాత్తు ఒక మహిళ చెట్టు పడి చనిపోవడం దురదృష్టకర మన్నారు .తుఫాను ప్రభావిత మండలాలలో పంట గృహ, ఆస్తి నష్టాలు అంచనా రూప కల్పన ప్రక్రియ ఈనెల 7 తో ముగిసిందన్నారు. రైతుల సకాలంలో నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ ఉద్యాన అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పంటల పరిస్థితిపై వివరాలు అం దించారు. బాధిత కుటుం బాలకు అందిన పునరా వాస తాత్కాలిక సహాయక ఉపశ మన చర్యలను అడిగి తెలు సుకున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతీ నిరుపేదకు చేరాలని, లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్య మని ప్రజలకు మంచి పాలనను అందించాలన్న దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలు వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు కమిటీ సభ్యు లకు వివరించారు. వ్యవ సాయంపై ఆధార పడిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుం ఉండేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను మంత్రికి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు. జిల్లాలో సమస్యగా ఉన్న డెల్టా ఆధునికరణ డ్రైనేజీలలో పూడుకు తీత పనుల కొరకు 12 కోట్లు సర్వే కి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన లు క్రోడీకరించి డెల్టా డ్రైనేజీ పూడికతీత ఆధునీకరణ వ్యవస్థకు అవసరమైతే బ్యాంకు రుణం ద్వారా చర్యలు చేపట్ట నున్నట్లు మంత్రి వెల్లడించారు. తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రాలకు వచ్చిన ముంపు బాధితు లకు పునరావాస ఉపశ మన కార్యక్రమాల్లో భాగం గా 25 కేజీలు బియ్యం ఐదు రకాలు నిత్యవసరాలు తో పాటుగా 3వేల రూపా యల తాత్కాలిక ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. తుఫాన్ హెచ్చరికలు మూలంగా చేపల వేట కోల్పోయిన మత్స్యకార, చేనేత రంగ కార్మిక కుటుం బాలకు 50 కేజీలు బియ్యం ఐదు రకాలు ఇచ్చే అవస రాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పంట నష్టపరిహారాలను హెక్టా రుకు 17 వేల నుండి 25 వేలకు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు. అరటి నష్టపరి హారంగా హెక్టారుకు 35వేలుఇస్తున్న ట్లు వెల్లడించారు. జిల్లాలో 99.5 శాతం ఈ క్రాప్ నమోదు కావడం జరిగిందని, ఈ నెల 11 వరకు మిగిలిన శాతాన్ని పూర్తిచేసి నూటికి నూరు శాతం నమోదు చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే మూలంగా ఉత్పన్న మవుతున్న రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మండలానికి మూడు రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్రంగా సర్వే చేపడుతూ భవిష్య త్తులో రెవెన్యూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరచుకున్న




వారికి భూముల క్రమబ ద్ధీకరణ కింద శాశ్వత హక్కుల పట్టాలు జారీ చేస్తున్నామన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు కోనసీమ జిల్లా వ్యవసాయ ఆధారిత పల్లపు ప్రాంత మని అత్యంత ప్రధానంగా ముంపు బెడదను నివారించాలని ముక్తకంఠంతో మం త్రివర్యులను కోరారు. అమలాపురం, మండపేట ప్రాంతాలలోని అసంపూర్తి గా ఉన్న టిడ్కో గృహ నిర్మాణా లను పూర్తిచేసి మార్చి నెలలో సామూహి కంగా లబ్ధిదారులతో గృ హప్రవే శాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాల కొరకు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ను పరిగణన లో తీసుకుని నివేశన స్థలం తో పాటు ఇల్లు మంజూరు చేయడా నికి చర్యలు చేపడతామ న్నారు. జిల్లావ్యాప్తంగా 18 శాఖలకు సంబంధించి నష్ట అంచనాలను రూపొందించి సమర్పించడం జరిగింద న్నారు. కొబ్బరి చెట్టుకు నష్టపరిహారంగా 1500 చెల్లించడం జరుగుతుంద న్నారు. బీమా ప్రీమియం ఉన్న రైతులకు బీమా పరి హారాలు కూడా అందిం చడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిర్దేశించిన టార్గెట్ 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు గా ఉందన్నారు. తుఫాన్ కు ముందు జిల్లా వ్యాప్తంగా వరిపంట దిగుబడి 4 లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కాగా తుఫాన్ అనంతరం పంటలు దిగుబడి 3, 57, వేలుగా ఉందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇచ్చిన టార్గెట్ దాదాపుగా సరిపోతుందన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతులు వద్ద ఇబ్బందులు పెట్టకుండా సేకరించాలని మంత్రివర్యులు సూచిం చారు. ధాన్యం భద్రపరుచు కునే నిమిత్తం అవసరమైన మేరకు సరఫరా కాబడిన తార్పాలిన్లు సమకూర్చా లన్నారు. ప్రభుత్వాలు మంజూరు చేసే పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సమాచారాన్ని జిల్లా స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్ర తినిధులకు తెలియజేసి వారి భాగస్వామ్యంతో ఆయా నిర్మాణాలద్వారా వస తుల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేస్తూ ఆయా వసతు లు సంక్షేమ ఫలాల లబ్ధిని చిట్టచివరి లబ్ధిదారుని వరకు అందించాలన్నారు. పలువురు ప్రజా ప్రతిని ధులు లేవనెత్తిన అంశాల పట్ల అధికారులు తక్షణమే స్పందించి ఆయా గ్యాప్ ల ను పూరించేందుకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గ్రామ సచివా లయాన్ని విజన్ యూనిట్ గా నియోజ కవర్గం విజన్ డాక్యుమెంట్ కార్యాలయం గా ప్రకటించిందని వాటి ద్వారా ప్రజలకు సుపరి పా లన అందించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న హెల్త్ సెంటర్లలో తాత్కాలి కంగా సిబ్బందిని నియమించి ఆరోగ్య సేవలు పునరుద్ధ రించాలన్నారు. నరేగా అనుసంధానంతో సెల్ఫ్ ఆఫ్ వర్క్ ప్రకారం పనులు చేపడుతూ 100 పని దినాలు కల్పించాలని ఆదేశిం చారు. ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందేలా జలవనరుల శాఖ ప్రతిపా దనలను రూపొందించి ఆ మేరకు నిధులు కోరుతూ రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించాలన్నా రు. కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధి కారుల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ ఆర్ మహేష్ కుమార్, డిఆర్ఓ కె మాధవి, శాసన మండల సభ్యులు పేరా బత్తుల రాజశేఖర%శీ%, తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రా యిల్, కె సూర్యనారాయణ రావు, శాసనసభ్యులు ఏ ఆనందరావు, బండారు సత్యానందరావు వేగుళ్ళ జోగేశ్వరరావు, దేవవర ప్రసాద్ గిడ్డి సత్యనా రాయణ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.




## పీడబ్ల్యుడి సిఎల్ఆర్ ఉద్యోగుల దీక్షకు తోట మద్దతు

**యానాం (మనసులో మాట), నవంబరు 8:** గత మూడు రోజులుగా యానాం ప్రజా పనుల శాఖ సిఎల్ఆర్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు ప్రముఖ వ్యాపారి తోటరాజు మద్దతు తెలిపారు. స్థానిక పిడబ్ల్యుడి కార్యాలయం వద్ద ఉద్యోగులు చేస్తున్న దీక్షను ఉద్దేశించి తోట మాట్లాడారు. గత 20 ఏళ్ల నుండి సేవలు అందిస్తున్న సిఎల్ఆర్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య జీవిత భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఉద్యోగులు రిటైర్మెంట్ స్టేజిలో ఉన్న ప్రభుత్వం నుండి ఎటువంటి సదుపాయాలు రాని దుస్థితి నెలకొని ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి వాళ్ల పదోన్నతులకు పుదుచ్చేరి గవర్నర్ కే. కైలాసనాథన్ సీఎం ఎన్. రంగస్వామి, చీఫ్ సెక్రెటరీ, పిడబ్ల్యుడి మంత్రులు ఉన్నతాధికారులు దీనిపై ఒక నిర్ణయం తీసుకుని పదోన్నతులు కల్పించాలన్నారు. ఉద్యోగులు చేసే ఆందోళనకు తన వంతు సంపూర్ణ మద్దతు ఇస్తానని అవసరమైతే పాండిచ్చేరి వెళ్లి అసెంబ్లీ ఎదుట ధర్నా చేసేందుకు సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అరదాడి పోసియ్య ఉద్యోగ సంఘాల నాయకులు చెల్లి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 25000 తక్షణ సహాయం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 8..** జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో శనివారం ఉదయం కారు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలు పాలైన నలుగురు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘటన స్థలానికి చేరుకుని సకాలంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విషయం తెలియజేసిన వెంటనే చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలు తక్షణ సహాయంగా అందించాలని ఆదేశించడంతో జగ్గంపేట మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందినమోర్తా కొండయ్య కుటుంబానికి 25000 అందించారు. అనంతరం ప్రత్తిపాడు మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్తా ఆనందరావు కుటుంబానికి ఏలేశ్వరం గ్రామానికి చెందిన కాకాడ రాజు కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున అందజేశారు.అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి జి జి హెచ్ సూపరెండెంట్ని కలుసుకుని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, జంపన రవి వర్మ, మంచి కంటి శ్రీను, జ్యోతుల కోటేశ్వరరావు, జంపన చిరంజీవి తదితరులు ఉన్నారు.



స్వామి వారికి

## ప్రత్యేక పూజలు

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 8:** ముమ్మిడివరం మండలం పల్లెపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక మూడవ శనివారం పురస్కరించుకొని స్వామి వారికి తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించి సంస్కృతి కార్యక్రమం లు తిలకించారు. నూతనంగా నిర్మించబడిన అరుణాచలేశ్వర ఆలయంలో భక్తులు గిరిప్రదక్షిణ చేసి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. శనివారం ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## దొంతమూరు బ్రిడ్జి సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# దృష్టికి తీసుకెళ్తాం

### ఏలూరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పూట నానిబాబు





**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబర్ 8:** పిఠాపురం మండలం దొంతమూరు నుంచి చిన్న జగ్గంపేట పేట గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలోని సుద్దగడ్డ కాలువపై 12 సంవత్సరాల క్రితం ప్రారంభించిన బ్రిడ్జి నిర్మాణం ఇప్పటికీ అసంపూర్తిగా ఉండి బ్రిడ్జికి ఇరువైపులా ర్యాంపు లు లేని కారణంగా వాహన రాకపోకలు పూర్తిగా ఆగిపోయి, 12 సంవత్సరం నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ సమస్యని డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ తెలిసేలా గత రెండు రోజులు నుంచి శాంతియుత ధర్నా చేపట్టారు. ఆ ధర్నా స్థలానికి ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పూట నానిబాబు చేరుకొని రైతులతో మాట్లాడి, బ్రిడ్జి స్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండిపోవడం వల్ల రాకపోకలకి చాలా ఇబ్బందులు పడుతు న్నామని త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి రాకపోకలు సులభతరం చేయాలని పూట నానిబాబు ని రైతులు కోరారు.అనంతరం ఏలూరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ పూట నానిబాబు మాట్లాడుతూ.... మీ సమస్యను డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి తక్షణమే తెలియజేస్తామని అన్నారు, అంతేకాకుండా త్వరలోనే ఈ బ్రిడ్జి నిర్మాణ పనులకు అడ్డుపడుతూ కోర్టులో వేసిన రైతులతో మాట్లాడి బ్రిడ్జి పనులు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకు ంటుందని, మీకు న్యాయం తప్పక జరుగుతుంది" అని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యను శాంతియుతంగా ప్రస్తావించిన రైతుల తీరును ఆయన అభినందించారు.



## ప్రేమించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 8:** బాలికను నమ్మించి మోసం చేసిన ఘటనలో అమీనాబాద్ గ్రామానికి చెందిన కోడా అంజిబాబు అని వ్యక్తిని అరెస్టు చేసినట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు. సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం అమీనాబాద్ గ్రామానికి చెందిన మైనర్ బాలికతో అదే గ్రామానికి చెందిన కోడా అంజిబాబు గత సంవత్సరం నుండి ప్రేమ సంబంధం పెట్టుకున్నాడన్నారు. తాను ఆమెను పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి 2025 ఫిబ్రవరిలో ఆమె కుటుంబ సభ్యులు లేని సమయంలోఆమెతో ఏకాంతంగా గడిపి బాలిక గర్భధారణకు కారణమయ్యాడు.దాంతో బాలిక గర్భవతి అవడంతో ముద్దాయి ఆమెకు అబార్షన్ మాత్రలు ఇచ్చి గర్భాన్ని విచ్ఛిన్నం చేసి ఆమెను పెళ్లి చేసుకునేందుకు నిరాకరించాడని బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదో తేదీ బుధవారం నాడు ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడిందన్నారు. దర్యాప్తులో ఆరోపణలు నిజమని తేలిన నేపథ్యంలో ముద్దాయిని కోర్టులో హాజరు పరిచేందుకు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## భక్తులతో పోటెత్తిన శివకేశవ ఆలయాలు




**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 8..** కార్తీక మాసం శనివారం ర్యాలీ గ్రామంలో శివాలయం జగన్మోహిని కేశవ స్వామి ఆలయం లోశభక్తుల వేకువ జామునే స్థానమాచరించి ఉమా కమండలేశ్వర, జగన్మోహిని కేశవ స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన వసంతపు వెంకటేష్ మౌనిక దంపతులు రూ ఏడు వేలు 500 విరాళం అందజేశారు. వెంకటరమణమూర్తి తాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి ఆశీర్వచనం శేష వస్త్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాస్ దత్తు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల పోరాట స్ఫూర్తితో

# అడ్డుకొండ భూమిని సాధించుకుందాం





**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 8..** ఈనెల 11వ తేదీన కాకినాడ జిల్లా జగ్గంపేటలో జరిగే విప్లవ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మల్లిశాల,కే గోపాలపురం మధ్యలో ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూమి అయిన అడ్డుకొండ (585 ఎకరాల) భూమిని రెండు గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు పంచి పెట్టాలని పోరాటం సాగిస్తూనే ఉన్నాం.కానీ ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆ భూమిని పేద ప్రజలకు దక్కనీయకుండా చూస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకున్న స్థానిక నియోజకవర్గం కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కూడా ఈ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నారని,ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన అన్నారు .ఈ భూమి కోసం అనేక గొడవలు, కేసులు, నిర్బంధాలు పద్దారని,ఇప్పటికీ కూడా కోర్టులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారని,ఈ విషయం ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. పేద ప్రజలు అభివృద్ధి చెందాలంటే ,వారి జీవన విధానం మెరుగుపడాలంటే భూమి ఒక్కటే మార్గమని ఆయన వివరించారు. ఇండస్ట్రియల్ వద్దు- పంట భూమి ముద్దు అనే నినాదంతో పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే నవంబర్ మాసమంతా విప్లవ అమరవీరులు స్మరించుకుంటూ జగ్గంపేటలో 11, కాకినాడలో 15, రంపచోడవరంలో 22, రాజమండ్రిలో 25 ,తేదీలలో జరిగే విప్లవ అమరవీరులు సంస్మరణ సభలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ,రైతులు, కూలీలు పాల్గొని జయప్రదం చేస్తారని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టీ యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకుడు కర్నాకుల రామలింగేశ్వర రావు, గ్రామ నాయకుడు మరుకూర్తి అబ్బులు ,అప్పారావు ,బోడ పూర్తి అప్పారావు, బోడకుర్తి అన్నారం, ముత్త చంద్రరావు. ఆగంటి అప్పారావు, కుంకునుపుడి శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్డీవో దర్యాప్తు




**పెద్దాపురం, (మనసులో మాట) నవంబర్ 8..** సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, ట్రైనీ కలెక్టర్ మనీషా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం రాత్రి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనపై దర్యాప్తు నిర్వహించారు. సామర్లకోట పట్టణానికి చెందిన ఒక వ్యక్తి వైద్య సేవల కోసం ఆసుపత్రికి రాగా, వైద్యులు అందుబాటులో లేకపోవడం, సకాలంలో వైద్య సేవలు అందించకపోవడంతో ఆ వ్యక్తి మృతి చెందారు. దీనిపై శుక్రవారం రాత్రి స్థానికులు వివిధ పార్టీల నేతలు భారీ ఆందోళన నిర్వహించారు. అందుబాటులో లేకపోవడం సిబ్బంది వాట్సఅప్ వైద్యుమ్ నిర్వహించడం వంటి ఘటలపై మున్సిపల్ వైస్ చైర్మన్ జాన్ మోజేష్, పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు భారీ ఆందోళన చేశారు. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో ఆర్డిఓ మల్లిబాబు, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, లావణ్య కుమారి, డాక్టర్ యశోదమ్మ, డాక్టర్ స్వప్న తదితరులు ఆసుపత్రిలో సూపర్డెంట్ అమల, ఇతర డాక్టర్లు డాక్టర్లు, సిబ్బందిని విచారించారు. వైద్యులు నిర్లక్ష్యం వల్లే ఒక వ్యక్తి మృతి చెందడం జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ జాన్ మోజేష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఆర్డిఓ మల్లిబాబుకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి లో జరిగిన ఘటన, వైద్యుల పనితీరు తదితర అన్ని విషయాలను జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని ఆర్డిఓ మల్లిబాబు తెలిపారు.

# అవినీతికి ఆనవాళ్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు!



- ▶▶ నిషేధిత భూములకి రిజిస్ట్రేషన్ లు
- ▶▶ ప్రైవేట్ లేఖర్లు దందా
- ▶▶ డబ్బులిస్తే ఏ పనైనా సాధ్యమే
- ▶▶ గత 5 రోజులుగా కొనసాగుతున్న అనిశా దాడులు
- ▶▶ కోనసీమ లో కూడా అనిశా దాడులు జరిగాయని సమాచారం

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 8:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి జగమెరిగిన సత్యం. ఆ సంగతి అటు జనానికీ, ఇటు ప్రభుత్వానికీ బహిరంగ రహస్యం. అందువల్ల భూములు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేయించుకునే వారు అక్కడ లంచాల గురించి మానసికంగా సిద్ధపడతారు. కొనుగోలుదార్లు, రిజిస్ట్రార్ ఆఫీసుల్లో సిబ్బందికి మధ్య దస్తావేజు లేఖర్లే (డాక్యుమెంట్ రైటర్లు) దళారులుగా వ్యవహరిస్తారు. మిగతా ప్రభుత్వ శాఖల్లో చాటుమాటుగా అవినీతి, లంచాల వ్యవహారాలు సాగుతుంటాయి. కానీ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మాత్రమే పబ్లిక్‌గా జరుగుతాయి. అయినా అక్కడ అవినీతి గురించి ఏ ప్రభుత్వమూ సీరియస్‌గా తీసుకోదు. ఇక అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కూడా అంతగా పట్టించుకోదు. ఎవరైనా ఫలానా రిజిస్ట్రార్ ఆఫీసులో అవినీతి పెచ్చుమీరుతుందనో, అదుపు తప్పుతుందనో ఫిర్యాదు చేస్తేనే అక్కడకు వెళ్లి తనిఖీలు చేస్తుంటారు. లేదంటే అటుపక్కే తొంగి చూడరు. ఆంధ్రప్రదేశ్ లో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒక్క సారిగా రిజిస్ట్రేషన్ ఆఫీసులపై ఎటాక్ చేశారు. ఏకంగా 120 ఆఫీసుల్లో సోదాలు చేశారని సమాచారం... నాలుగు రోజులుగా ఇంకా కొనసాగుతున్నాయి

డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు 15 ఉన్నాయ్. ప్రైవేట్ లేఖర్లు 250-300 మంది వరకూ ఉన్నారు. ఈ జిల్లాలో నిత్యం జరిగే రిజిస్ట్రేషన్ లు సుమారుగా 300 వరకూ జరుగుతున్నాయని సమాచారం. ఈ జిల్లా లో ముమ్మిడివరానికి చెందిన వాణిజ్య స్థలాన్ని కొంతమంది అక్రమ మార్గం లో రాజమండ్రి రిజిస్టార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆ స్థలం యజమాని అధికారులకి పిర్యాదు చేశాడు. అయినవిల్లి మండల పరిధిలో మడుపల్లె గ్రామం లో 2.14 ఎకరాల దేవాలయ భూమి ని 2023 లో తాళ్లరేవు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో వేరే వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేశారని 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్నా పట్టించుకోలేదని అర్చకులు కలెక్టర్ కి పిర్యాదు చేశారు. ఈ కోనసీమ జిల్లాలోనే సెప్టెంబర్ 1 న రూ. 17 వేలు లంచం తీసుకుంటుండగా ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్ట్ కూడా చేశారు

**రిజిస్ట్రేషన్ ఆఫీసులు అంటేనే అవినీతికి కేరాఫ్ :**
ఎన్ని సంస్కరణలు తెచ్చినా.. వారి అవినీతి అంతకంతకూ పెరుగుతూనే ఉంటుంది కానీ తగ్గడం లేదు. ఈ ఫిర్యాదులు పెరిగిపోవడంతో వాటి సంగతి తేల్చాలని.. సంస్కరణలు తేవాలని ప్రభుత్వం గట్టిగా భావిస్తోంది.

**సామాన్యులకు లంచాల పోటు - అంతకు మించి అక్రమాలు:**
సామాన్యుడు రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి ఓ ఆస్తి లేదా మరో అంశంపై రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే.. ప్రభుత్వానికి కట్టినంత ఫీజు లంచంగా చెల్లించాలి. అది నేరుగా కాదు. బ్రోకర్ ఉంటాడు. అసలు రిజిస్ట్రేషన్ ఆఫీసు అంతా డాక్యుమెంట్ రైటర్ల పేరుతో ఉండే బ్రోకర్ల రాజ్యమే. ఈ అవినీతిని ఎవరూ ఆపలేకపోతున్నారు. ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. అయితే ఈ లంచాలకు తోడు.. భూఅక్రమాలు ఇప్పుడు పెను సమస్యగా మారాయి.

**ఇష్టం వచ్చినట్లుగా రికార్డుల మార్పు:**
రిజిస్ట్రేషన్ కార్యాలయాలే భూ వివాదాలకు అడ్డాగా మారుతున్నాయి. డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఓ సర్వే నెంబర్ బదులు మరో సర్వే నెంబర్ తో గందరగోళం సృష్టిస్తున్నారు. ప్రభుత్వ భూములు దిగమింగడానికి ఇతరులతో కలిసి కుట్రలు చేస్తున్నారు. ఈ ఆరోపణలు అంతకంతకూ పెరిగిపోతూండటంతో ప్రభుత్వం ఏసీబీకి భారీ ఆపరేషన్ చేపట్టేందుకు అనుమతి ఇచ్చింది.

**పూర్తిగా ఆపలేరు కానీ.. కంట్రోల్ చేయవచ్చు :**
రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతిని పూర్తిగా తొలగించాలంటే చాలా సమయం పడుతుంది. ఎన్నోసంస్కరణలు తీసుకు రావాలి. కానీ ఇప్పటికిప్పుడు అవినీతి తగ్గించి ప్రజల్ని పీడించకుండా.. భూవివాదాలు రాకుండా చేయడానికి అవకాశం ఉంది. అదే భయం కల్పించడం. ఆ భయం కల్పించి.. పనులు కాస్త జాగ్రత్తగా అయ్యేలా చూడాలి. ఏసీబీ దాడులతో అలాంటి భయం ఏర్పడితే అంత కంటే సామాన్యులకు కావాల్సింది ఏముంటుంది

ఇలా ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి లేకుండా ఒక్క సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కూడా లేదంటే అతిశయోక్తి కాదు. ఆయా రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏడాదికి సగటున ఒకట్రెండు సార్లు కూడా ఏసీబీ దాడులు జరగడం లేదు. దీన్ని ఆసరాగా చేసుకుని రిజిస్ట్రార్లు, వారి సిబ్బంది నిర్భీతిగా, నిశ్చింతగా తమ దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఒక్కోసారి ఏసీబీ దాడులు చేస్తుందన్న సమాచారం ముందుగానే రిజిస్ట్రార్ ఆఫీసులకు ముందుగానే ఉప్పందుతోంది. దీంతో వారు ఏసీబీ అధికారులు తనిఖీలకు రాకముందే సెలవుపై వెళ్లిపోతున్నారు. దీన్నిబట్టి ఏసీబీ, రిజిస్ట్రార్ ఆఫీసుల సిబ్బంది మధ్య ఎంతటి సత్సంబంధాలున్నాయో స్పష్టమవుతుంది.

**అక్రమాలు, అవకతవకలు ఇలా:**
స్టాంపు డ్యూటీ, చలానా, రిజిస్ట్రేషన్ ఫీజు వంటివన్నీ బ్రోకర్లే చూస్తారు. గతంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోనే చేయించుకోవలసి వచ్చేది. కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం ఆ నిబంధనను సడలించి రాష్ట్రంలో ఏ రిజిస్ట్రార్ కార్యాలయంలోనైనా (ఎనీవేర్ రిజిస్ట్రేషన్) చేయించుకునే వెసులుబాటు కల్పించింది. ఇదే వారికి కాసుల వర్షం కురిపిస్తోంది. ఇలా ఎనీవేర్ రిజిస్ట్రేషన్‌లో ఎక్కువ అవకతవకలు జరుగుతున్నట్టు ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. కొన్నిచోట్ల డాక్యుమెంట్ రైటర్లు, బ్రోకర్లు, రిజిస్ట్రార్లు, కార్యాలయాల సిబ్బంది, అధికారులు కుమ్మక్కై.. నిషేధిత భూములను కలెక్టర్ అనుమతి లేకుండా తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా మామూళ్లు ఇవ్వని వారికి ఏవేవో కొర్రీలు పెట్టి రిజిస్ట్రేషన్లు చేయడం లేదు. మామూళ్లిస్తే లోపాలున్నా ఓకే అంటున్నారు. ఒక్కో లిటిగేషన్/లొసుగుకు ఒక్కో రేటు నిర్ణయించి అక్రమాన్ని సక్రమం చేస్తున్నారు. ఇలా కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రోజుకు రూ.లక్షల్లో మామూళ్లు వసూలు చేస్తున్నారు. కాసులు కురిపించే చోటకు రూ.లక్షలు చెల్లించి..కొన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు ఏడాదిలోనే రూ.కోట్లను కురిపిస్తున్నాయి. అలాంటి చోట పోస్టింగ్ కోసం పై అధికారులకు సబ్ రిజిస్ట్రార్లు రూ.లక్షల్లో ముడుపులు సమర్పించుకుంటున్నారు. అందువల్ల బహిరంగంగానే వీరు భారీగా మామూళ్లు వసూలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోరు. కొంతమంది ఏసీబీ అధికారులు/ సిబ్బందిని కూడా ప్రసన్నం చేసుకుని తమ జోలికి రాకుండా చూసుకుంటారన్న ఆరోపణలున్నాయి. అలాంటి వారి నుంచి దాడులపై ముందస్తు సమాచారం అందిస్తున్నారన్న ప్రచారం కూడా ఉంది.

ఒక్కో పనికి ఒక్కో రేటు..సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి ఒకే మాదిరిగా ఉండదు. ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయిస్తారు. అవతలి వ్యక్తి అవసరాన్ని, అత్యవస రాన్ని, లొసుగులను గుర్తించి అందుకనుగుణంగా బేరం కుదుర్చుకుంటారు. వివాదాల్లో ఉన్న భూములకు 'సెప'రేటు' ఉంటుంది. ఇక సాధారణ రిజిస్ట్రేషన్ల విషయానికొస్తే రిజిస్ట్రేషన్ విలువలో సగటున ఒక శాతం మొత్తాన్ని రిజిస్ట్రార్, ఆఫీసు సిబ్బందికి లంచంగా చెల్లించాల్సిందే. ఆ సొమ్మును పర్సంటేజీల ప్రకారం పంచుకుంటారు. గతంలో దస్తావేజు లేఖర్ల ద్వారా మామూళ్ల వసూలు జరిగేది. ఇప్పుడు నేరుగా కాకుండా తమ బినామీలకు ఫోన్/గూగుల్ పేల ద్వారా చెల్లింపులు చేయించుకుంటున్నారు. ఎవరికీ దొరక్కుండా కొన్నాళ్ల తర్వాత మరో నంబరు ఇస్తున్నారు. నేరుగా రిజిస్ట్రేషన్లు చేయించుకునే వీలున్నా.. దళారులు, డాక్యుమెంట్ రైటర్లతో పనిలేకుండా నేరుగా రిజిస్ట్రేషన్లు చేయించుకునే వీలున్నా ఎక్కడా అది అమలు జరగడం లేదు. ఒక్క శాతం మంది కూడా అలా చేయించుకోవడం లేదు. ఒకవేళ ఎవరైనా అలా వెళ్తే వారికి చుక్కలు చూపిస్తారు. సవాలక్ష కొర్రీలతో వెనక్కి పంపుతారు. ఆ బాధలు పడలేక బ్రోకర్లను ఆశ్రయించి వారితో తమ పనులు, రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. ఒక శాతం మామూళ్లివ్వాల్సిందే.. ఇక సాధారణంగా జరిగే ఆస్తుల రిజిస్ట్రేషన్లలో రిజిస్ట్రేషన్ విలువలో ఒక శాతం సొమ్మును రిజిస్ట్రార్‌కు, కార్యాలయ సిబ్బందికి ఇవ్వాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ వాల్యూలో 7.5 శాతం ప్రభుత్వానికి చెల్లించాలి. మామూళ్లు మరో శాతం ఇవ్వాలి. ఈ లెక్కన పది లక్షల విలువైన ఆస్తికి రూ.8 వేలు లంచంగా సమర్పించుకోవాలి. దీనికి దస్తావేజు లేఖరి ఫీజు అదనం. డాక్యుమెంట్ రైటర్ ఉదయమే తన రిజిస్ట్రేషన్లు ఎన్ని ఉన్నాయో రిజిస్ట్రార్లకు చెబుతారు. సాయంత్రానికి ఆ మేరకు మామూళ్లు చెల్లిస్తాడు. లెక్కల్లో తేడా వస్తే తర్వాత రిజిస్ట్రార్ నుంచి ఇబ్బంది వస్తుందన్న భయంతో లేఖర్లు చెల్లింపులు జరుపుతారు.

**గోడకు వేలాడే దిష్టిబొమ్మలవి:**
రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లావాదేవీలు నిర్వహించుకునే వారి కోసం నిబంధనలు, సదుపాయాలు తెలియజేసే సిటిజన్ చార్టర్ గోడలకు వేలాడదీసి ఉంటాయి. రిజిస్ట్రేషన్ పేపర్లు ఎన్ని రోజులు/గంటల్లో పూర్తి చేస్తారో అందులో ఉంటాయి.. వాటిపై నిబంధనలతో పాటు లంచాలకు తావులేదని తాటికాయంత అక్షరాలూ కనిపిస్తాయి. కానీ వాటిని అమలు చేసేవారు గాని, పాటించే వారు గాని ఉండరు. దీంతో అవి గోడకు వేలాడే దిష్టిబొమ్మలుగానే దర్శనమిస్తాయి.



## సైబర్ నేరాల పై అవగాహన

**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 8..** ప్రస్తుత డిజిటల్ యుగంలో రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు మరియు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం కోనపాప పేట, అమీనాబాద్, తదితర ప్రాంతాలలో సైబర్ నేరాల అవగాహనలో భాగంగా పలు సూచనలను ప్రజలకు సీఐ శ్రీనివాసు తెలియజేశారు.

సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని,తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, మెసేజ్ లింక్‌లను క్లిక్ చేయడం ద్వారా ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్‌లు, నకిలీ పెట్టుబడి పథకాలు మరియు ఉద్యోగ ప్రకటనల పట్ల ఆకర్షితులు కావొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీ వివరాలు మరియు వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. విద్యార్థులు మరియు మహిళలు సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నకిలీ అకౌంట్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పాడ కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా స్కాలర్షిప్ దరఖాస్తుల ఆహ్వానం

**ప్రతిభకు ఆర్థికంగా వెనుక బడి ఉన్నా విద్యార్థులకు తోడ్పాటు అందించేదుకు ప్రతిభ స్కాలర్షిప్‌లు ఇచ్చే ట్రస్ట్**

**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 8** ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనకబడి ప్రభుత్వ,ఇతర ఆర్థిక సహాయం లభించని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో, అమెరికాలో స్థిరపడిన ఎన్నారై చెక్కపల్లి రమేష్ ట్రష్టి గా 2012-2013 సంవత్సరం నుండి ప్రతిభ స్కాలర్షిప్ ట్రస్ట్ ను ప్రారంభించాము. అయితే 2025 -2026 సంవత్సరంలో ఐఐటి,నీట్, జేఈఈ, మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సుల్లో జాయిన్ అగుటకు ఎంసెట్లో 10వేల లోపు ర్యాంక్ సాధించి, ఆర్థికంగా బాగా వెనుకబడిన విద్యార్థులలో ఒక్కొక్కరిని ఎంపిక చేసి,ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనం అందజేస్తారు. తదుపరి సంవత్సరం కూడా అదే ప్రతి కనబరిస్తే ప్రతి సంవత్సరం ఆకోర్స్ చివరి వరకు ఉపకార వేతనం అందజేయబడుతుంది. దరఖాస్తులను ఈ కింది తెలిపిన ఫోన్ నెంబర్ల నుండి వాట్సప్ ద్వారా పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తులను వరుపుల తమ్మయ్య బాబు, శ్రీ గణపతి వెంకట సాయి బ్యాంకర్స్,ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా,ఏలేశ్వరం-533429. అనే చిరునామాకు పంపించాలని ట్రస్ట్ కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖాన్, వి ఎస్ ఆర్ గోపాల్, వి వి ఎస్ ఎస్ ఆర్ మూర్తి, లు తెలియజేశారు. ఇతర వివరములకు 9949422468, 8555870079, 9948417174, 9951367872. నెంబర్లకు సంప్రదించగలరు.

## గోనేడ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జ్యోతుల నవీన్




**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబర్ 8..** కిర్లంపూడి మండలం గోనేడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు నీలం సూరిబాబు సతీమణి గోనేడ మాజీ సర్పంచ్ నీలం వెంకయ్యమ్మ (బేబీ) ఇటీవల మరణించడంతో శనివారం గోనేడ లోని వారి స్వగృహంలో బేబీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుమారుడు నీలం సురేంద్రను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆయన వెంట రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అనుకూల శ్రీకాంత్, తూము కుమార్, గోకాడ సత్యనారాయణమూర్తి, మాదారపు జేజేలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాలు నిలిపివేత



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 8...** డి ఏ పి , యూరియా తోపాటు ఎరువులు కంపెనీలు తయారు చేసే ఇతర ఉత్పత్తులను విక్రయించాలని ఎరువులు కంపెనీలు నిబంధనలను విధించడంతో తాము విక్రయించలేమంటూ కాజులూరు మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తలాటం వెంకటరమణ తెలిపారు .శనివారం మండల కేంద్రమైన కాజులూరులో మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు .ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ అదనపు ఉత్పత్తులు అమ్మాలని షరతు డీలర్లుకు ఆగ్రహం కలిగించిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎరువులు బస్తాలపై ముద్రించిన ధరల కంటే ఎక్కువ అమ్మకాలు చేయరాదని నిబంధన విధించడం జరిగిందని దీంతోపాటు కంపెనీలు తయారు చేసే అదనపు ఉత్పత్తిని కూడా తప్పనిసరిగా విక్రయించాలని విధించడంతో విదిలేని పరిస్థితుల్లో ఎరువుల విక్రయాలను సోమవారం నుండి నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైతు అనేది భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభం కానీ ఈ మధ్యకాలంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న కొన్ని చర్యలు రైతులలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయనీ తాజాగా కొన్ని ప్రాంతాల్లో ఎరువుల విక్రయాలను నిలిపివేసి, "అదనపు ఉత్పత్తులు కొనుగోలు చేయాలి" అనే షరతుతో మాత్రమే ఎరువులు ఇచ్చే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విధానం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ. ఇప్పటికే విత్తనాలు, నీటి కొరత, డీజిల్ ధరలు వంటి అనేక భారం భరిస్తున్న రైతులకు ఇప్పుడు ఎరువులు కొనడం కూడా కష్టసాధ్యమవుతోందని కొంతమంది వ్యాపారులు లేదా పంపిణీ సంస్థలు రైతులపై ఒత్తిడి తెచ్చి, "ఎరువులు కావాలంటే పురుగు మందులు లేదా ఇతర ఉత్పత్తులు కూడా కొనాలి" అని చెప్పడం అనైతికమని డీలర్ల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మాకు అవసరం ఉన్నది కేవలం ఎరువు మాత్రమే. కానీ మాకు కావలసినది ఇవ్వకుండా అదనపు వస్తువులు తీసుకోమని ఒత్తిడి తెస్తున్నారనీ ఇది బలవంతపు విక్రయం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ అంశంపై ప్రభుత్వ%శీ% వ్యవసాయ శాఖ కూడా జాగ్రత్తగా దృష్టి సారించాలనీ రైతులకు నష్టం కలిగించే ఏ చర్యకూ పాలుపంచుకోరాదని, మార్కెట్‌లో పారదర్శకతను తీసుకురావాలని కోరారు. ఎరువుల సరఫరా వ్యవస్థ రైతు అవసరాలకే కేంద్రీకృతం కావాలనీ తెలిపారు. రైతు సౌకర్యం, సమాన పంపిణీ, ప్రభుత్వ నియంత్రణఈ మూడు అంశాలు సరైన విధంగా అమలైనప్పుడే వ్యవసాయ రంగం సుస్థిరంగా ఉంటుందన్నారు. రైతు సంక్షేమమే దేశ సంక్షేమమని గుర్తు చేసుకుంటూ, ఎరువుల విక్రయాల్లో పారదర్శకత మరియు రైతు హక్కుల రక్షణ ఇప్పుడు అత్యవసరం తెలిపారు. ఈ సమావేశంలో ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నల్లమిల్లి కాశీఈశ్వర్ రెడ్డి వి .పట్టాభి ,సౌదాళ్ళ రాజు, నందిగోళ్ల శ్రీనివాస్ , చోడిశెట్టి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు దాతల చేయూత

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 8:** అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన వృద్ధ దంపతులకు దాతలు ఆర్థిక సహాయం చేసి చేయూత అందిస్తున్నారు. పి. మల్లవరం మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు కుడుపూడి శివన్నారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల నగదు, రూ. 3వేలు విలువచేసే బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశారు. అదేవిధంగా తాళ్లరేవు జనసేన పార్టీ నాయకుడు బొంతు శ్రీనివాస్ వెయ్యి రూపాయలు వృద్ధ దంపతులకు అందజేశారు. అదేవిధంగా తాళ్ళరేవు లైన్స్ క్లబ్ సభ్యులు రూ.5000 నగదు, బియ్యం కిరణా సరుకులు అందించారు. అదేవిధంగా కోరంగి శ్రీ కొరంగేశ్వర లైన్స్ క్లబ్ ప్రతినిధులు రెండువేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ.1,01,116లు విరాళం



**పిఠాపురం,(మనసులో మాట) నవంబరు 8..** పిఠాపురంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారి పాదగయా క్షేత్రంలో జరిగే నిత్య అన్నదానానికి భారీ విరాళం అందించిన దంపతులు. గొల్లప్రోలు కు చెందిన దంగేటి రవికుమార్,సాయి రత్నం దంపతులు లక్ష వెయ్యి నూట పద హారు (1,01,116) రూపాయలను విరాళంగా అందజేసినట్లు ఆలయ ఈవో సహాయ కమిషనరు కారణం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాలను అందజేశారు. వేద పండితులు ఆశీర్వచనం చేసి ప్రసాదం అందించారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున తమ పేరిట అన్నదానం నిర్వహించాలని దాతలు కోరినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న 'విక్టరీ' అభిమానులు..

**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 8..** సినీ హీరో విక్టరీ వెంకటేష్ అభిమానులు ఉదారతను చాటుకున్నారు. ప్రమాదంలో గాయపడిన తోటి అభిమాని కుటుంబానికి అండగా నిలిచారు.పిఠాపురం అగ్రహారం ప్రాంతానికి చెందిన సినీ హీరో వెంకటేష్ అభిమాని జి రామకృష్ణ ఇటు వలె ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. రామకృష్ణ పరిస్థితి గురించి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర విక్టరీ వెంకటేష్ అభిమానుల సంఘం స్పందించారు. అభిమాన సంఘాల సభ్యులు తమ వంతు సహాయంగా విరాళాలు సేకరించారు. మొత్తం ఇరువై రెండువేల ఐదు వందల రూపాయలు (22,500)



సాయాన్ని శనివారం బాధితుడికు అందజేశారు.ఈ కార్యక్రమానికి పిఠాపురం, వైజాగ్ ప్రాంతాల అభిమాన సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. పిఠాపురం విక్టరీ వెంకటేష్ అభిమానులు వడ్డీ నాని, నాగబాబు, సాయి. వైజాగ్ ఫ్యాన్స్ ప్రతినిధులు మొల్లి శ్రీను, జై గణేష్ చేతుల మీదగా ఈ ఆర్థిక సహాయాన్ని రామకృష్ణ కుటుంబ సభ్యులకి అందజేశారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులు రద్దు చేయాలి

**తణుకు( మనసులో మాట) నవంబర్8..** గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేయాలని గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తణుకు ఎక్సైజ్ కార్యాలయం ముందు గీత కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు.గీత కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని జిల్లాసంఘం అధ్యక్షుడు కామన మునిస్వామి ప్రభుత్వానికి తెలియజేశారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



కరాటే మాస్టర్ తాండ్రోతు వీర వెంకటరమణ కు

# డాక్టరేట్ ప్రధానం

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 8..** జగ్గంపేటకు చెందిన కరాటే మాస్టర్ డి ఫిట్నెస్ జిమ్ అధినేత తాండ్రోతు వీర వెంకటరమణకు విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. 1986 నుండి కరాటే మాస్టర్ గా సేవలందిస్తూ గవర్నమెంట్ హై స్కూల్ నుండి అన్ని స్కూళ్లలో కరాటే నేర్పిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లో కరాటి పోటీల్లో స్టూడెంట్స్ కొన్ని వేల మెడల్స్ సాధించే విధంగా ట్రైనింగ్ ఇచ్చేవారు.2017 నుండి ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తూ వస్తున్నారు.2001లో జిమ్ కోచ్ గా పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ కోచింగ్ ఇస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నారు. 2004 నుండి జూడో ఒలంపిక్ గేమ్ కోచింగ్ ఇస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ప్రతి సంవత్సరం 100కు మంది పైగా జూడో పోటీల్లో కోచింగ్ ఇచ్చి స్టూడెంట్స్ ని పంపిస్తున్నారు. వారు ఎన్నో మెడల్స్ సాధిస్తూ రాష్ట్రంలో ఛాంపియన్ షిప్ మన జిల్లాకు రావడమే మనకు గర్వకారణం ఆంధ్ర యూనివర్సిటీలో జూడో బోర్డ్ నెంబర్ గా సేవలందిస్తూ జేఎన్టీయూ యూనివర్సిటీ బోర్డ్ జూడో మెంబర్ గా నన్నయ యూనివర్సిటీ జూడో బోర్డు మెంబర్ గా స్పోర్ట్స్, ఫిట్నెస్ కోచింగ్ తీసుకున్న 100 మందికి పైగా ఈయన విద్యార్థులు గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా కరాటే ,జూడో ,వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ ఉచితంగా నేర్పించి ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్దిన ఆయన ఇప్పటికీ ఎంతమంది వచ్చినా ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని వీర వెంకటరమణ తెలియజేస్తున్నారు. ఆయనకు గౌరవ డాక్టరేట్ రావడంతో ఆయన ఎన్నాళ్లు చేస్తున్న సేవలకు సరైన గౌరవం దక్కిందని ఆయన సన్నిహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# రోడ్ల పైన గేదెలు... రాకపోకలకు ఇబ్బందులు



**పల్నాడు, నవంబర్ 8,(మనసులో మాట):** పెదకూరపాడు మండల కేంద్రంలోని తెలుగు బాప్తి చర్చ్ కి వెళ్లే దారిలో సత్తార్ ఇంటి సమీపంలో రోడ్లపైనే గేదెలు కట్టేస్తున్నారని కంచర్ల వారి వీధి ప్రజలు తెలిపారు. ఇరుకు రోడ్లు ఆ రోడ్లపైనే గేదెలు వచ్చే పోయే వారికి ఇబ్బందులు కలుగుతుందని వారన్నారు. పంచాయతీ అధికారుల స్పందించి రోడ్లపై గేదెలు కట్టేయకుండా తగు చర్యలు తీసుకోవాలి అని కాలనీవాసులు కోరారు.

# మాతృమూర్తి పేరున సేవా కార్యక్రమాలు



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 8..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి కి చెందిన ప్రముఖ ఇంద్రజాలకుడు డాక్టర్ శ్యామ్ జాదుగర్ తల్లి నాగ వీరమని ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక అన్నపూర్ణ డే కేర్ హెూమ్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలి పరిసర ప్రాంత పది మంది పేద చిన్నారులకు ప్రోత్సాహక స్కాలర్షిప్ గా ఒక్కొక్కరికి 1500 చొప్పున ఇవ్వగా సుమారు 50 మంది వృద్ధులకు పళ్ళు బిపి షుగర్ బికాంప్లెక్స్ మందులను పంపిణి చేసారు. సైకిల్ పై చిరు వ్యాపారం చేసుకునే ఇద్దరికి పెద్ద గొడుగులు పంపిణి చేశారు. అనంతరం 100 మంది వలస కూలీలకు భోజన పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్య చంద్ర రావు, మోహిత్ కృష్ణ, సాయి సీత, శ్రీకాంత్, తేజశ్రీ, ఉప్పుగంటి శ్రీధర్, కుమార లక్ష్మి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో సంచలనం రేకెత్తించిన కంచిపల్లి శీను మర్డర్ కేసులో

# 8 మంది నిందితులు అరెస్టు

## వివరాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్ మీనా

## నాలుక కోయలేదు, కనుబొమ్మలు తీయలేదు శిరో ముండనం చేయలేదు స్పష్టం చేసిన ఎస్పీ




**అమలాపురం( మనసులో మాట) నవంబరు 8 :** అమలాపురం పట్టణంలో సంచలనం రేకెత్తించిన కంచిపల్లి శ్రీను మర్డర్ కేసు వివరాలను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శనివారం విలేకరులకు వివరించారు. మర్డర్ కేసులో ఉన్న ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి కోర్టు ముందు ఆధారపరచగా వారికి రిమాండ్ విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు కు సంబంధించి ఎస్పి రాహుల్ మీనా తెలిపిన వివరాల ప్రకారం అమలాపురంలో ప్రముఖ రౌడీగా గుర్తింపు పొందిన వ్యక్తి అయిన కాసుబాబు ను కంచిపల్లి శ్రీనివాస్ దూషించినట్లు రెండు నెలల క్రితం ఆడియో రికార్డు సోషల్ మీడియాలో వైరల్ అయింద న్నారు. అప్పటికే ఆరోగ్య సమస్యలు మరోపక్క ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ బాధపడుతున్న కాసుబాబు ఈ ఆడియో రికార్డ్ వైరల్ కావడంతో తన ప్రతిష్ట దెబ్బతిన్నట్లుగా భావించి తన ఉనికిని చాటుకోవాలనే భావనతో భయాన్ని కలిగించే ఉద్దేశంతో కంచిపల్లి శ్రీనువాస్ పై దాడి చేయాలని కాసుబాబు శంకర్ లు నిర్ణయించుకున్నట్లు ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లుగా కంచిపల్లి శ్రీను నాలుక కోయలేదని కళ్ళు పీకలేదని శిరోముండనం చేయలేదని ఎస్పీ రాహుల్ మీనా స్పష్టం చేశారు. శ్రీనికి చెందిన కనుగుడ్లు పీకటం గానీ నాలుక కోయడం జరగలేదని నాలుగు రోజులు పాటు బాడీ నీటిలో ఉండటం వలన ఒంటిపై ఉన్న వెంట్రుకలు అన్ని ఊడిపోయి ఉన్నట్లు ఎస్పి తెలిపారు. కంచిపల్లి శ్రీనును తుదిముట్టించడంపై డ్రైవర్ ప్రసాద్ అప్పనలకు కాసుబాబు ఈ పని అప్పగించడం జరిగిందన్నారు. శ్రీనును చంపడానికి రెండు సార్లు ప్రయత్నం జరిగినా విఫ్లమైందని అక్టోబర్ 25న శనివారం రెడ్డిపల్లికి చెందిన కరాటం నరేష్ వద్ద కారును తీసుకొని ఆ కారులో కంచిపల్లి శ్రీను ఎక్కించుకొని ద్వారపూడి వెళ్లారన్నారు .అక్కడ మద్యం కొనుగోలు చేసినట్లు సిసి ఫుటేజీలు లభ్యమైనట్లు ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. అదే రోజు రాత్రి 11:30 గంటలకు సమయంలో అంబాజీపేట మండలం వక్కలంక గ్రామం చేరుకున్నారని, అక్కడ కారును ఆపి ముగ్గురు కలిసి మద్యం సేవిస్తూ ఉండగా సలాది రాంబాబు, భాస్కర్ల దుర్గాప్రసాద్ లు కత్తితో దాడి చేసి కంచిపల్లి శ్రీను చంపి శవాన్ని కారు వెనుకసీటులో పెట్టి వీడియో కాల్ ద్వారా కాసుబాబుకు చూపించి తర్వాత పి గన్నవరం వద్ద గోదావరిలో శవాన్ని పడేశారని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. 21 అక్టోబర్ ఉదయం 10 గంటలకు రాజమండ్రి వెళుతున్నానని చెప్పి వెళ్లిన నా భర్త కంచిపల్లి శ్రీనివాస్ తిరిగి రాకపోవడంతో 27 -10 -2025 న శ్రీనివాస్ భార్య అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారని ఎస్పీ తెలిపారు .29,- 10 2025 మంగళవారం 1 గంట ప్రాంతంలో వైనతేయ గోదావరి నది ఆర్ ఏనుగుపల్లి వద్ద శ్రీనివాస్ మృతదేహం దొరికిందని శ్రీనివాస్ మృతదేహంపై పదునైన ఆయుధాలతో దాడి చేసి చంపినట్లు గుర్తించినట్లు ఎస్పి రాహుల్ మీనా తెలిపారు. ఈ కేసులో 8 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా వారికి రిమాండ్ విధించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ముద్దాయిలుగా %ూ%1 గంగు మల్ల షణ్ముఖేశ్వరరావు అలియాస్ కాసు బాబు %ూ%2 అడబాల శంకర బంగారం %ూ%3 సలాది రాంబాబు అలియాస్ అప్పన్న %ూ%4 భాస్కర్ల దుర్గా నాగప్రసాద్ %ూ%5 కరాటం నరేష్ %ూ%6 ఎర్రం శెట్టి లింగం నాయుడు %ూ%7 మారం సత్యమంగ మాణిక్యాలరావు %ూ%8 మోరం వీర వెంకట సత్యప్రసాద్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలను ఎంతో చాకచక్యంగా శ్రమించి పట్టుకున్న అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్కే ప్రసాద్ పట్టణ సీఐ వీరబాబు క్రైమ్ సిఐ గజేంద్ర కుమార్ లను ఎస్పీ రాహుల్ మీనా అభినందించారు.

# సమాజానికి యువత ఆదర్శంగా నిలవాలి

## -'ఆదిత్య' డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాలలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 8:** యువత విద్యార్థి దశ నుంచి సమాజ సేవలో పాల్గొనేందుకు మంచి ప్లాట్ ఫారం ఎన్ఎస్ఎస్ అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. శనివారం నుంచి ఈ నెల 14వ తేదీ వరకూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాలను ఆదిత్య విద్యా సంస్థలు రెండు చోట్ల నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. ఈ క్యాంపులలో 49 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన వారు కాగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొంతమూరు, కోలమూరు గ్రామాలలోనూ, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 49 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు డాక్టర్ బీహెచ్వీవరమాదేవి ఆధ్వర్యంలో స్థానిక లలితా నగర్ హరిపురంలోని భార్గవ కల్యాణ మండపంలోను తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆది రెడ్డి వాసు, కూటమి నేతలతో వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆదిత్య విద్యా సంస్థలు చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీసీసీ ఛానల్ అధినేత పంతం కొండలరావు, ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్స్ ఎస్కేఎన్ రెహమాన్, సీహెచ్ ఫణి కుమార్, డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బైక్ పై నుండి పడి వృద్ధురాలు దుర్మరణం

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 8..** స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలో మెయిన్ రోడ్డుపై శనివారం జరిగిన ఒక విషాదకర ఘటనలో బైక్ పై నుండి కింద పడిన వృద్ధురాలు తీవ్రగాయాలతో మృతి చెందారు. పట్టణ ఎస్సై మణికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పిఠాపురం మండలం కాశి వారి పాకల గ్రామానికి చెందిన వాసంశెట్టి చంద్రమ్మ (72)ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. మున్సిపల్ ఆఫీస్ వైపు నుండి కోటగుమ్మం సెంటర్ వైపుగా వెళ్తున్న మృతురాలి మనవడు శ్రీనివాస్ సహా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కూరగాయల మార్కెట్ సమీపంలో రోడ్డుపై కిందపడడంతో చంద్రమ్మ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి, వెంటనే స్పందించిన స్థానికులు ఆమెను ఆటోలో చికిత్స నిమిత్తం పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పట్టణ ఎస్సై మణి కుమార్ ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వృద్ధురాలు ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు

# ఇన్పుట్ సబ్సిడీ అందిస్తాం - కలెక్టర్





**అమలాపురం( మనసులో మాట) నవంబరు 8:** తుఫాన్ మూలంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీని అందించి ఆదు కుంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరిపంట ,అరటి తోటలను కలెక్టర్ అధికారులు ప్రజాప్రతినిధులతో పాడైన ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో వరి అరటి తోటలు రైతాంగానికి నష్టం వాటిల్లిందన్నారు. వీటిని పరి శీలించేందుకు. మంగళవారం కేంద్ర బృందం రానున్నదని ఆయన తెలిపారు. తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని అనేక మండలాల్లో వరి తడిసిపోయి, పండిన పంట నీటమునిగిందన్నారు. అరటి తోటలు తీవ్రమైన గాలులు వల్ల విరిగి నేలకొరిగి పంటకు నష్టం సంభవించిందని జిల్లా వ్యవసాయ ఉద్యాన శాఖ లు అంచనాల నివేదికలు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, నిజమైన నష్ట గ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు .కేంద్ర బృందం పర్యటనకు సంబంధించి స్థానికంగా దెబ్బతిన్న పంటల ఛాయా చిత్రాల ఎగ్జిబిషన్ నిర్వహిం చాలని వ్యవసాయ ఉద్యా న అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పీ శ్రీకర్, తాహసిల్దార్ రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు, జిల్లా ఉద్యానశాఖాధికారి రమణ సహాయ సంచాలకులు వెంకట రామారావు మండల వ్యవసాయ అధికారిని ద్వారకాదేవి మండల ఉద్యాన అధికారి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు యల్లమిల్లి జగన్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవల్లి కార్తికేయ ఆటో కన్సల్టెన్సీ ని ప్రారంభించిన జ్యోతుల నవీన్

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 8..** స్థానిక జేవియర్ సెంటర్ లోగల రాయల్ ఇన్ ఫీల్డ్ షోరూమ్ పక్కన నూతన వ్యాపార సంస్థ శ్రీవల్లి కార్తికేయ ఆటో కన్సల్టెన్సీ షోరూమ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై షో రూమ్ ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, మాజీ మంత్రి తోట నరసింహం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవల్లి కార్తికేయ ఆటో కన్సల్టెన్సీ వ్యాపారం మరింత అభివృద్ధి పథంలో నడిచి వీరికి లాభాల పంట పండాలని వారు ఆశీర్వదించారు.ఈసందర్భంగా యజమానులు మాట్లాడుతూ శ్రీవల్లి కార్తికే ఆటో కన్సల్టెన్సీలో సెకండ్ హ్యాండ్ అన్ని రకాల బైకులు, అన్ని రకాల కార్లు సరసమైన ధరలకే లభిస్తాయని స్పాట్ ఫైనాన్స్ సౌకర్యం కూడా కలదని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, జగ్గంపేట ఏరియా మెకానిక్ సోదరులుపాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరంలో 162 మందికి పరీక్షలు



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 8..** పట్టణంలోని ముచ్చిమిల్లి రోడ్డు ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో శనివారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ... 162 మంది ఈ వైద్య శిబిరానికి హాజరైనట్లు పేర్కొన్నారు. వీరిలో 15మందికి ఆపరేషన్ అవసరం అని వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. పది మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేయడానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కంటికి సంబందిత సమస్యలతో బాధ పడేవారికి కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం అందజేస్తున్న సేవలు అభినందనీయమని జి.వి.రావు ఈ సందర్భంగా కొనియాడారు. మోడరన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల రావు ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ హర్షిత, పాపారావు, మోడరన్ ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు జి. మాణిక్యం, ఎ. శ్రీనివాస్, ఎన్. సుధాకర్ పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ గా

# ఆసుల జగన్ నేడు ప్రమాణ స్వీకారం



**పల్నాడు, నవంబర్ 8,(మనసులో మాట):** నేడు కోళ్ళూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా ఆసుల జగన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి విజయానికి తన వంతు కృషి అందించిన ఆసుల జగన్ ప్రతిభను గుర్తించి కొళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ నియమించాడు.

బెల్లంకొండ మండలంలో తనకున్న పలుకుబడి, గ్రామాలలో ఉన్న ప్రజలతో అతనికి ఉన్న పరిచయాలతో తన స్వగ్రామమైన గంగిరెడ్డిపాలెంలో 90% ఓట్లు కూటమికి పోలయ్యేలా తమదైన శైలిలో శ్రమించాడు. బెల్లంకొండ మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామానికి రెండవసారి సర్పంచ్ గా ఆయన సతీమణి కొనసాగుతున్న నేపథ్యంలో ఆసుల జగన్ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా భాష్యం ప్రవీణ్ ను పెదకూరపాడు నియోజకవర్గంలో శాసనసభ్యులుగా చూసేందుకు తన వంతు పాత్ర పోషించాడు. భాష్యం ప్రవీణ్ విజయం సాధించిన తర్వాత తన విజయానికి ముఖ్య భూమిక పోషించిన వారిని గుర్తించి న్యాయం చేసేలా ముందడుగు వేస్తున్నాడు. దీనిలో భాగంగా గంగిరెడ్డిపాలెం ఆసుల జగన్ కు ప్రముఖ పుణ్యక్షేత్రం... కోరిన కోర్కెలు తీర్చే ఆ రామ భక్తుని హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించారు. జగన్ చైర్మన్గా ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించినట్లు జగన్ సహచరులు శనివారం తెలిపారు.

## సోమవారం పాడా కార్యాలయంలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 8..** పిఠాపురం పట్టణంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద గల పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పాడా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం యధావిధిగా జరుగుతుందని పాడా పీడి చరిత్ర వర్షిని ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తేదీ సోమవారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు అర్జీదారుల నుండి ఫిర్యాదులు సేకరిస్తామని చెప్పారు. నియోజకవర్గ, మండల స్థాయికి చెందిన అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని ఆమె తెలిపారు . నేరుగా హాజరుకాలేని అర్జీదారులు ఆన్లైన్లో కూడా అర్జీని నమోదు చేసుకోవచ్చున్నారు mekosam.ap.gov.in ( మీకో సం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) అను వెబ్సైట్ నందు ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా నమోదు చేయవచ్చునని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
ఆదివారం 9 నవంబర్ 2025


# పీపీఎస్ సేవలు అభినందనీయం

### సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి



**పలమనేరు నవంబర్ 8 ( మనసులో మాట)** :పలమనేరు పరిరక్షణ సమితి సేవలు అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు అమరనాథ రెడ్డి కొనియాడారు. ఇప్పటిదాకా పలమనేరు పరిరక్షణ సమితి (పి పి ఎస్ ) చేపట్టిన సేవలను గుర్తించి ఈ మధ్యకాలంలో స్వచ్ఛాంధ్ర సేవా అవార్డును ప్రభుత్వం అందించింది. దీంతో రాష్ట్రస్థాయిలో స్థానిక మున్సిపల్ కార్యాలయము, ప్రభుత్వం ద్వారా జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్జీఓ గా పలమనేరు పరిరక్షణ సమితిలు అవార్డులను దక్కించుకున్నాయి. దీంతో శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు వెళ్లాలని వారికి ఆయన సూచించారు. ఈ సందర్భంగా పీపీఎస్ నాయకులు ఎమ్మెల్యేకు ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. పలమనేరు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రం కావడంతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యం అత్యవసరం అని, ప్రస్తుతం రైల్వే, హైవే యాక్సెస్ లేకపోవడం వలన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రైతులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమితి ప్రతినిధులు తెలిపారు.వేలాది మంది పలమనేరు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతిరోజు బెంగళూరు,చెన్నైలకు ఉపాధి, విద్య, వ్యాపార అవసరాల కోసం ప్రయాణిస్తున్న నేపథ్యంలో బుల్లెట్ రైలు,ఎక్స్‌ప్రెస్ హైవే యాక్సెస్ కల్పిస్తే ప్రాంత అభివృద్ధికి పెద్ద ఊతమవుతుందని వారు వివరించారు. ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు టి.ఎల్. నరసింహులు, కార్యదర్శి నారాయణ,కార్యవర్గ సభ్యులు విజయ్‌కుమార్ రెడ్డి, పొన్నుమిడి, రామచంద్ర, విజయ్‌కుమార్, రెడ్డెప్ప, వెంకట్, మురళి, శ్రీపురం సీతారామయ్య, వీరభద్ర, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల రక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్న

**పలమనేరు నవంబర్ 8 (మనసులో మాట ):**చిత్తూరు డి ఎఫ్ ఓ సుబ్బరాజు మాట్లాడుతూ నవంబర్ 09 న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగాలో పలమనేరు సమీపంలోని ముసలిమడుగు ను సందర్శించి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని, గజారమంను ప్రారంభించడంతో పాటు సోలార్ హాంగింగ్ ఫెన్స్ ఏర్పాటుకు శంఖు స్థాపన చేస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతం అటవీ ప్రాంతం ఇతరుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించబడినదని, టపాకాయలు కాల్చడం, పెద్ద ధ్వని చేయడం ద్వారా ఏనుగులు బెదిరిపోయి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ




కార్యక్రమంలో డిఎస్పి డేగల ప్రభాకర్, సబ్ డి ఎఫ్ ఓ వేణుగోపాల్, ఎఫ్ ఆర్ వో నారాయణ, ఎఫ్ ఎస్ ఓ లు రమేష్, గార్డు వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక గృహిణి ఆత్మహత్య



**ధర్మవరం అక్టోబర్ 8 (మనసులో మాట):** పట్టణంలోని సాయి నగర్ కు చెందిన యశోద (36 సంవత్సరాలు) కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయాన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని వన్ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మృతురాలు బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన భర్త యుగంధరకు చేదోడుగా ఉండేదని తెలిపారు. అనుకోకుండా కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు తీవ్రం కావడం విధి లేని పరిస్థితిలో, అధికమైన ఆవేశంలో ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. మృతురాలకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను సేకరించి కేసు నమోదు చేసుకున్నారు.

# సమానత్వపు సూర్యుడు కనకదాసు వారు బీసీ కు గర్వకారణం

**ధర్మవరం నవంబర్ 8 (మనసులో మాట):** సమానత్వపు సూర్యుడు కనకదాసు అని, వారు బీసీ కు గర్వకారణమని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు సాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కనక జయంతి వేడుకలను వారు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అనంతరం కళాజాతిలోని కనకదాసు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనకదాసు కేవలం భక్తకవి కాదు అని సమాజానికి వెలుగునిచ్చిన జ్ఞాన జ్యోతి అని తెలిపారు. వారి జీవితం బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ఆత్మగౌరవానికి సమా, సమాన హక్కుల స్థాపనకు మార్గదర్శకులు కావడం జరిగిందన్నారు. కుల వివక్ష అన్యాయం నిండిన కాలములో మానవత్వం అనే పవిత్ర మంత్రాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని వారు తెలిపారు. కేవలం భక్తి కవిత్వమే కాకుండా ప్రజల్లో చైతన్యం నింపిన తాత్విక గ్రంథాలు ఎన్నో కలవని వారు చెప్పారు. కావున యువతి యువకులతో పాటు అందరూ కనకదాసును



స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ రాంప్రసాద్, బీసీ సంఘాల ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగార్జున, యువజన సంఘాలు తేజ, ఎస్సీ జన సంఘం రాష్ట్ర కర్ణాటక ఇంచార్జ్ సాకే కుళ్లాయప్ప, రాష్ట్ర కార్యదర్శి నిడిగల్లు, బీఎస్పీ నాయకులు రాగవంపల్లి సాకే హరి, సాకే విజయ్ ,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మోటారు సైకిల్ పై గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నర్సీపట్నం రూరల్, నవంబర్ 8, ( మనసులో మాట)** : శనివారం ఉదయం నర్సీపట్నం డిఎస్పి పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ పర్యవేక్షణలో, గొలుగొండ ఎస్సై రామారావుకు. అందిన ఖచ్చితమైన సమాచారంపై గొలుగొండ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టి, నిఘా ఏర్పాటు చేశారు.గొలుగొండ మండలం, చిన్నయ్యపాలెం గ్రామం చివర కేడీపేట వైపు నుండి ఒక నంబరు లేని బైక్‌పై వస్తున్న వ్యక్తిని పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ఆ వ్యక్తి వద్ద 10 కేజీల గంజాయి, ఒక హెూండా షైన్ బైక్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మహారాష్ట్ర లోని షోలాపూర్ జిల్లాకు చెందిన ఆకాశ్ బౌరావ్ గోరే ( 26 ) అరెస్టు చేశారు. ఇతడు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని గంజాయి ప్రాంతాల నుండి తక్కువ ధరకే గంజాయిని కొనుగోలు చేసి, షోలాపూర్ ప్రాంతంలో ప్యాకెట్లు రూపంలో ఎక్కువ ధరకు విక్రయిస్తాడని పోలీసులు తెలిపారు. ఇతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. ఎవరైనా గంజాయిని కొనుగోలు చేసినా, విక్రయించినా, లేదా రవాణా చేసినా. ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వ్యక్తులపై పీడీ చట్టం కూడా అమలు చేయబడుతుందని గొలుగొండ ఎస్సై రామారావు హెచ్చరించారు.

# ఘనంగా అనకాపల్లి లో పుస్తక మహెూత్సవాల ముగింపు కార్యక్రమం




**అనకాపల్లి, నవంబర్ 8 (మనసు లో మాట)**:అనకాపల్లి పట్టణంలో పుస్తక మహెూత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పుస్తక మహెూత్స వాలు వారం రోజుల పాటు వివిధ రకాల పోటీలు, పాటల పోటీలు, కవిసమ్మేళనం, పుస్తక ప్రదర్శనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను పుస్తక ఫెస్టివల్ కమిటీ ప్రతినిధులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన పుస్తక మహెూత్సవ ముగింపు వేడుకలలో వివిధ పోటీలలో పాల్గొన్న కళాకారులకు, గాయకులకు, సాహితీ మిత్రులకు, విద్యార్థులకు, కమిటీ ప్రతినిధులు ప్రశంసాపత్రాలు, అభ్యుదయ వాదుల పుస్తకములను బహుమతులుగా అందజేశారు. అందులో భాగముగా స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు ఘంటసాల గాయకుడు,సాహి త్యాభిమాని బల్లానాగభూషణం నకు పుస్తక మహెూత్సవ అధ్యక్షులు కె.లక్ష్మయ్య , కన్వీనర్ బొప్పే ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర జె.వి.వి.భాద్యులు త్రిమూర్తులరెడ్డి, ప్రధానకార్యదర్శి ఉదయ్ కిరణ్ , విశ్రాంత కాలేజీ అధ్యాపకులు కె.రామమోహనారావు, ప్రముఖ కథా రచయిత జి.రంగబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం, మహనీయుల పుస్తకాలను బహుకరించి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో కవులు, గాయకులు, కళా కారులు, పుస్తకాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్



**పలమనేరు నవంబర్ 8 ( మనసులో మాట)** :పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ దాస శ్రేష్ట కనకదాస జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలమనేరు కురబ సంఘ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటానికి పూజలు చేసి పుష్పాంజలి ఘటించారు. కనకదాసు చూపించిన మంచి మార్గంలో అందరూ నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వం సైతం కనకదాసు జయంతిని అధికారికంగా ప్రకటించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, కురబ సంఘ నాయకులు సోమశేఖర్ గౌడ్, బత్తి గౌడు, నాగభూషణం, సుబ్బన్న,ఈశ్వర్ గౌడ్, శివ,విశ్వనాధ, చలపతి, లతో పాటు కూటమి నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, దిలీప్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మురళిని పరామర్శించిన ఎమ్మెల్యే



**పలమనేరు నవంబర్ 8( మనసులో మాట)** :గంగవరం మండల మాజీ సర్పంచ్ యల్లంపల్లి మురళిని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. మురళి తల్లి తిప్పక్క శనివారం ఆకస్మిక మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక మండల టిడిపి నేతలు కలిసి ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళి కుటుంబీకులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ రహీం, నాయకులు భాస్కర్ రెడ్డి, గిరిధర్ గోపాల్, బాలాజీ,రవి, మంజునాథ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## భోగలింగేశ్వర స్వామి ని

### దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



**అనకాపల్లి, నవంబర్ 8 (మనసులో మాట):**అనకాపల్లి శ్రీ భోగలింగేశ్వర దేవస్థానంలో కార్తీక మాసం పురష్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి నాగజగదీష్ ను శాలువాతో సత్కరించి స్వామి వారి మెమొంట్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పిళ్ళా నాయుడు, డి.వి సత్యనారాయణ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### గంజాయి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన



**డుంబ్రిగుడ, నవంబర్ 08, (మనసులో మాట):**మండల కేంద్రం డుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖ ఈగల్ టీం ఆధ్వర్యంలో గంజాయి వల్ల కలిగే అనర్థాలపై శనివారం అవగాహన పరిచారు. ఈ సందర్భంగా గంజాయి పండించడంతోపాటు రవణ చేయడం, సేవించడం చట్టరీత్య నేరమని, ఇటువంటి చెడు పనులకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు చెప్పారు. ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య పై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని విద్యార్థులకు పరివర్తన కార్యక్రమంలో అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో సితారే కార్యక్రమం



**నర్సీపట్నం రూరల్, నవంబర్ 8( మనసులో మాట)** : నాతవరం ఆదిత్య ఫంక్షన్ హాల్లో హెల్పింగ్ హార్ట్స్ ఫర్ ది నీడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 600 మంది విద్యార్థులతో సితారే ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఆదివారం ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్వాహకులు గుర్రాల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామీణ విద్యలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు జి. హరికృష్ణ ఆధ్వర్యంలో పిల్లలు నృత్యాలు, నాటికలు, సైన్స్ ఫెయిర్తో పాటు మ్యాజిక్ షో, బుర్రకథ కార్యక్రమాలు నిర్వహించబోతున్నారని తెలిపారు. మరుమూల గ్రామీణ ప్రాంతాలను అనేక విద్యా కేంద్రాలను స్థాపించిన స్వచ్ఛంద సంస్థ బాలల జీవితంలో అనేక మార్పులు తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరగబోయే కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా డా. గుడూరు సీతా మహాలక్ష్మి, డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్, రమ్య మెట్ట, ప్రత్యేక అతిధులుగా ఎస్. బ్రహ్మాజి, ఎస్సై వై. తారకేశ్వరరావు, టి. అమృత కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త గణపతి రాజు సూర్య బంగారు రాజు, వి. వి. కృష్ణారావు, డా. ధవళ జి.ఎస్. మూర్తి, పెనుగొండ వినోద్ ,వరహాలబాబు , సుతాపల్లి చైతన్య, సుతాపల్లి శ్రవణ్, కె.వి.జి. ప్రసాద్, ఎస్. జగదీష్ బాబు, దంగేటి వెంకటేశ్వర రావు హాజరవుతారని తెలిపారు.

# విద్యార్థుల ప్రతిభ , ఉత్సాహానికి వేదిక ఫెషర్స్ పార్టీ ఒక నిదర్శనం

**ధర్మవరం నవంబర్ 8 (మనసులో మాట):**ప్రతి సంవత్సరం కొత్త విద్యార్థులు అపార ప్రతిభతో వస్తారని, వీరిని తమ మేధాశక్తితో తమ కళాశాల అధ్యాపకులు మరింత ప్రతిభావంతులుగా మలుస్తున్నారని అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరూ ' బండిల్ ఆఫ్ టాలెంట్ ' ను కలిగి ఉంటారని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ గండికోట చిన్నప రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ విద్యార్థులు, మొదటి సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం "పరిచయ్ – 2025" లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు అన్నిరంగాలలో రాణించినపుడే పోటీ ప్రపంచంలో మనగలమని పేర్కొన్నారు. డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభంలో సవాళ్లుగా అనిపించినా క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్య మనల్ని అగ్రగాములుగా తీర్చిదిద్దుతుంది అని వారు తెలిపారు. ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ జూనియర్ సీనియర్ అనే తేడా లేకుండా కళాశాల నందు





అందరూ కలసిమెలసి ఉండాలని, ఒకరికి ఒకరు తోడుగా మెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ కళాశాలలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులకు మెమెంటోలను అందజేసి అభినందించారు. తదుపరి విద్యార్థినులు జానపద,సినిమా పాటలతో కుడి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన కనకదాసు జయంతి వేడుకలు



**ధర్మవరం నవంబర్ 8 (మనసులో మాట):** పట్టణములో కనకదాసు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మాజీమంత్రి మాలగుండ్ల శంకర నారాయణ ,ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య పాల్గొన్నారు. పట్టణములోని ఎల్సికేపురంలో గల యశోదమ్మ వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపము నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ, సాయిబాబా గుడి మీదుగా కళాజ్యోతి సర్కిల్ కి చేరుకున్నారు. అక్కడ ఉన్నటువంటి కనకదాసు విగ్రహాన్ని వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం బాణసంచాలతో కాల్చి సంబరాలను జరుపుకున్నారు. తదుపరి కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో గురవయ్యలు కోలాటాలు చేస్తూ నృత్యాలు చేసిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మాజీ మంత్రి శంకర్ నారాయణ, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణమండపం అధ్యక్షులు మాలకొండ మల్లికార్జున మాట్లాడుతూ కుల వివక్ష అన్యాయముకు నిండిన కాలంలో మానవత్వం అనే పవిత్ర మంత్రాన్ని సమాజానికి అండగా నిలిచారన్నారు. కనకదాసు చూపిన మార్గంలో అందరూ కలిసికట్టుగా ఐక్యమత్తంగా నడవాలని వారు పిలుపునిచ్చారు. తదుపరి అన్నదాన కార్యక్రమానికి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మొత్తం మీద జయంతి వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కురుప కళ్యాణమండపం కార్యదర్శి బలరాం, నాయకులు గవ్వల నారాయణస్వామి, పూజారి నరసింహులు, గవ్వల బాబు, కోటి వెంకటేష్, పోతుకుంట రమేష్, అద్ర మహేష్, గొట్లూరు శివయ్య, గిరక నాగేంద్ర, గిరక నారాయణస్వామి, కాపాడమేశ్వరయ్య ,నాగభూషణం, గవ్వల ఆది, టీచర్ గోవిందు, కోటి సంజీవ్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## 12న కోటి సంతకాల సేకరణ ఉద్యమ



**రాంబిల్లి (మనస్సులో మాట) నవంబరు 8:** ఈ నెల 12వ తేదీన వైయస్సార్సీపి కోటిసంతకాల ర్యాలీ ఉద్యమం నియోజవర్గ కేంద్రం యలమంచిలిలో నిర్వహిస్తున్నామని వైయస్సార్సీపి నియోజవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి సామందిత అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. దీనికి నియోజకవర్గంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ కుటుంబ సభ్యులు హాజరై ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాష్టానికి పెట్టుబడుదారులు

### వస్తున్న తరుణంలో వైఎస్ఆర్సీపి ఆందోళనలకు దిగడం సరికాదు





**అనకాపల్లి, నవంబర్ 8 (మనసు లో మాట):**రాష్ట్రానికి పెట్టుబడిదారులు వస్తున్న తరుణంలో వైఎస్ఆర్సీపి ఆందోళనలకు పిలుపునివ్వడం సరికాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు హితవు పలికారు. స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 14, 15 తేదీల్లో సమ్మెట నిర్వహించడానికి అనేక దేశాల నుంచి పెట్టుబడిదారులు రావడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఈ నెల 12 న ఫీజు రీయింబర్స్మెంట్ పేరున వైఎస్ఆర్సీపి విద్యార్థి విభాగం ఆందోళనకు పిలుపునివ్వడం సరికాదన్నారు. ఈ తంతు చూస్తే పెట్టుబడిదారులను బెదిరించడానికే అన్నట్టు గా ఉందని నాగజగదీష్ మండిపడ్డారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ 3000 కోట్లు బకాయిలు పడ్డారని, బీటెక్, ఎంటెక్ చదువుకునే విద్యార్థులు పై చదువులకు వెళ్లలేని పరిస్థితి కల్పించారని, ఐదు సంవత్సరాల కాలంలో 44 లక్షల ఉద్యోగాలు కల్పించానని, ఉత్తర కుమార్ ప్రగల్బాలు పలికారని, అనాడు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో 11406 పోస్టులకు ప్రకటన చేసి ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశ దేశాలు తిరిగి పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో పెట్టుబడులు సాధించి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై సంధి పేలాపలనలు చేస్తున్నారని నాగజగదీష్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ టిడిపి ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు, సాలాపు నాయుడు, పిళ్ళా తారకేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 9 నవంబర్ 2025


# రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

- ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్‌ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాగా, ఈ నెల 9న మరింత తకువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది.

# జూబ్లీహిల్స్‌లో 144 సెక్షన్

## ఎన్నికల వేళ పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

- మద్యం దుకాణాలు, హెూటళ్లు మూసివేత




**హైదరాబాద్, నవంబర్ 8 ( మనసులో మాట):**

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హెూటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూ-ర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఈసీ

- బీజేపీ కుట్రలను మేం బయటపెట్టాం
- అయినా చర్యలు తీసుకోని ఎలక్షన్ కమిషన్
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కమలం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 8 ( మనసులో మాట):**

దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్ధనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# బిహార్ ఫలితాల తర్వాతే నిర్ణయం

హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే పొత్తుపై ఆలోచిస్తా

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్, నవంబర్ 8 ( మనసులో మాట):**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, ఒకవేళ హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే మహాకూటమితో కలిసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పూర్తి దృష్టి తమ అభ్యర్థులను గరిష్ట సంఖ్యలో గెలిపించడంపైనే ఉందని ఆయన తెలిపారు. ఎన్డీటీవీకి ఇచ్చిన 'వాక్ ది టాక్' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "నవంబర్ 14న ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అప్పుడు కచ్చితంగా స్పందిస్తాం. మా కూటమి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేలా చూడటమే మా ప్రయత్నం. ఫలితాలు వచ్చినప్పుడు బీహార్ ప్రజల తీర్పు ఎలా ఉందో చూస్తాం" అని ఒవైసీ వివరించారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన భాగస్వాములుగా ఉండగా, ఎన్డీఏలో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఉన్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 స్థానాల్లో పోటీ చేసి, ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఐదు స్థానాలు గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరిపోయారు. ఈసారి ఎంఐఎం 25 మంది అభ్యర్థులను బరిలోకి దించింది. తమ పార్టీ బీజేపీకి 'బీ-టీమ్' అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "వారు నన్ను ఓట్లు చీల్చేవాడినని, బీ-టీమ్ అని అనడంలో అలసిపోరు. కానీ నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారనే విషయాన్ని ఎవరూ మాట్లాడరు. దానికి బాధ్యులెవరు? 450-500 స్థానాల్లో పోటీ చేసి మూడుసార్లు ఓడిపోయినప్పుడు ఇతరులను నిందించడం ఎందుకు? వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి" అని ఒవైసీ ఘాటుగా స్పందించారు. బీహార్‌లో తొలి దశ పోలింగ్ రికార్డు స్థాయిలో 64.66 శాతంగా నమోదైంది. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.

# కేయూలో 'చాయ్ పే చర్చ'

- విద్యార్థుల సమస్యలు విన్న జాగృతి అధ్యక్షురాలు కవిత!



**వరంగల్, నవంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం రాత్రి వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డులో 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి 'చాయ్ పే చర్చ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి చాయ్ తాగి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు, ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు వంటి కీలక అంశాలపై చర్చించారు. చర్చ సందర్భంగా విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటే నమ్మి మోసపోయామని పేర్కొన్నారు. గత నోటిఫికేషన్లే దిక్కయ్యాయని: నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్.. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) ఇచ్చిన నోటిఫికేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, వాటినే తాము ఇచ్చిన ఉద్యోగాలుగా చెప్పుకుంటోందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యలతో పాటు జోనల్ వ్యవస్థ అంశాలపై కూడా కవిత గారు పోరాడాలని విద్యార్థులు సూచించారు. రాష్ట్రంలో మళ్లీ అధికార మార్పిడి జరిగితేనే నిరుద్యోగుల జీవితాల్లో మార్పు వస్తుందని పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కవిత క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని, తమ మద్దతు ఆమెకు ఉంటుందని విద్యార్థులు కోరారు. దీనిపై స్పందించిన కవిత.. తన రాజకీయ భవిష్యత్ కన్నా ప్రజలకు మంచి జరగాలన్నదే తన ముఖ్య ఉద్దేశమని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై కచ్చితంగా పోరాటం చేస్తానని, వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఆట మొదలు పెడతా.. తడాఖా చూపిస్తా

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 8 ( మనసులో మాట):**

కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో చూపిస్తానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదల గూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవరు ఎవరికి బ్రదర్స్ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్ద బ్రదర్ కేసీఆర్, తర్వాత చిన్న బ్రదర్ హరీశ్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలకే తాము బ్రదర్స్ అని చెప్పుకొచ్చారు. మునుగోడులో భారత సైనికులను చైనా సైనికులు కొట్టారని కేసీఆర్ అంటే.. జూబ్లీహిల్స్‌లో భారత సైనికులను ముడ్డి మీద తన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని... అసలు పాకిస్థాన్ ఉగ్రవాదులను భారతదేశం ఏం చేసిందో ప్రపంచం అంతా లైవ్‌లో చూసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రేవంత్ సభలకు జనం కరువు

- కొడంగల్ నుంచి జనాలను రప్పిస్తున్నారు
- జూబ్లీహిల్స్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 8 ( మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కల్చి వాత పెట్టబోతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీహిల్స్ ప్రజలు రావడం లేదని తన సొంత నియోజక వర్గం కొడంగల్ నుంచి జనాలను ఇక్కడికి రేవంత్ రెడ్డి తరలిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ. 2, 500 ఇస్తామన్నారని.. అవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు రూ. 2,500 రావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడని వివరించారు. శనివారం సాయంత్రం షేక్ పేట అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. దురదృష్టం కొద్ది మీరంతా అమితంగా ఇష్టపడి గెలిపించుకున్న మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారన్నారు. మగదిక్కు లేని ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడిందని స్పష్టం చేశారు. గోపీనాథ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సతీమణి సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. అలాంటి వేళ బాధతో.. దు:ఖంతో ఉన్న ఆడబిడ్డ సునీతను కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతమ్మను అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు ఆయన సూచించారు. గోపీనాథ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు, బస్తీ వాసులకు అండగా నిలిచారని చెప్పారు. నియోజక వర్గం నుంచి ఎదురీతకు లేడీ నిలుచుంటే అటు వైపు రౌడీ నిలబడ్డారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎవరు గెలవాలి? లేడీనా? రౌడీనా? అంటూ నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీ కష్టాలు.. మీ సమస్యల పరిష్కరించేందుకు సునీతమ్మతోపాటు మేమంతా మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా హరీశ్ రావు హామీ ఇచ్చారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రేవంత్ రెడ్డికి పదవీ గండం

- జూబ్లీహిల్స్ లో ఓడితే సీఎం పోస్టు ఊడడం ఖాయం
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో భయం మొదలైందని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత పదవీగండం పొంచి ఉందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి అజెండాపైనే జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేయబోతున్నారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాగంటి గోపీనాథ్ తల్లితో ఎవరు మాట్లాడిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతో చేసే పనుల్లో ఇది ఒకటని.. రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తులో మాట్లాడుతున్నట్లుగా ఉందన్నారు, రెడ్డి సీఎంగా వచ్చాక డ్రగ్స్ సంబంధ నేరాలు ఎక్కువయ్యాయని.. పోలీస్ కమిషనర్లే నేరాల రేటు పెరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారన్నారు.సీఎం మానసిక స్థితి దెబ్బతిన్నట్లుందని.. సందర్భం లేకుండా మాట్లాడుతున్నారని.. ఆయనను చూసి సిగ్గు సిగ్గుపడేలా ఉందని విమర్శించారు. నిఘా పెట్టేందుకు కేసీఆర్ కమాండ్ కంట్రోల్ కడితే.. రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని తమపై నిఘా పెడుతున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రగతిభవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. బులలెట్ ప్రూఫ్ కిటికీలు, కమాండ్ కంట్రోల్, సెక్రటేరియట్‌పై కమిషన్ వేయవచ్చు కదా.. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు చూపిస్తావా ప్రగతి భవన్‌ల ఎన్ని రూములున్నాయో చూపిస్తావా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఎవరూ తిట్టని విధంగా వైఎస్సార్‌ను, సోనియా గాంధీని తిట్టింది రేవంత్‌రెడ్డియేనన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలను ఎన్ని రోజులు భయపెడుతావంటూ నిలదీశారు. ఏం చేసినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదని, రేవంత్ రెడ్డి చేసే తప్పులకు చరిత్ర క్షమించదన్నారు. రేవంత్ రెడ్డి నోటి దూలతో బీహార్ నుంచి వెల్లగొట్టే పరిస్థితి వచ్చిందని.. బిహార్ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డిని వద్దని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిలిపించుకున్నారన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇద్దరు బ్యాడ్ బ్రదర్స్ అన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరూ మోదీ శిష్యులేనని.. తెలంగాణ అభివృద్ధి,హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలని సూచించారు. హరీశ్‌రావుపై రేవంత్ చల్లర వ్యాఖ్యలు చేశారంటూ విమర్శించారు. పార్టీలో హోంగార్డ్, ఐపీఎస్, ఎవరు పెద్ద.. ఎవరు చిన్నా అని రేవంత్ హరీశ్ ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. సీఎం బాధతో తెలంగాణ పరువుపోతుందని.. ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకుంటే మంచిదంటూ హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నేతలు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## బీజేపీకి ప్రవాసుల ఆదరణ

- జూబ్లీహిల్స్‌లోనూ అండగా నిలవాలి
- కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరపున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీధి రౌడీలా రేవంత్ భాష

- ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా?
- యాజమాన్యాలను బెదిరించే ధోరణిలో ప్రభుత్వం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శ



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

## రాష్ట్రపతి వెంట డీకే అరుణ

ద్రౌపది ముర్ము వెంట ఆఫ్రికా అధికారిక పర్యటనకు వెళ్లనున్న ఎంపీ

**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్–ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## తమ్మిడికుంటకు కొత్త శోభ

- హైడ్రాకు స్థానికుల కృతజ్ఞతలు
- సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అభిమానం చాటుకున్న మాదాపూర్ వాసులు




**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

ఐటీ కారిడార్‌కు, శిల్పారామానికి చేరువగా మాదాపూర్‌లో ఉన్న తమ్మిడికుంట చెరువు రూపురేఖలను మార్చిన హైడ్రా కు స్థానికులు ర్యాలీగా వచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఒకప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా, దుర్గంధభరిత వాతావరణంలో దోమలు, క్రిమి కీటకాలతో ఉన్న ఈ పరిసరాలను హైడ్రా పూర్తిగా మార్చివేసిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తమ్మిడికుంట చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చినందుకు స్థానికులు ర్యాలీగా తరలివచ్చి, ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. అల్మాస్ గూడ బోయపల్లి ఎన్‌క్లేవ్ కాలనీలో లేఔట్ ప్రకారం ఉన్న రోడ్లు, పార్కుల ఆక్రమణలను తొలగించి, వాటిని హైడ్రా కాపాడిందని స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా వారు హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతూ మరో ర్యాలీ కూడా నిర్వహించారు. హుస్సేనీ ఆలయం, ఫాతిమా కాలనీలో కూడా హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు.

### సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ, కాలనీ వాసులు తమ అభిమానాన్ని ఈ రూపంలో తెలియజేశారు. హైడ్రా చేసిన అభివృద్ధి పనుల పట్ల తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూనే, కాలనీ అభివృద్ధికి మరిన్ని పనులు చేపట్టాలని కోరారు. పూర్తి స్థాయిలో కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలనీ పార్కును అభివృద్ధి చేయాలని, రోడ్లు బాగు చేయాలని స్థానికులు ఈ సందర్భంగా అధికారులను కోరారు. తమ్మిడికుంట పరిసరాల అభివృద్ధికి హైడ్రా తీసుకున్న చర్యలను కాలనీ వాసులు పూర్తిగా స్వాగతించడంతో పాటు, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి పనులు కొనసాగించాలని ఆకాంక్షించారు.



## ఉప ఎన్నిక నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- కాంగ్రెస్ తీరుపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని కోరుతూ భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు ఈరోజు తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) ను కలిశారు. బీఆర్ఎస్ నాయకులు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తోపాటు బీఆర్ఎస్ నాయకులైన ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గారితో కలిసి, ఎన్నికల్లో జరుగుతున్న అవకతవకలు, అధికార పార్టీ నాయకులకు కొందరు అధికారులు సహకరిస్తున్న తీరుపై అన్ని ఆధారాలతో కూడిన ఫిర్యాదును సీఈఓకు సమర్పించారు. ఫిర్యాదులో బీఆర్ఎస్ నాయకులు ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న తీరును, అందుకు కొందరు అధికారులు సహకరిస్తున్న వైనాన్ని వివరించారు. "జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు డబ్బు, మద్యం పంపిణీతో పాటు పలు అక్రమాలకు పాల్పడుతున్నారు. నిబంధనలను అతిక్రమించి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు" అని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులకు సహకరిస్తున్న మరియు నిష్పక్షపాతంగా వ్యవహరించని అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సీఈఓను గట్టిగా కోరారు. ముఖ్యంగా, ఎన్నికల విధుల్లో పాల్గొనే కొందరు ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ ఏజెంట్లలా పనిచేస్తున్నారనే ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను కూడా ఫిర్యాదుతో పాటు సమర్పించినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని బీఆర్ఎస్ నాయకులు నొక్కి చెప్పారు. ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజున భద్రతను పర్యవేక్షించాలని కోరారు. సమర్పించిన ఆధారాలను తక్షణమే పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీఈఓకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికలను అప్రమత్తంగా గమనిస్తోందని, నిష్పక్షపాత ఎన్నికల కోసం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- జూబ్లీహిల్స్ లో మంత్రి అడ్లూరి ప్రచార జోరు
- ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న మంత్రి
- నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విన్నపం

**జూబ్లీహిల్స్, నవంబర్ 8 (మనసులో మాట) :**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శనివారం ప్రచారం నిర్వహించారు. బోరబండ, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బోరబండలోని వినాయకనగర్ రావు కాలనీలో అడ్లూరి స్వయంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం స్థిరంగా ఉంది. ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి ఇంటికి వెలుగు ఇదే కాంగ్రెస్ ధ్యేయం,"అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అనేక విధాలు అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పుడు నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు.

### మహిళల కృషే సమాజ ప్రగతికి పునాది

అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శాతవాహన కాలనీలో స్వయం సహాయక మహిళా సంఘాలు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మహిళల ఆర్థిక సాధికారతపై ప్రసంగించారు. "మహిళల కృషే సమాజ ప్రగతికి పునాది. వారిని కోటీశ్వరులు చేయాలనే సంకల్పం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది,సీఎం రేవంత్ రెడ్డిదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మహిళా సంఘాలకు తక్కువ వడ్డీ రుణాలు, రాయితీ పథకాలు కొనసాగుతున్నాయి. మహిళలకు విద్య, ఉపాధి, చిన్న వ్యాపారాల్లో భాగస్వామ్యం కల్పించే కార్యక్రమాలు అమలులో ఉన్నాయి. బలహీన వర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "ప్రతి గృహిణి అభివృద్ధి చెందితేనే తెలంగాణ ముందుకు సాగుతుంది," అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

### ప్రతి ఒక్కరూ చదువుకొని ఎదగాలి

తరువాత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలంగాణ రికనైజడ్ స్కూల్ మెనెజ్‌మెంట్ అసోసియేషన్ (టీఆర్ఎస్ఎంఏ) సమావేశంలో పాల్గొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమైనవి అని ఆయన పేర్కొన్నారు. బడుల స్థిరీకరణ, టీచర్ల సంక్షేమం, విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ఫీజు నిర్మాణం సరళీకరణ, విద్యుత్ రాయితీలు, పునరుద్ధరణ నిధులు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని తెలిపారు."ప్రతి పిల్లవాడు చదువుకోవాలి – ఎదగాలి – ఇదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం" అని మంత్రి స్పష్టం చేశారు.



### నోవాటెల్‌లో వివాహ వేడుకకు హాజరు

ప్రచార కార్యక్రమాల అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హైటెక్స్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల నరసింహా రెడ్డి కుమార్తె రచన రెడ్డి వివాహానికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి!

- సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీలే ప్రైవేటు సైన్యం
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత బాల్క సుమన్



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ఒక్కటైపోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీలు అండగా ఉంటూ ప్రైవేటు సైన్యంలా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల బంధం 'రామ్ కో సిమెంట్' కంటే దృఢమైందని వ్యాఖ్యానించారు.

### రేవంత్-కిషన్ రెడ్డి బంధం.. బీజేపీ ఎంపీలే దోస్తులు!

"కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డిలు పెద్దమ్మ, చిన్నమ్మల కొడుకుల్లా ఉంటారు. రామ్ కో సిమెంట్ కంటే దృఢమైన బంధం కిషన్ రెడ్డికి, రేవంత్ రెడ్డికి ఉంది. బీజేపీ ముఖ్యమంత్రులకు కూడా దొరకని అపాయింట్‌మెంట్ ప్రధాని మోడీ వద్ద రేవంత్ రెడ్డికి తొందరగా దొరుకుతుంది. ఢిల్లీలో బీజేపీ ఎంపీలే రేవంత్ రెడ్డికి దోస్తులు. బీజేపీ ఎంపీలతో రేవంత్ రెడ్డి సన్నిహితంగా ఉంటారు. టీడీపీలో ఉన్నప్పుడు కూడా ఆ బీజేపీ ఎంపీతో రేవంత్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉండేవి. ఆ బీజేపీ ఎంపీకి రేవంత్ రెడ్డి ఈ మధ్యే కాంట్రాక్టు ఇచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రేవంత్ రెడ్డి కోసం పని చేస్తున్నారు. తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి కంటే ఎక్కువగా రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీలు కాపాడుతున్నారు. బీజేపీ ఎంపీలు 'మెంబెర్ ఆఫ్ రేవంత్ రెడ్డి' లా మారిపోయారు. బీజేపీ ఎంపీలు రేవంత్ రెడ్డిపై ఈగ కూడా వాలనివ్వరు. బండి సంజయ్ అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్నారు." అని బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### ఓటమి భయంతో సీఎం దౌర్జన్యం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటమిని ఒప్పుకున్నారు కాబట్టే గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్లను, బీఆర్ఎస్ వాళ్ళను భయపెట్టే విధంగా మాట్లాడుతున్నారని బాల్క సుమన్ అన్నారు. ఆయన తొమ్మిది రోజులు ఉప ఎన్నికల ప్రచారం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? రేవంత్ రెడ్డి భాష చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. బరితెగించి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఇంటిపై పోలీసులు రైడ్ చేశారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోకి వారి ఇళ్ళు రాకపోయినా రైడ్స్ చేయడం ఏంటి? ఎమ్మెల్సీ నివాసంలో సోదాలు చేసి ఏమీ దొరకలేదని పోలీసులు చెప్పారన్నారు. సమాచారంతోనే సోదాలు చేశామని పోలీసులు అంటున్నారు. కంప్లైంట్ ఇచ్చిన వాళ్ళను పోలీసులు విచారణ చేశారా? అని ప్రశ్నించారు. ఎర్రగడ్డలో కాంగ్రెస్ నేత ఇంట్లో సోదాలు చేసినట్లు డ్రామా చేశారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కుక్కర్లు పంచుతూ, గూగుల్ పే, ఫోన్ పే చేస్తామని ఓటర్లకు చెప్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోలీసులు రేవంత్ రెడ్డికి ప్రయివేటు సైన్యంలా పనిచేస్తున్నారని, ఏపీలో ఏం జరుగుతుందో పోలీసులు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లలా పోలీసులు పని చేయవద్దని సూచించారు. పోలీసుల దౌర్జన్యం, అరాచకాలు ఎక్కువయ్యాయి. ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

### బీఆర్ఎస్ గెలుపు ఖాయం!

కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి అయ్యాయి. బండి సంజయ్ వచ్చి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీకి సహకారం అందిస్తున్నారని, ఎన్నికల కమీషన్, అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బాల్క సుమన్ పేర్కొన్నారు. బైండోవర్ చేసిన 140 మందిని ఎన్నికల రోజు బయటకు రానివ్వవద్దని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ కుట్రలను జూబ్లీహిల్స్ ప్రజలు ఛేదిస్తారు. ప్రశాంత వాతావరణంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నిర్వహించాలన్నారు. అన్ని కుట్రలను జూబ్లీహిల్స్ ఓటర్లు ఛేదించి బీఆర్ఎస్‌ను గెలిపించడం ఖాయం అని బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు.

# కళోత్సవ్ పోటీల్లో 'కరీంనగర్' ఫస్ట్

## జిల్లాకు 4 మొదటి స్థానాలు



**కరీంనగర్, నవంబర్ 8 (మనసులో మాట):**

విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులో గురు, శుక్రవారాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కళోత్సవ్ పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు నాలుగు ప్రథమ బహుమతులు సాధించారు. ఇందులో రెండు స్థానాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, మరో రెండు స్థానాలు ప్రైవేటు విద్యార్థులు సాధించారు. మొత్తం 12 రంగాల్లో పోటీలు నిర్వహించగా అందులో నాలుగు రంగాల్లోనూ కరీంనగర్ విద్యార్థులే విజయం సాధించడం విశేషం. థియేటర్ ఆర్ట్స్ గ్రూపులో తిమ్మాపూర్ కేజీబీవీ విద్యార్థులు, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ గ్రూప్ లో వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం సాధించారు. అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థి క్లాసికల్ సోలో పాటల విభాగంలో, పారమిత విద్యార్థి సంగీత విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. వీరంతా త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి కళోత్సవ్ పోటీల్లో పాల్గొంటారు.



# ఘనంగా ఎన్పీఎల్ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

- అంబేడ్కర్ స్టేడియంలో ఆరు జిల్లాల విద్యార్థుల క్రీడా సంబరం

**కరీంనగర్, నవంబర్ 8 (మనసులో మాట):**

కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియం శనివారం నాడు క్రీడా స్ఫూర్తితో ఉల్లాసంగా మారింది. నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎన్.పి.ఎల్. (నారాయణ ప్రీమియర్ లీగ్) జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడా సమారోహంలో ఆరు జిల్లాలకు చెందిన నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. క్రీడా రంగంలోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, వారిలో క్రమశిక్షణ, జట్టు భావన ను పెంపొందించడం లక్ష్యంగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు ఎల్లాల భాస్కర్ రెడ్డి, ఏ.జీ.ఎం. అన్నం చైతన్య రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా విద్యాధికారి (డీ.ఈ.ఓ.) ముందయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, శారీరక దృఢత్వం లభిస్తుందని ఆయన అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆరోగ్యవంతమైన పోటీ భావన పెంపొందుతాయని డీఈఓ ముందయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరు బ్రాంచుల ప్రిన్సిపల్స్, అకడమిక్ డైరెక్టర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటల నైపుణ్యాన్ని, స్ఫూర్తిని ఆహూతులు అభినందించారు.

# హెూరాహెూరీగా హ్యాండ్ బాల్ పోటీలు

**కోస్గి, నవంబర్ 8 (మనసులో మాట):**

రాష్ట్ర స్థాయి అండర్ 17 హ్యాండ్ బాల్ పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. శనివారం లీగ్ పద్ధతిలో జరుపుతున్న పోటీలలో తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల నుండి బాలబాలికల జట్లు పోటీ పడుతున్నాయి. శనివారం నాటి మ్యాచ్ లో బాలికల విభాగంలో మహబూబ్ నగర్,కరీం నగర్ మధ్య జరిగిన పోటీలో మహబూబ్ నగర్ 6-3 తేడాతో గెలుపొందింది.అదే విధంగా ఆదిలాబాద్,వరంగల్ మధ్య పోటీలో ఆదిలాబాద్ 11-2 తేడాతో,ఆదిలాబాద్,నిజామాబాద్ 10-0 తేడాతో ఆదిలాబాద్,మెదక్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఆదిలాబాద్ 14-2 తేడాతో గెలుపొందింది.బాలుర విభాగంలో మహబూబ్ నగర్ జట్టు హైద్రాబాద్ పై 8-6,రంగారెడ్డి పై 13-7,మెదక్ పై 6-7,ఖమ్మం పై 15-9కరీంనగర్ పై 11-7తేడాతో మహబూబ్ నగర్ గెలుపొందింది. మూడు రోజులపాటు జరగనున్న హ్యాండ్ బాల్ పోటీలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.ఆదివారం నాడు బాలికల విభాగంలో సెమీ ఫైనల్ లు అదిలాబాద్, కరీంనగర్ మధ్య,మహబూబ్ నగర్ మెదక్ మధ్య జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,పీడీ లు నర్సింహ్మ,బాలరాజు ఆయా జట్ల మేనేజర్లు,కోచ్ లు పాల్గొన్నారు.



# ఒలింపిక్స్ లో పతకాలు సాధించాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, నవంబర్ 8 (మనసులో మాట):**

క్రీడాకారులు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు తెచ్చే విధంగా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో శనివారం తెలంగాణ మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, ఫైన్ ఆర్ట్స్ ముఖ్యమన్నారు. క్రీడలు ప్రోత్సహించడం ద్వారానే అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకురావడం వల్ల విద్య, ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పనతో క్రీడలకు ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వెల్లడించారు. జగిత్యాల నియోజకవర్గంలో క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి చేశారు. క్రీడాకారులకు పండ్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్ , డీవైఎస్‌వో రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు పారమిత విద్యార్థులు

## రాష్ట్రస్థాయి గాత్ర సంగీతం బృంద విభాగంలో సత్తా చాటిన స్టూడెంట్స్



**కరీంనగర్, నవంబర్ 8 (మనసులో మాట):**

స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 6, 7 తేదీలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టీ.జీ.ఐ.ఆర్.డీ (తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ), రాజేంద్రనగర్‌లో ఈ రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు యన్. ప్రమధ శ్రీ, యస్. శ్రీ సాన్విక, కె. శ్రీ వికాస్, కె. వైష్ణవి లు కలిసి రాష్ట్రస్థాయి గాత్ర సంగీతం బృంద విభాగంలో పాల్గొన్నారు. వీరు తమ అద్భుతమైన ప్రదర్శనతో మొదటి బహుమతిని గెలుచుకొని, ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడానికి అర్హత సాధించారు. ఈ శుభవార్తను పాఠశాల డైరెక్టర్ కె. హన్మంత రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ రాజీవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ శ్రీనాథ్ చేతులమీదుగా విద్యార్థులు తమ బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్ మరియు రూ.5,000 నగదు బహుమతిని అందించారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన సంగీత ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. అభినందించిన వారిలో చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు ఉన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, నాగరాజు, భవానీ, రాము, నిఖిత మరియు సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్ లు పాల్గొన్నారు. జాతీయస్థాయిలోనూ విద్యార్థులు విజయం సాధించి పాఠశాలకు, రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

# జాతీయ స్థాయి కళోత్సవాలకు అల్ఫోర్స్ విద్యార్థిని

## అభినందించిన కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, నవంబర్ 8 (మనసులో మాట):**



రాష్ట్రస్థాయి కళోత్సవాలలో ప్రథమ బహుమతి సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఘనంగా అభినందించారు. అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి కళోత్సవ పోటీలకు ఎంపికైన సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... "విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యను అందించడం ద్వారా వారు ఉత్తమమైన స్థానాలను స్థిరపడేందుకు అవకాశాలు చాలా ఉంటాయి. దీని ద్వారా వారు సమాజంలో గొప్ప విజయాలను సాధించగలుగుతారు" అని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అన్ని రంగాలలో అగ్రగామిగా కొనసాగడం చాలా గొప్ప విషయమని కొనియాడిన కలెక్టర్, విద్యార్థులకు అన్ని వేళల్లో చేయూతనిస్తున్న విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లభిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆమె కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కళోత్సవ్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచిందని తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వి. శ్రీనిధి పాటల పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కళోత్సవాలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం గొప్ప విషయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "విద్యార్థులకు సమగ్రమైన సమాచారాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో బోధనను అందిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నాము. పాఠశాలలో విద్యార్థులకు వారికి ఇష్టమైన రంగంలో నిపుణులైన ఉపాధ్యాయులుచే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామని" నరేందర్ రెడ్డి వివరించారు. విజేత వి. శ్రీనిధికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, జాతీయ స్థాయిలోనూ ప్రతిభను చాటి గొప్ప విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నిలిచిన వియత్నాం ఎయిర్‌లైన్స్ విమానం

## శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన




**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు శనివారం ఆందోళన చేపట్టారు. వియత్నాం ఎయిర్‌లైన్స్‌కు చెందిన వీఎన్-984 విమానం శుక్రవారం రాత్రి శంషాబాద్ నుంచి వియత్నాంకు వెళ్లాల్సి ఉంది. కానీ సాంకేతిక సమస్య తలెత్తడంతో అధికారులు సర్వీసును నిలిపివేశారు. 200 మంది ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలోనే ఉండిపోయారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్స్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. మరోవైపు భారీ మరమ్మతుల కారణంగా ఈ విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శనివారం ఉదయం 11 గంటలకు అధికారులు ప్రకటించారు. రీషెడ్యూల్ చేసిన విమానంలో ప్రయాణికులను పంపిస్తామని, అలా వెళ్లడానికి ఇష్టం లేని ప్రయాణికులకు పూర్తిస్థాయిలో టికెట్ డబ్బులు రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. కౌలాలంపూర్ వెళ్లాల్సిన విమానంలోనూ సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో నిర్దేశిరచిన సమయం కంటే 6 గంటల ఆలస్యంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. ఢిల్లీలో తలెత్తిన ఏటీసీ సాంకేతిక సమస్య వల్ల ఢిల్లీ, ముంబయి, శివమొగ్గ విమానాలు రద్దయ్యాయి. గోవా వెళ్లాల్సిన విమానం ఆలస్యంగా బయలుదేరింది.

# ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

- నవంబర్ 13 నుంచి విస్తృత కార్యక్రమాలు
- కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

జిల్లాలో స్వచ్ఛత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపునకు నవంబర్ 13, 14 తేదీల్లో విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 13న మండలాల పరిధిలో ఎంపిక చేసిన పంచాయతీల్లో "మన ఊరు - మన నీరు" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, గ్రామ-స్తులతో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేసి, నీటి సంరక్షణపై ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లో స్పీచ్‌లు, డిబేట్‌ల ద్వారా నీటి ప్రాముఖ్యత, పొదుపు చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వర్షపు నీటి నిల్వలు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ 14న అన్ని పాఠశాల కాంప్లెక్సుల్లో "ఆరోగ్య జాతర" నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులతో స్కిట్స్, పాటలు, నృత్యాలు నిర్వహించి ఆరోగ్యంపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ (పోషక తోటలు)ను ఈజీఎస్ కింద ప్రారంభించాలని ఆదేశించారు. స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో భాగంగా ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పాడైన వస్తువులను ఉపయోగించదగినవి, మరమ్మతు చేయదగినవి, వాడలేనివిగా మూడు రకాలుగా వర్గీకరించాలని కలెక్టర్ సూచించారు. వినియోగం లేని సామగ్రి, స్క్రాప్‌ను గ్రామపంచాయతీకి అప్పగించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామాలు పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల అమలులో డీఆర్డీఏ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మత్తడి వాగు తీరంలో కార్తీక దీపోత్సవం



**ఆదిలాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

తాంసి మండలంలోని మత్తడి వాగు తీరం కార్తిక దీపోత్సవంతో సందడిగా మారింది. వైభవంగా జరిగిన గంగా హారతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం, కార్తిక స్వామికి ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్న కలెక్టర్ అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గంగా హారతిని సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తడి వాగు పరిసరాలు సహజసిద్ధసౌందర్యంతో కళకళలాడుతున్నాయని, గ్రామీణ పర్యాటకం అభివృద్ధికి ఇది అనువైన ప్రదేశమని పేర్కొన్నారు. అవసరమైన మౌలిక వసతుల కల్పనపై సంబంధిత శాఖలతో సమావేశాలు నిర్వహించి చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్తిక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన గంగా హారతిని స్థానికులు భారీగా హాజరై దర్శించుకున్నారు.



# విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

- పూర్తిగా గతితప్పిన ఆటోమేటిక్ వ్యవస్థలు
- విమానాల రద్దు.. ప్రయాణికుల ఆందోళన



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్ధరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు." గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా మూసివేశారు.

# ఆసుపత్రుల పరిసరాల నుంచి వీధి కుక్కల తొలగింపు

- తొలిరోజు 277 వీధి కుక్కల పట్టివేత



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సత్వర చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాల ప్రకారం పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, రవాణా కేంద్రాలు వంటి ప్రజా ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తొలగించాలన్న సూచనపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ప్రారంభించింది. డ్రైవ్ మొదటి రోజైన శనివారం మొత్తం 277 వీధి కుక్కలను పట్టుకున్నారు. పట్టుకున్న ఈ కుక్కలకు శస్త్రచికిత్స (స్టెరిలైజేషన్) నిర్వహించిన అనంతరం వాటిని తిరిగి ఆసుపత్రుల ప్రాంగణాల్లో వదలకుండా, జీహెచ్ఎంసీకి చెందిన జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించారు. అక్కడ వాటికి శస్త్రచికిత్స, టీకాలు, సంరక్షణ, మరియు పర్యవేక్షణ చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. తొలుత ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ, తరువాత పాఠశాలలు, కళాశాలలు, రవాణా కేంద్రాలు వంటి ఇతర పబ్లిక్ ప్లేస్‌లకు కూడా ఈ డ్రైవ్‌ను విస్తరించనున్నట్లు స్పష్టం చేసింది.



# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**రాయపోల్, నవంబర్ 8 (మనసులో మాట):**

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలంలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంతూర్ గ్రామానికి చెందిన బండారు శ్రీనివాస్ రూ.55 వేలు,తోడెంగల మల్లయ్య రూ.47,500. తిమ్మక్ పల్లి కాశిరెడ్డి మంజుల రూ.60 వేలు, లింగారెడ్డి పల్లి తోట కిష్టమ్మ రూ.60 వేలు, ముంగిస్ పల్లి భూపతి రావు రూ.60 వేల సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.మండల వ్యాప్తంగా ఎవరు అనారోగ్యానికి గురైన సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దయాకర్, గ్రామ అధ్యక్షులు సాకలి కిష్టయ్య , ఉపాధ్యక్షులు కోతి నర్సింలు, మాజీ సర్పంచ్ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, కిష్టారెడ్డి, మహేష్ యాదవ్, యాదగిరి, జనార్దన్ రెడ్డి,డా.చందు, తొడెంగల మహేష్, సేవ దళ్ జనరల్ సెక్రటరీ మహేందర్ రెడ్డి , అశోక్, పాషా, లక్ష్మణ్, పాపని అంజనేయులు,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మందిని తొక్కడం.. మాట తప్పడం.. రేవంత్ నైజం

- మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్ర నాయకులు హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి 'మందిని తొక్కడం, మాట తప్పడం'గా ఉంటుందని విమర్శించారు. ముఖ్యమంత్రి వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయలేదని ఆరోపించారు.




### బీజేపీ-కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందని హరీష్ రావు వ్యాఖ్యానించారు. బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి రాజకీయాలు, అంటకాగుతున్న తీరు ఢిల్లీలో బయటపడిందని పేర్కొన్నారు. "దొంగే దొంగ అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం." అని అన్నారు. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉన్నప్పటికీ విచారణ ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. "బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి. గుర్గావ్‌లో భట్టి విక్రమార్క ఇల్లు, ఆయన అత్తగారి ఇల్లు ఉంది. ఈ విషయం ఎందుకు బయటకు రాలేదు? బీజేపీకి కాంగ్రెస్‌కి మధ్యలో ఉన్న ఒప్పందం ఏమిటి?" అని ప్రశ్నించారు. పొంగులేటి గారి ఇంట్లో ఈడీ రైడ్స్ జరిగినా ఎందుకు చెప్పలేదు? ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు? అని నిలదీశారు. బీజేపీతో అంటకాగింది రేవంత్ రెడ్డి అని, వారికి చీకటి ఒప్పందాలు ఉన్నాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

### రీయింబర్స్‌మెంట్, అప్పులు, పెట్టుబడులపై సవాళ్లు

హరీష్ రావు ఈ సందర్భంగా రీయింబర్స్‌మెంట్ బకాయిలు, రాష్ట్రంలో పెట్టుబడుల విషయంలో ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. "రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డి? నేను సవాల్ విసురుతున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగినందుకు ప్రైవేట్ కాలేజీలపై దాడులు చేస్తారా?" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి 3,600 కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్తున్నారని, కానీ 8,000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని హరీష్ రావు తెలిపారు. గతంలో కరోనా వచ్చినా కేసీఆర్ ప్రభుత్వం 2,508 కోట్ల రీయింబర్స్‌మెంట్ చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ గారి పాలనలో చేసిన మొత్తం అప్పులు 2,80,000 కోట్లు మాత్రమేనని పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఉందని వివరించారు. ఈ వివరాలు 2025 ఆగస్టు 11న బీజేపీ ఎంపీ రఘునందన్ అడిగిన ప్రశ్నకు కేంద్రం చెప్పిన సమాధానమని వెల్లడించారు. అప్పులపై పూటకో మాట, చిల్లర మాటలు తప్ప రేవంత్ రెడ్డి చెప్పేది ఏం లేదని విమర్శించారు. "మూడు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని రేవంత్ రెడ్డి చెప్తున్నారు, అది నోరా? మోరా?" అని హరీష్ రావు తీవ్రంగా ప్రశ్నించారు.

### పాలనపై, గత వ్యాఖ్యలపై నిప్పులు

సీఎం గంటన్నర సేపు ప్రెస్ మీట్ చూసినవారికి రేవంత్ రెడ్డి మానసిక స్థితిపై సందేహం కలుగుతుందని అన్నారు. "ఈ ప్రభుత్వం నడపడం మాకు చేతకావడం లేదని ముఖ్యమంత్రి మాటల్లో తేలిపోయింది. రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నాడు" అని విమర్శించారు. రెండు సంవత్సరాల పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడగడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.

### తెలంగాణ వృద్ధిలో తిరోగమనం

కేసీఆర్ పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం 3,47,000కు పెరిగిందని, భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న అగ్రగామి రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని హరీష్ రావు తెలిపారు. "సెప్టెంబర్ 2023లో 33 వృద్ధిరేటుతో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. కానీ సెప్టెంబర్ 2025లో కాగ్ ఇచ్చిన రిపోర్ట్ లో జీఎస్టీ వృద్ధిరేటులో తెలంగాణ సాధించిన వృద్ధిరేటు - 5%. దేశంలో చివరి స్థానంలో తెలంగాణ ఉంది." అని గణాంకాలు చదివి వినిపించారు.

# రియాజ్ ఎన్ కౌంటర్ ఫేక్

- పోలీసులే అతడిని కొట్టి చంపారు
- ఎన్ కౌంటర్ గా కథలు అల్లుతున్నారు
- ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి
- రియాజ్ ఫ్యామిలీ ఆరోపణలు



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

# డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా

- ప్రమాదంతో వాహనానికి మంటలు
- సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు



**నల్లగొండ, నవంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఈ ఉదయం పెను ప్రమాదం తప్పింది. వేగంగా వెళ్తున్న ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇన్నోవా కారు యూటర్న్ తీసుకునే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఆ వేగానికి కారు రోడ్డుపైనే పల్టీలు కొట్టింది. వెంటనే ఇంజిన్‌లో మంటలు చెలరేగి కారు మొత్తానికి వ్యాపించాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రయాణికులు అప్రమత్తమై కారులో నుంచి బయటకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కానీ, అప్పటికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కారును రోడ్డుపై నుంచి తొలగించే వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మైసమ్మ ఆలయాల కూల్చివేతపై కేంద్రమంత్రి తీవ్ర ఆగ్రహం!



**గోదావరిఖని/పెద్దపల్లి, నవంబర్ 8 (మనసులో మాట):**

రోడ్డు విస్తరణ పేరుతో గోదావరిఖనిలో 46 దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేయడాన్ని కేంద్రమంత్రి, బీజేపీ అగ్ర నాయకులు బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆలయాల కూల్చివేతపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికారుల తీరును నిలదీశారు. ఇదే అంశంపై ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ గార్లకు ఫోన్ చేసి మాట్లాడారు. "ఎవరి మెప్పుకోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చివేశారు? ఇదే రోడ్డుకు అడ్డుగా ఉన్న మసీదులు ఎందుకు కూల్చలేదు? హిందువులంటే అంత చులకనా?" అని నిలదీశారు. ఆటో డ్రైవర్లు తమ ఆటో అడ్డాల దగ్గర ప్రతిరోజు మైసమ్మ ఆలయం వద్ద మొక్కుకుంటారు, భక్తులు నిత్యం దర్శించుకుంటారు. "భక్తుల మనోభావాలు పట్టవా? రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ గోదావరిఖని యంత్రాంగానికి 48 గంటల సమయం ఇస్తున్నట్లు ప్రకటించారు. "కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునర్నిర్మించాలి." అని డిమాండ్ చేశారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ అయిన వెంటనే గోదావరిఖని వస్తానని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా అధికారులందరినీ ప్రజల ముందు నిలబెడతానని బండి సంజయ్ స్పష్టం చేశారు. "జరగబోయే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ అంశంపై పెద్దపల్లి జిల్లా బీజేపీ నేతలతో పాటు రాష్ట్ర నాయకులతో చర్చించి తదుపరి కార్యాచరణ సిద్ధం చేస్తామని ఆయన తెలియజేశారు.

# పారిశుధ్య సిబ్బంది, డ్రైవర్లకు ప్రోత్సాహకాలు

- వరంగల్ వరద సేవలకు గాను గుర్తింపు
- మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ప్రకటన

**వరంగల్, నవంబర్ 8 (మనసులో మాట):**



ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతమైన సేవలు అందించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పారిశుధ్య సిబ్బందికి, డ్రైవర్లకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లో పనిచేసిన పారిశుధ్య సిబ్బంది, డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ. 1,000 (వెయ్యి రూపాయలు) చొప్పున ప్రోత్సాహకాలు అందజేయాలని నిర్ణయించినట్లు మేయర్ తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగంగా హార్టికల్చర్, నీటి సరఫరా సిబ్బందికి, మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగానే కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం (జీ.ఓ. నెం. 16 ప్రకారం) వేతనాలు పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని మేయర్ వివరించారు. జవాన్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీ.ఓ. నెం. 16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని ప్రకటించారు. హెవీ వెహికిల్స్ డ్రైవర్లు: బల్దియాకు చెందిన భారీ వాహనాలు (హెవీ వెహికిల్స్) నడిపే సిబ్బంది వేతనాల పెంపు కోసం గతంలో ప్రతిపాదించిన ఫైల్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని, వారికి కూడా వేతనాలు పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలనే సంకల్పంతో గతంలో మాదిరిగా రెండు పూటలు (ఉదయం, మధ్యాహ్నం) మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు మేయర్ తెలిపారు. 61 సంవత్సరాలు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బందికి మెడికల్ గ్రౌండ్స్‌లో భాగంగా, వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని, ఇందుకోసం తేదీని త్వరలో ప్రకటిస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ కిట్‌లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నామని, చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటూ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సహకారంతో సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని మేయర్ వివరించారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరపున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడా నష్టపరిహారం అందేలా చూస్తామని, ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాశామని తెలిపారు. కార్మికుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సంయుక్తంగా స్పష్టం చేశారు.

# హెూటల్ మేనేజ్ మెంట్ అకాడమీలో మత్తు

గంజాయి సేవించిన ఆరుగురు విద్యార్థులు అరెస్ట్



**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

డ్రగ్స్ మత్తులో యువత తమ జీవితాలను చిత్తు చేసుకుంటున్నాయి. డ్రగ్స్ ను పూర్తిగా రూపుమాపేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నప్పటికీ అడ్డుకట్టపడడం లేదు. తాజాగా హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. బేగంపేట్ క్యులినరీ హోటల్ మేనేజ్‌మెంట్ అకాడమిలో డ్రగ్స్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులు గంజా సేవించినట్లు పోలీసులు గుర్తించారు. ఆరు మంది విద్యార్థులకు డ్రగ్ టెస్టు నిర్వహించగా పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈగల్, నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా విద్యార్థులకు పరీక్షలు చేశారు. పట్టుబడిన వారు చివరి సంవత్సరం చదువుతున్న హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులుగా గుర్తించారు. వారిని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి.. డి-అడిక్షన్ సెంటర్‌కు తరిలించినట్లు తెలిపారు. విద్యార్థుల స్నేహితుడే డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆరబెట్టిన పత్తి మంటలకు ఆహుతి

300 క్వింటాళ్ల పత్తి దగ్ధంతో రైతు లబోదిబో



**సిద్దిపేట,నవంబర్8(మనసులో మాట):**

ఇటీవలి వర్షాలతో పంటలరు కాపడుకున్న రైతుపై అగ్నిహోత్రుడు ఆగ్రహం చెందాడు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకొని 300 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. బెజ్జంకికి చెందిన రైతు బండి ఐలయ్య తన పది ఎకరాలతో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. కొద్దిరోజులుగా పత్తి తీత పనులు కొనసాగుతుండగా.. ఇంటికి తెచ్చిన పత్తిలో తడి ఆరేందుకు ఖాళీ స్థలంలో టార్పాలిన్లు వేసి ఆరబెట్టారు. మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని క్షణాల్లో పత్తి మొత్తం కాలి బూడిదైంది. రైతు ఐలయ్యతో పాటు కుమారులు రమేష్, అనిల్, ఇతర కుటుంబ సభ్యులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సుమారు 300 క్వింటాళ్ల మేర పత్తి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. ఇన్ని రోజుల కష్టం బూడిద పాలు కావడంతో బోరున విలపించారు. ఘటనా స్థలాన్ని సిద్దిపేట పోలీసులు పరిశీలించారు.

# జూబ్లీహిల్స్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

- ఎన్నికల తర్వాత ఏర్పాటు చేస్తామన్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకుల పాఠశాలల (ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) పథకంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఒక పాఠశాలను మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ కార్మికనగర్‌లో శనివారం సాయింత్రం జరిగిన కార్యక్రమంలో రెహమత్ నగర్ డివిజన్ భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఆర్ఎస్ డివిజన్ సెక్రెటరీ ఇబ్రహీం వందలాది మంది తమ అనుచరులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి వీరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కులం లేదా వర్గ విభజనలకు అతీతంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొత్త రెసిడెన్షియల్ పాఠశాలను ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. రూ.200 కోట్ల రూపాయిలు ఖర్చయ్యే ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఉంటాయి, ఇవి సాధారణంగా 20-25 ఎకరాల విస్తీర్ణంలో ఉంటాయని ఇప్పటికే రాష్ట్రంలో 78 పాఠశాలలకు ఆమోదం లభించిందని ఆయన తెలిపారు. తాజాగా పేదలు, అన్నివర్గాల ప్రజలు అధికంగా ఉండే ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల తర్వాత కనీసం 15 ఎకరాల విస్తీర్ణంలో ఈ సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను ఈ పాఠశాలలు అందిస్తాయని ఆయన తెలిపారు. పేరుకు మాత్రమే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరు ఉందని వాస్తవానికి ఈ నియోజకవర్గంలో పేదలు, నిరుపేదలే ఎక్కువ శాతం లో ఉన్నారని వీరి బాగోగులను గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని విద్య, వైద్యం గురించి ఆలోచన కూడా చేయలేదని మంత్రి పొంగులేటి అన్నారు. కేవలం ఒక్కరోజు మాత్రమే ప్రచారాలకు మిగిలిఉందని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, యువరక్తం పనితీరు ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాలని సూచించారు. గత ప్రభుత్వం 8.19 లక్షల కోట్ల రూపాయిలను అప్పుగా ఇచ్చిందని అయినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆపలేదని అన్నారు. ప్రజల కష్టాన్ని దోచిన బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. 16 లక్షల



రేషన్ కార్డులు, 14 లక్షల మంది పేర్లను కొత్తగా చేర్చడం, 62 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం తమ ప్రభుత్వ విజయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్‌తో పాటు లక్షకోట్ల అవినీతికి పాల్పడిన హరీష్‌రావు మళ్లీ పాడిందే పాటరా.. అన్నట్లు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని పొంగులేటి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయానికి రావడం లేదన్న ఆరోపణను తిప్పికొడుతూ గతంలో ఎమ్మెల్యే ఎంపీలకు కూడా సచివాలయంలోకి రానివ్వని బిఆర్ఎస్ వారికి ఇప్పుడేం జరుగుతుందో తెలియడం లేదని, ఇప్పటికైనా మామా అల్లుల్లు ఫాంహౌస్‌లు దాటి రావాలని హితవు పలికారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నన్నెవరూ తొలగించలేరు

## థాంక్స్ గివింగ్ సందేశంలో రాబర్ట్ కియోసాకి

- ఉద్యోగుల తొలగింపుపై ఆవేదన
- మద్దతుగా నిలబడాలని పిలుపు

బిజినెస్ బ్యూరో, నవంబర్ 8 (మనసులో మాట):

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ఆర్థిక పాఠాలను బోధించిన, 'రిచ్ డాడ్ పూర్ డాడ్' అనే అత్యంత ప్రజాదరణ పొందిన పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి, అమెరికన్ ఉద్యోగులకు కష్టకాలంలో తన హృదయపూర్వక మద్దతును అందించడానికి ఈ ఏడాది తన థాంక్స్ గివింగ్ సందేశాన్ని ఉపయోగించారు. ప్రస్తుత పండుగ సీజన్‌లో భారీగా జరుగుతున్న ఉద్యోగాల తొలగింపులపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే కేవలం ఉద్యోగంపై ఆధారపడటం కంటే, స్వంతంగా వ్యాపారాన్ని నిర్మించుకోవడం మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించుకోవడం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా కియోసాకి చేసిన పోస్ట్‌లో, ఆయన ఉపాధి కన్సల్టెన్సీ ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ విడుదల చేసిన తాజా గణాంకాలను ప్రస్తావించారు. ఈ నివేదిక ప్రకారం, క్రిస్మస్ వేడుకల సమయంలోనే ఏకంగా 1,53,000 మంది అమెరికన్ ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. ఈ గణాంకాలు ఆయనను కలచివేశాయి. "నా హృదయం ముక్కలైంది. జీవితంలో జరిగే కొన్ని దురదృష్టకర సంఘటనల్లో ఉద్యోగం కోల్పోవడం అత్యంత బాధాకరం" అంటూ ఆయన తమ సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యోగం కోల్పోవడం వల్ల కలిగే భావోద్వేగ మరియు ఆర్థిక ప్రభావాన్ని కియోసాకి ఒప్పుకున్నారు. కేవలం సాంప్రదాయ ఉపాధిపై ఆధారపడే వారికి ఈ తొలగింపులు పెద్ద దెబ్బ అని ఆయన పేర్కొన్నారు. తాను ఎప్పుడూ తొలగింపునకు గురికాలేదని, దానికి కారణం తాను ఎప్పుడూ ఒక ఉద్యోగిని కాకపోవడమేనని వివరించారు. "నేను వ్యవస్థాపకుడిని, అందుకే నన్ను ఎవ్వరూ తొలగించలేరు. ఎందుకంటే నా ఉద్యోగాన్ని నేనే సృష్టించుకున్నాను" అని ఆయన ప్రకటించారు. తన స్నేహితుల్లో కొందరి తండ్రులు ఉద్యోగాలు కోల్పోయినప్పుడు ఆ కుటుంబాలు అనుభవించిన వేదనను గుర్తు చేసుకుంటూ, ఒక ఉద్యోగికి ఉద్యోగం పోవడం అనేది కేవలం వ్యక్తిగత సమస్య కాదని, అది మొత్తం కుటుంబాన్ని కలచివేసే అంశమని తెలిపారు. అయితే, ఈ కష్ట సమయంలో, కియోసాకి ఉద్యోగాలు కోల్పోయిన వారందరికీ మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి ఈ పండుగ వేళలో బాధలో ఉన్నవారి పట్ల మరింత కరుణ, దయ కలిగి ఉండాలని, అవసరమైతే వారికి అండగా ఉండి బాధ్యతను పంచుకోవాలని సూచించారు. దీర్ఘకాలికంగా చూస్తే, నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం కేవలం ఉద్యోగ భద్రత ద్వారా కాకుండా, సొంతంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకోవడం ద్వారానే సాధ్యమవుతుందనే తన కీలక సిద్ధాంతాన్ని ఆయన ఈ సందేశం ద్వారా మరోసారి లోకానికి చాటి చెప్పారు. ఈ సందేశం ద్వారా, కియోసాకి ఒకవైపు మానవత్వాన్ని చాటుతూనే, మరోవైపు నిరుద్యోగిత పెరుగుతున్న ఈ కాలంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలపడాలంటే 'రిచ్ డాడ్ పూర్ డాడ్'లో చెప్పినట్లుగా ఉద్యోగి ఆలోచన నుంచి యజమాని ఆలోచన వైపు మారాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.



# సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు














హైదరాబాద్, నవంబర్ 8 (మనసులో మాట):

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రికి జాతీయ స్థాయిలోనూ, తెలుగు రాష్ట్రాల నుంచీ ప్రముఖుల శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ స్వయంగా ఫోన్ చేసి విషెస్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని ఇతర కీలక నాయకులు పెద్ద సంఖ్యలో సీఎంను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

### అభిమానుల ఉప్పెన

సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద అభిమానుల తాకిడి అధికంగా కనిపించింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు కేక్‌లు కట్ చేస్తూ, టపాసులు పేలుస్తూ తమ ప్రియతమ నాయకుడి పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కొందరు అభిమానులు వినూత్న రీతిలో సీఎంకు శుభాకాంక్షలు చెప్పారు. పేదల కోసం ఆయన తీసుకువచ్చిన 'సన్నబియ్యం పథకాన్ని' గుర్తు చేస్తూ, సన్నబియ్యంతో సీఎం చిత్రపటాన్ని రూపొందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా శుభాకాంక్షల సందడి నెలకొంది. పార్టీలకతీతంగా అనేకమంది సినీ, రాజకీయ ప్రముఖులు తమ విషెస్ తెలిపారు. ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్న శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజా సేవలో కొనసాగాలని అభిమానులు మనసారా కోరుకున్నారు.

# సిరీస్ నెగ్గిన సూర్య సేన




## భారత్, ఆస్ట్రేలియా చివరి టీ20 రద్దు

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య కీలకంగా మారిన చివరిదైన ఐదవ T20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఈ టీ20 మ్యాచ్‌లో కేవలం 4.5 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా ఓపెనర్లు 4.5 ఓవర్లలో 52 పరుగులు చేసి దూకుడు కొనసాగించారు. కానీ గబ్బాలో వర్షం కురవడంతో మ్యాచ్ మొదట తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంతకీ వర్షం తగ్గకపోవడం, కొన్ని ఓవర్లపాటు సైతం నిర్వహించే అవకాశం లేకపోవడం.. చాలా సమయం వృథా కావడంతో 5వ టీ20 మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.బ్రిస్బేన్‌లోని చారిత్రాత్మక గబ్బా స్టేడియంలో సిరీస్‌లో కీలకమైన 5వ T20I మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో భారత్ ఫస్ట్ బ్యాటింగ్ కు దిగింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కచ్చితంగా సిరీస్ నెగ్గాలన్న కసితో విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆసీస్ బౌలర్లను ఎదుర్కొని బ్యాట్‌లు ఝుళిపించడం ప్రారంభించారు. తొలి రెండు ఓవర్లలో 19 పరుగులు చేసిన ఓపెనర్లు, నాలుగు ఓవర్లలోనే స్కోరు 47కి తీసుకెళ్లారు. ఐదవ ఓవర్ కొనసాగుతుండగా వర్షం మొదలైంది. ఆ ఓవర్లో చివరి బంతి వేయడానికి ముందు భారీ వర్షం కారణంగా ఆట తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు రెండు గంటల 15 నిమిషాల పాటు మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకపోవడంతో, నిర్వహించే అవకాశం లేదని సిరీస్ లో కీలకమైన చివరి టీ20 మ్యాచ్ రద్దు చేసినట్లు ప్రకటించారు. ఈ టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు కావడం తెలిసిందే. 161.38 స్ట్రైక్ రేటుతో 163 పరుగులు చేసిన భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ప్లే ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. సిరీస్ లో అతడి అత్యధిక స్కోరు 68. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత్ ఇటీవల వన్డే సిరీస్ కోల్పోయింది. అయితే టీ20 సిరీస్ నెగ్గాలని ఆశించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు ఊరట లభించింది. వన్డే సిరీస్ ఓటమికి టీ20 సిరీస్ గెలుపుతో టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియాతో గబ్బాలో ఐదవ టీ20 మ్యాచ్ జరగాల్సి ఉండగా.. కేవలం 4.5 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యం కావడంతో మ్యాచ్ రద్దు చేశారు. భారీ వర్షం కారణంగా ఆస్ట్రేలియాకు కీలకమైన చివరి టీ20 రద్దు అయింది. దాంతో చివరి మ్యాచ్ రద్దయిన భారత్ 2-1 తేడాతో ఆస్ట్రేలియాపై టీ20 సిరీస్ సాధించింది. తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండవ టీ20 మ్యాచ్ లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 3వ %జ%20 మ్యాచ్ లో ఇండియా 5 వికెట్లతో విజయం సాధించింది. నాల్గవ %జ%20 మ్యాచ్ లోనూ భారత్ గెలుపొందింది. బ్రిస్బేన్ లోని గబ్బాలో 5వ టీ20 మ్యాచ్ సైతం వర్షార్పణం కావడంతో సిరీస్ భారత్ సొంతం చేసుకుంది. కాగా ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. చూడటానికి మంచి పిచ్‌లా కనిపిస్తోంది. ఈ గొప్ప స్టేడియంలో ఆడటం ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. ఈ సిరీస్‌ను డ్రా చేసేందుకు ఈ మ్యాచ్ మాకు మంచి అవకాశం. ఈ సిరీస్‌లో ఇప్పటికే చాలా ఆడాం. ఇరు జట్లు గొప్ప ప్రదర్శన చేసాయి. గత మ్యాచ్‌లో పిచ్ కండిషన్స్ విభిన్నంగా ఉన్నాయి. భారత్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. ఈ మ్యాచ్ పరిస్థితులు వేరు. తుది జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదు.'అని మిచెల్ మార్ష్ చెప్పుకొచ్చాడు.'మ్యాచ్‌లు ఓడిపోనంత వరకు టాస్ ఓడినా పోయిదేం ఏం లేదు. టాస్‌తో సంబంధం లేకుండా మేం మా సత్తా చాటాలనుకుంటున్నాం. జట్టు లక్ష్యాన్ని అర్థం చేసుకోవడం ఎప్పుడైన కీలకం. గత మ్యాచ్‌లో ఆ వికెట్ 200 పరుగులు చేసేది కాదని బ్యాటర్లంతా గ్రహించారు. గత మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో రాణించాం. అదే ప్రదర్శనను కొనసాగించాలనుకుంటున్నాం.ద్వైపాక్షిక సిరీస్‌లు గెలవడం ఎప్పుడైనా మంచిదే. అదే సమయంలో ఎలాంటి కాంబినేషన్‌తో బరిలోకి దిగాలనేది కూడా కీలకమే. పొట్టి ఫార్మాట్‌లో ఓపెనర్లు మినహా ప్రతీ ఆటగాడు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్దంగా ఉండాలి. తుది జట్టులో ఒక మార్పు చేశాం. తిలక్ వర్మకు రెస్ట్ ఇచ్చి రింకూ సింగ్‌ను తీసుకున్నాం. రింకూ సింగ్‌కు అవకాశం ఇవ్వాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.




## టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ ప్రపంచ రికార్డు

టీమీండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా (బంతుల పరంగా) 1000 పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఆసీస్‌తో ఐదో టీ20 మ్యాచ్‌లో వ్యక్తిగత స్కోరు 11 పరుగుల వద్ద అభిషేక్ శర్మ ఈ ఘనత అందుకున్నాడు.భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లో అతను టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1000 పరుగుల మైలురాయిని తక్కువ బంతుల్లో పూర్తి చేసి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 24 ఏళ్ల ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. 528 బంతుల్లోనే 1000 పరుగులు పూర్తి చేశాడు. ఈ రికార్డు ఇంతకుముందు ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ పేరిట ఉండేది. టిమ్ డేవిడ్ 569 బంతుల్లో 1000 పరుగులు సాధించాడు.అభిషేక్ శర్మ ఈ ఘనతను సాధించడం ద్వారా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డును కూడా అధిగమించాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నాడు. అభిషేక్ శర్మ 29 మ్యాచ్‌లలో 28 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ 29 మ్యాచ్‌ల్లో 27 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసి వేగవంతమైన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు అభిషేక్ రెండవ స్థానంలో నిలిచాడు.

### కోచ్, కెప్టెన్ వల్లే నేను చెలరేగుతున్నాను

**విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ**

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ధన్యవాదాలు తెలిపాడు. వారి సహకారంతోనే తాను దూకుడుగా ఆడగలుగుతున్నానని చెప్పాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన అభిషేక్ శర్మ(163) ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.ఈ సందర్భంగా మాట్లాడిన అభిషేక్ శర్మ తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు. 'నేను ఈ సిరీస్ కోసం ఎదురు చూశాను. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నామని తెలిసినప్పుడే నేను చాలా ఉత్సాహానికి గురయ్యాను. ఆస్ట్రేలియా పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంటాయని తెలుసు. ఈ సిరీస్ మధ్యలో కూడా నాకు ఇదే అభిప్రాయం కలిగింది. మేం ఇంకా భారీ లక్ష్యాలను నమోదు చేయాగలమనిపించింది. హాజెల్ వుడ్ వంటి బౌలర్ ఉండటం ఏ జట్టుకైనా ప్రయోజనకరమే. అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతనితో పోరును నేను ఆస్వాదించాను. గతంలోనే బ్యాటర్లు, బౌలర్ల మధ్య పోరును ఆస్వాదిస్తానని చెప్పాను.హాజెల్ వుడ్ వరల్డ్ క్లాస్ బౌలర్. మంచి క్రికెట్ ఆడాలన్నా.. భవిష్యత్తులో మెరుగ్గా రాణించాలన్నా వరల్డ్ క్లాస్ బౌలర్లను ఎదుర్కోవాలి. జట్టు కోసం బాగా ఆడాలంటే ఈ రకమైన బౌలర్లను ఎదుర్కోవాలి. మా కెప్టెన్, కోచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. నచ్చినట్లు ఆడమనే స్వేచ్ఛ వారు నాకు ఇచ్చారు. ఒక బ్యాటర్‌గా 20, 30 పరుగులే చేయడం సరికాదు. కానీ, జట్టుకు మూమెంటమ్ సెట్ చేయాలనే బాధ్యతను వారు నాకు ఇచ్చారు. అందుకోసం నేను నెట్స్‌లో, ఆఫ్ సీజన్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను.వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది. అతిపెద్ద క్రికెట్ టోర్నీ. ప్రపంచకప్ ఆడటం నా కల. చిన్నప్పటి నుంచి ఈ టోర్నీ గురించే కలలు కన్నాను. నా దేశానికి ప్రపంచకప్ అందివ్వాలనుకున్నాను. ఆ టోర్నీకి నేను సిద్దంగా ఉండేలా చూసుకుంటాను.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో అభిషేక్ శర్మ 16, 68, 25, 28, 23 నాటౌట్ వరుసగా రాణించాడు.

## ఒక్క మ్యాచ్‌లో రెండు సెంచరీలు

**ధ్రువ్ జురెల్ సంచలన ఇన్నింగ్స్... సౌతాఫ్రికా ముందు భారీ టార్గెట్**



భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సంచలనం సృష్టించాడు. ఈ ఒక్క మ్యాచ్‌లోనే అతను ఏకంగా రెండు సెంచరీలు చేసి, టీమిండియా మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాడు. జట్టు కష్టాల్లో ఉన్న ప్రతిసారీ అద్భుత ప్రదర్శన చేసిన ధ్రువ్ జురెల్, రాబోయే సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు సెలక్ట్ చేసే విషయంలో తన వాదనను బలంగా వినిపించడమే కాక టీమ్‌లోని కొన్ని స్థానాలకు పెద్ద ముప్పుగా మారాడు. భారత ఏ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్.. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. జట్టు 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో ధ్రువ్ జురెల్ 175 బంతులు ఎదుర్కొని నాటౌట్‌గా 132 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ కారణంగానే భారత్ ఏ జట్టు 255 పరుగుల గౌరవప్రదమైన స్కోరును చేరుకోగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఫామ్‌ను కొనసాగిస్తూ రెండో ఇన్నింగ్స్‌లో కూడా జురెల్ సెంచరీ నమోదు చేశాడు. ఈసారి కూడా భారత్ 104 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి, రిషబ్ పంత్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయిన తర్వాత ధ్రువ్ జురెల్ క్రీజులోకి వచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 159 బంతులను ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో సెంచరీని పూర్తి చేశాడు. ఈ క్రమంలో హర్ష్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 184 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి, భారత్ స్కోరును 300 మార్కు దాటించాడు. సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావడానికి ముందు ధ్రువ్ జురెల్ ఆడిన ఈ రెండు కీలకమైన ఇన్నింగ్స్‌లు, జట్టులో అతని స్థానం గురించి చర్చకు దారితీశాయి. టెస్ట్ సిరీస్‌కు వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ మొదటి ప్రాధాన్యతగా ఉండడం దాదాపు ఖాయం. కానీ, అతని తాజా గాయం సమస్యలను సృష్టించే అవకాశం ఉంది. ధ్రువ్ జురెల్ ఇప్పుడు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానానికి పెద్ద ముప్పుగా మారాడు. గత సిరీస్‌లలో నితీష్ రెడ్డిని బౌలర్‌గా పెద్దగా ఉపయోగించలేదు. బ్యాటింగ్‌లో ధ్రువ్ జురెల్ చూపించిన ఈ అద్భుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకుంటే, మెరుగైన బ్యాటింగ్ సామర్థ్యం ఉన్న ధ్రువ్ జురెల్‌ను జట్టులోకి తీసుకునేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపవచ్చు. జురెల్ బ్యాటింగ్ మాత్రమే కాదు, వికెట్ కీపర్‌గా కూడా జట్టుకు ఉపయోగకరమే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడల్లా బాధ్యతాయుతమైన బ్యాటింగ్ చేయగలనని అతను నిరూపించుకోవడంతో సౌతాఫ్రికా పర్యటనలో అతని పాత్ర కీలకం అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రదర్శన అతన్ని టెస్ట్ సిరీస్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోవడంలో సహాయపడుతుంది.



## కేకేఆర్ నుండి బడా ప్లేయర్లు అవుట్..

గత ఐపీఎల్ సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నిరాశపరిచింది. అజింక్య రహానే నాయకత్వంలోని ఈ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు 2024లో తమ ప్రదర్శనకు దగ్గరగా కూడా రాలేదు, శ్రేయాస్ అయ్యర్ వారిని మూడో టైటిల్‌కు నడిపించాడు. అయితే, ఈ సీజన్‌లో ఫ్రాంచైజీకి కొన్ని ఆశాజనకమైన సంకేతాలు కనిపిస్తున్నాయి, ముఖ్యంగా యువ ఆటగాళ్ల నుండి. ఐపీఎల్ 2026 వేలానికి ముందు, జట్లు నవంబర్ 15 గడువులోగా తమ ఆటగాళ్ల రిటెన్షన్‌లను ఖరారు చేసుకోవాలి. వేలం డిసెంబర్‌లో జరుగుతుంది. కానీ వేదిక ఇంకా నిర్ణయించబడలేదు. ఐపీఎల్ వేలానికి ముందు, కెకెఆర్ నిలుపుకోగల ఐదుగురు యువ ఆటగాళ్లను పరిశీలిద్దాం.

23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఐపీఎల్ 2024లో తన అద్భుతమైన సీజన్ నుండి వేగంగా పుంజుకున్నాడు. అప్పటి నుండి ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ భారతదేశానికి అన్ని ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహించాడు మరియు తన మాజీ కెకెఆర్ కోచ్, ప్రస్తుత భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకాన్ని సంపాదించాడు. 2025 ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌ల్లో 29.86 సగటుతో అతను 15 వికెట్లు పడగొట్టాడు, అయితే 2024లో అతని ప్రదర్శన చాలా మెరుగ్గా ఉంది. 2026 ఐపీఎల్‌కు ముందు కెకెఆర్ రాణాను నిలుపుకోవచ్చు.కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా ఐపీఎల్ 2025లో కెకెఆర్‌లో అగ్రగామి వికెట్ టేకర్‌గా తనను తాను స్థిరపరచుకున్నాడు. హర్షిత్ రాణా మాదిరిగానే, అతను 2024లో కూడా అద్భుతమైన సీజన్‌ను సాధించాడు మరియు మెగా వేలంలో ?1.80 కోట్లకు తిరిగి కొనుగోలు చేయబడ్డాడు. అరోరా 12 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టి కెకెఆర్ జట్టులో అంతర్భాగంగా స్థిరపడ్డాడు. ఇప్పటివరకు 40 IPL మ్యాచ్‌ల్లో అతను 36 వికెట్లు పడగొట్టాడు. రింకు సింగ్‌ను ?13 కోట్లకు అట్టిపెట్టుకుంది. గత సీజన్‌లో ఫినిషర్‌గా రింకు సింగ్ పేలవంగా ఆడాడు. 2023లో 474 పరుగుల సీజన్‌తో తనను తాను స్థిరపరచుకున్న తర్వాత, ఉత్తరప్రదేశ్ బ్యాట్స్‌మన్ నిలకడగా పేలవంగా ఆడాడు. 2025లో, అతను 13 మ్యాచ్‌ల్లో 29.42 సగటుతో 206 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, రింకు సింగ్‌ను వదులుకునే మూడ్‌లో లేదు. వారు అతన్ని భవిష్యత్ ఫినిషర్‌గా చూస్తారు. 21 ఏళ్ల అంగ్‌క్రిష్ రఘువంశీ 2025 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 12 మ్యాచ్‌ల్లో 33.33 సగటుతో 300 పరుగులు చేశాడు. అతను అత్యంత నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు మరియు తన విలువను పదే పదే నిరూపించుకున్నాడు. ఈ ముంబై బ్యాట్స్‌మన్ ఇప్పటివరకు లీగ్‌లో కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. అతను జట్టు కీలక బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా స్థిరపడ్డాడు మరియు అతను ఉండటం దాదాపు ఖాయం.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రజనీకి అరుదైన గౌరవం

## అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్‌ఎఫ్‌ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ ఎఈఈవ్ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

# ఎస్..విజయ్‌ను పెళ్లి చేసుకోబోతున్నా

## తనకోసం నిలబడే వ్యక్తి కావాలనుకున్నా

ఎట్టకేలకు రష్మిక తన పెళ్లిపై క్లారిటీ ఇచ్చారు. నటుడు దేవరకొండ విజయ్‌ను వివాహం చేసుకో బోతున్నట్లు చెప్పారు. అలాగే ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు అనుకున్నదే నిజమని ఒప్పుకున్నారు. తన కోసం యుద్ధం చేసే జీవిత భాగస్వామి కావాలని నటి రష్మిక తాజాగా ఓ చిట్‌చాట్‌లో తెలిపారు. వరుస సినిమాలు, విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం వార్తలతో గతకొన్ని రోజులుగా నిత్యం రష్మిక ట్రెండింగ్‌లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ చిట్‌చాట్‌లో ఆమె పాల్గొన్న సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం చెప్పారు. తన భాగస్వామి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక అభిమాని కోరగా రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్నట్లు వివరించారు. నిజాయితీగా చెప్పాలంటే నన్ను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలి. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే వ్యక్తి.. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని నేను కోరుకుంటున్నాను. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, నాకోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలి. అలాంటి భాగస్వామి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తా అని రష్మిక తెలిపారు. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు? అని మరో అభిమాని అడగ్గా.. డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తా. ఎందుకంటే నాకు నరుటో పాత్ర చాలా ఇష్టం. పెళ్లి చేసుకుంటే విజయ్‌ని చేసుకుంటా అని చెప్పారు. ఈ సమాధానంతో ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. రష్మిక థాంక్స్ చెప్పారు. అక్టోబర్ 3న రష్మిక, విజయ్‌ల నిశ్చితార్థం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఈ మధ్య పలు ఇంటర్వ్యూల్లో రష్మిక పరోక్షంగా స్పందించారు. 'నా ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు ఏం అనుకుంటున్నారో అదే నిజం. సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా' అని అన్నారు. ఇప్పుడు విజయ్‌తో పెళ్లి విషయంలో స్పష్టమైన సమాధానమిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి పెళ్లి జరగనున్నట్లు టాక్ వినిపిస్తోంది.





# ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి

పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కాంతార చాప్టర్1 మూవీతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు నటి రుక్మిణి వసంత్. రీసెంట్ గా అమ్మడు తన పేరుతో జరుగుతున్న ఓ మోసంపై ఫ్యాన్స్ ను, ప్రజలను అప్రమత్తం చేశారు. ఓ గుర్తు తెలియని వ్యక్తి తన పేరుని వాడుకుని కొంతమందిని సంప్రదిస్తున్నాడని, అతడితో జాగ్రత్తగా ఉండాలని రుక్మిణి అందరికీ సూచించారు. ఈ విషయంలో రుక్మిణి తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేశారు. ఎంతో ముఖ్యమైన హెచ్చరిక అంటూ పోస్ట్ పెట్టారు రుక్మిణి. 944లిలిలి273 అనే నెంబర్ ను వాడుతున్న ఓ వ్యక్తి, తన పేరు చెప్పుకుంటూ తప్పుడు ఉద్దేశాలతో పలువురిని సంప్రదిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, తనకు, ఆ నెంబర్ కు ఎలాంటి సంబంధం లేదని, ఆ నెంబర్ నుంచి వచ్చే కాల్స్, మెసేజెస్ ఫేక్ అని, దయచేసి ఎవరూ వాటికి రియాక్ట్ అవొద్దంటూ రుక్మిణి కోరారు. ఇక సినిమాల విషయానికొస్తే రుక్మిణి వసంత్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డ్రాగన్ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్నారు. దీంతో పాటూ విజయ్ సేతుపతి- మణిరత్నం సినిమాతో పాటూ గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ లో కూడా ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు రుక్మిణి.



# జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా?

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది. ఇప్పటివరకు జాన్వీ చేసిన ఏ పాత్రా ఆమెలోని టాలెంట్ ను బయటకు తీసుకొచ్చే స్కోప్ ను ఇవ్వలేదు. సౌత్ లో ఎన్టీఆర్ తో చేసిన దేవర లో కూడా జాన్వీ గ్లామర్ కే పరిమితమైంది తప్పింది నటనకు ప్రాధాన్యత లేదు. దీంతో యాక్టింగ్ పరంగా జాన్వీ ఆడియన్స్ లో ఎలాంటి ఆదరణ అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జాన్వీ తన ఆశలన్నింటినీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న పెద్దిపై పెట్టుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిలో జాన్వీ హీరోయిన్ గా కనిపించనుండగా, రీసెంట్ గా మూవీ నుంచి రిలీజైన చికిరి సాంగ్ లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు, పెద్ది మూవీలో జాన్వీ కోసం బుచ్చిబాబు చాలా మంచి పాత్రను రాశారని, పెద్దిలో జాన్వీ క్యారెక్టర్ కథను ముందుకు నడిపే విధంగా ఉంటూనే, ఆ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే చికిరి సాంగ్ మిలియన్ల వ్యూస్ ను అందుకుని చార్ట్‌బస్టర్ గా నిలవగా, చరణ్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్ సాంగ్ ను రిపీట్స్ లో చూసేలా చేస్తున్నాయి. చూస్తుంటే జాన్వీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రేక్ పెద్ది మూవీతో దక్కేట్టుంది.




# చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక

మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్ట్‌లు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్ట్‌లు పెట్టిన విషయం తెలిసిందే.